నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
శనివారం సెప్టెంబర్ 28, 2024

అటవీ అధికారులను, సిబ్బందిని ఇబ్బందులు పెడితే ఉపేక్షించం

మంత్రి కొండ సురేఖ

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌ను పరామర్శించిన మంత్రి

నవతెలంగాణ-వరంగల్

అటవీ సంపద పరిరక్షణ ధ్యేయంగా విధులు నిర్వర్తిస్తున్న అటవీ అధికారులను సిబ్బందులను ఇబ్బందుల గురి చేస్తే ఉపేక్షించేది లేదని అటవీ పర్యాటక దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ములుగు జిల్లా తాడ్వాయి రేంజ్, గంగారం సెక్షన్ పరిధిలోని దామర వాయి బీట్-2లోని అటవీ ప్రాంతంలో దుండగుల దాడిలో గాయపడి, వరంగల్ ములుగు రోడ్ లోని గార్డియన్ హాస్పిటల్



లో చికిత్స పొందుతున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శరత్ చంద్ర లను అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పరామర్శించారు. శుక్రవారం మధ్యాహ్నం గార్డియన్ హాస్పిటల్‌కు చేరుకుని వారు చికిత్స పొందుతున్న వార్డులోకి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దుండగులతో ఘర్షణకు దారి తీసిన పరిస్థితులను డిఎఫ్ఓ రాహుల్ కిషన్‌జాదవ్ మంత్రి సురేఖకు వివరించారు. చికిత్స పొందుతున్న అటవీ అధికారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వారికి భరోసానిచ్చారు. అటవీ అధికారులపై దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి, కఠిన శిక్షలు పడేలా చర్యలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

ప్రైయివేటు ఆసుపత్రిల దోపిడీని అరికట్టాలి

డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

వైద్యం పేరుతో నర్సంపేట పట్టణంలో కొన్ని ప్రయివేటు ఆసుపత్రుల దోపిడీని అరికట్టాలని, వారికి సహకరిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓను సస్పెండ్ చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టరేట్‌లో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్



హాస్పటల్స్ ప్రభుత్వ నిబంధ నలను తుంగలో తొక్కి కనీస నిబంధనలను పాటించడం లేదని, ధనార్జనే ధ్యేయంగా వ్యవహ రిస్తున్నారని ఆరో పించారు. వైద్యం కోసం హాస్పి టల్‌కి వచ్చిన పెషేంట్లని నిలువు దోపిడీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇష్టానుసారంగా టెస్ట్ పరీక్షలు, స్కానింగ్, అడ్మిట్ పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఫీజుల వివరాలు నోటీస్ బోర్డులో పెట్టాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ అవి పాటించడం లేదన్నారు. పలు హాస్పిటల్స్‌లో నోటీసు బోర్డులో డిస్ప్లే చేసినప్పటికీ ఫీజుల కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ఆస్పత్రులు ఆర్ఎంపీలను పీఆర్వోలుగా ఏర్పాటు చేసుకుని అక్రమంగా దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతా దందా సాగుతున్నప్పటికీ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ తనిఖీల పేరుతో డబ్బులు వసూలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆసుపత్రులకు సహకరిస్తూ ప్రైవేటు హాస్పిటల్స్ వారు చేస్తున్న దోపిడీలో భాగస్వామ్యం అవుతున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఏ ఒక్క ప్రైవేటు హాస్పటల్‌లపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు హాస్పటలపై చర్యలు తీసుకోవాలని, వీరికి సహకరిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, పట్టణ నాయకులు దాసరి నరేష్ న, జగన్నాథం కార్తీక్ పాల్గొన్నారు.

ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఉర్సు కరీమాబాద్ రంగలీల మైదానంలో జరుగుతున్న సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. శుక్రవారం కరీమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ప్రతినిధులు



పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ను కలిసి ఉత్సవాలకు బందోబస్తు ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ దసరా ఉత్సవ కమిటీ ప్రతినిధులు, పోలీసులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఉత్సవాలకు కావాల్సిన పోలీసు బందోబస్తు పాటు ట్రాఫిక్ డైవర్షన్ చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సంజయ్ బాబు ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్ కోశాధికారి మండ వెంకన్నగౌడ్, శివమూర్తి ట్రస్ట్ చైర్మన్ కోటేశ్వర్, రాంప్రసాద్, రంజిత్ గౌడ్, సందీప్, వాసు పాల్గొన్నారు.

108, 102వాహనాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో శుక్రవారం అత్యవసర అంబులెన్స్‌లను జిల్లా ఈఎంఈ రాజ్‌కుమార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లో ఉన్న రికార్డులు, మందులు, పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి తగిన సూచనలు సలహాలు అందిస్తూ విధుల పట్ల



అప్రమత్తంగా ఉండాలని, కాల్ సెంటర్ నుండి కాల్ వచ్చిన వెంటనే సంఘటన స్థలానికి చేరేలా సిద్ధంగా ఉండాలని సూ చించారు. మార్గమధ్యలో రోగుల బంధువులకు ఫోన్‌కాల్ చేసి మేము వస్తున్నామని ధైర్యం చెబుతూ వెళ్లాలని సిబ్బందికి సూచించారు. గర్భిణులు 102 సేవలను వినియోగించుకోవాలని, చిన్న పిల్లల వాక్సినేషన్ కోసం ప్రసవనంతరం ఇంటికి తరలించడం కోసం 102సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉపేందర్ రవీందర్ రమేష్ పాల్గొన్నారు.

జూనియర్ కాలేజీలో రేబిస్ దినోత్సవం

నవతెలంగాణ-సంగెం

మండల కేంద్రంలోని పశు వైద్యశాల ప్రధాన వైద్యుడు డాక్టర్ వల్లె రాజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ రేబిస్ వ్యాధి దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. రేబిస్ వ్యాధి వల్ల కలిగే పరిణామాలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి వివరించారు.



ప్రధానంగా కుక్క కాటు వల్ల రేబిస్ వ్యాధి ఎలా సంక్రమిస్తుందో, రేబిస్ వ్యాధి లక్ష ణాలను వివరించారు. జంతువుల సంరక్షణ వాటితో సావాసం, పెంపుడు జంతువుల పట్ల మనం అనుసరించాల్సిన అంశాలను విద్యార్థులకు వివరంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని, జంతువుల పట్ల ఎలాంటి సందేహమైన, వాటి వైద్య సలహాల గురించైనా సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజలు జంతు సంరక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాధవరావు, గ్రంథ పాలకులు రాజకుమార్, అధ్యాపకులు బుచ్చి రెడ్డి, కుమారస్వామి, యాక సాయిలు, నాగరాజు,అనిల్ కుమార్,రాఖీ, మాధవి, సుధీర్ కుమార్, అక్రమ్ అలీ, కార్తీక్, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని అనంతారం గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా డ్రై డే-డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. అనం తరం ఇంటింటికీ వెళ్లి డ్రైడే -డ్రై డే , పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత కార్య క్రమంపై అవగాహన కల్పించారు. మహిళలతో మానవహారం నిర్వహించి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి దివ్య మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థుల విజ్ఞాన విహార యాత్ర

విహారయాత్ర బస్సును ప్రారంభించిన అదనపు కలెక్టర్ మహేందర్‌జీ

నవతెలంగాణ-ములుగు



తెలంగాణ ప్రభుత్వం పర్యటశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సెప్టెంబర్ 27 సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాల విద్యార్థులను విజ్ఞాన విహార యాత్రకు పర్యాటకశాఖ తరపున శుక్రవారం ఉదయం జిల్లా కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్‌జీ జెండా ఊపి విహారయాత్రను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశాల మేరకు పర్యాటక శాఖ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ క్రిస్మస్ సూర్య కిరణ్ పర్యవేక్షణలో జవహర్ నగర్‌లోని కేజీబీవీ మదనపల్లిలోని కేజీబీవీ విద్యార్థులను వరంగల్ కోట, వేయి స్తంభాలగుడి, భద్రకాళి దేవాలయం, రామప్ప దేవాలయం, రామప్ప సరస్సు ప్రదేశాలను చూపించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్యకిరణ్, టూరిజం గైడ్స్ గోరంట్ల విజయకుమార్, వెంకటేష్, సేవా టూరిజం సభ్యులు శ్రీకాంత్ , మహేష్ పర్యాటక అభివృద్ధి సంస్థ హరిత హోటల్ లక్నవరం రామప్ప సిబ్బంది పాల్గొన్నారు.

రాపాకపల్లెలో రాబందుల రాజ్యం

488 గజాల ప్లాట్ కబ్జా
ఇల్లు లేకున్నా ఇంటినెంబర్
నకిలీ డాక్యుమెంట్ల లీల
రాపాకపల్లెలో
పంచాయతీ సిబ్బంది మాయాజాలం
మరో 12 గుంటలు కబ్జా..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ధర్మసాగర్ మండలం రాపాకపల్లెలో రాబంధుల రాజ్యం నడుస్తుంది. భూకబ్జాలు పతాకస్థాయిలో జరుగుతున్నాయి. సర్వేనెంబర్ 499లో 488 గజాల ప్లాటును సంబంధం లేని వ్యక్తులు నకిలీ పత్రాలను సృష్టించి కబ్జా చేశారు. అడిగొప్పుల సంజీవకు చెందిన ఈ భూమికి ఆయన కుమారుడు కనకయ్య ఒక్కడే వారసుడు. కాగా ఈ భూమిని మేరుగు నిర్మల పేరిట నకిలీ పత్రాలను సృష్టించి అనంతరం ఆమె కుమార్తె మైనర్ అయిన యశస్వినికి ఇనాంగా ఇచ్చినట్లు పత్రాలు సృష్టించారు. ఈ పత్రాలతో ఇంటి అనుమతికి రాపాకపల్లె గ్రామపంచాయతీకి దరఖాస్తు చేసుకున్నారు. గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ భర్త, పంచాయతీ కార్యదర్శి ఈ వ్యవహారంలో కుమ్మక్కై నకిలీ పత్రాలైనప్పటికీ మైనర్ అయిన మేరుగు యశస్విని పేరిట ఇంటి అనుమతిని మంజూరు చేశారు. ఈ క్రమంలో ఇంటిని నిర్మించకుండానే ఇంటి నెంబర్ 9-137/5 ను కేటాయించారు. అనంతరం ఇంటినెంబర్‌తో యశస్విని తన తల్లి నిర్మలకు మళ్లీ ఇనాంగా ఇచ్చినట్లు రిజిస్ట్రేషన్ చేయించారు. అడిగొప్పుల కనకయ్య కుమారుడు అడిగొప్పుల రవికుమార్ కథనం ప్రకారం అక్రమాలు జరిగిన తీరు విస్మయాన్ని కలిగించింది. ఇంటినెంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసినా, ఆ ఇంటి నెంబర్ గల ఇల్లు రాపాకపల్లె పంచాయతీలోనే లేకపోవడం గమానార్హం. ఈ విషయమై శుక్రవారం హన్మకొండ జిల్లా పంచాయతీ అధికారి రమా లక్ష్మీకాంత్‌కు బాధితురాలు అడిగొప్పుల పద్మ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా 'నవతెలంగాణ'కు కబ్జా వివరాలను వెల్లడించారు.

ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్

ఇంటినెంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసిన ఈ పత్రాలలో ప్రవీణ్ కుమార్ దస్తూరి రాసినట్లు రాసి వున్నా, అది నేను రాయలేదని, నేను సంతకం చేయలేదని పేర్కొనడం గమనార్హం. ఇదిలావుంటే ఇందులో సాక్ష్యులుగా పేర్కొన్న అడిగొప్పుల వీరస్వామి సైతం అది నా సంతకం కాదని, నేను పెట్టలేదని చెబుతుండడం ఈ పత్రాలు నకిలీవని చెప్పకనే చెబుతున్నాయి.

తెర వెనుక సర్పంచ్ భర్త హస్తం..

ఈ కబ్జా వెనుక మాజీ సర్పంచ్ భర్త కందుకూరి జయేందర్ హస్తమున్నట్లు అడిగొప్పుల పద్మ ఆరోపించారు. ఈ భూమి కబ్జాకు సంబంధించి న్యాయం చేయాలని అడగడానికి సర్పంచ్ భర్తను సంప్రదిస్తే న్యాయం చేస్తానని చెప్పి మాకు అన్యాయం చేశారని వాపోయారు. న్యాయం చేస్తానని చెప్పి రూ.2లక్షలు తీసుకొని మాకు అన్యాయం చేశారన్నారు. సర్పంచ్ భర్త ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి నకిలీ భూ పత్రాలపై ఇంటి నిర్మాణానికి అను



మతిని ఇచ్చారని, ఇంటిని నిర్మించకపోయినా ఇంట నెంబర్‌ను కేటాయించారన్నారు. రిజిస్ట్రేషన్ శాఖాధికారులను ఆశ్రయించి ఈ అన్యాయాన్ని వారి దృష్టికి తీసుకువచ్చి రిజిస్ట్రేషన్ చేయొద్దని ముందే వినతిపత్రం ఇచ్చినా అధికారులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారన్నారు. రిజిస్ట్రేషన్ పత్రాల్లో చూపిన హద్దులు సైతం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే వీరి అక్రమాల బండారం బయట పడుతుందని స్పష్టం చేశారు.

పంచాయతీ భూమి కబ్జా

ధర్మసాగర్ మండలం రాపాకపల్లిలో గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం దాతల నుండి 18గుంటల భూమిని సేకరించారు. ఇందులో కొంత భాగం పంచాయతీ భవనం నిర్మించగా, మరికొంత భూమిలో ఎస్సీ కమ్యూనిటీ భవనం నిర్మించారు. మిగిలిన భూమి ఖాళీగానే వుంది. దీంతో మిగిలిన భూమిని మాజీ సర్పంచ్ భర్త, పంచాయతీ కార్యదర్శితో కుమ్మక్కై తన తండ్రి పేరిట ఎలాంటి నిర్మాణాలు లేకున్నా ఇంటి అనుమతి తీసుకున్నట్లు, ఇంటినెంబర్‌ను సృష్టించి, ఇంటి నెంబర్‌పై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇల్లు నిర్మాణం కాకముందే ఇంటికి పర్మిషన్ ఇచ్చి ఇల్లు లేకుండానే గత కొన్ని నెలలుగా ఇంటి పన్నులు కూడా వసూలు చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై పంచాయతీ శాఖ ఉన్నతాధికారులు స్పందించి అవినీతికి పాల్పడ్డ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

12 గుంటల భూ కబ్జా..

రాపాకపల్లెలో అడిగొప్పుల కనకయ్యకు చెందిన సర్వేనెంబర్‌లోని 12 గుంటలు, సర్వేనెంబర్ 506లోని 2 గుంటల భూమిని చుట్టు సరిహద్దుల్లో వున్న వాళ్లు కబ్జా చేశారు. ఈ విషయమై ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు అడిగొప్పుల పద్మ 'నవతెలంగాణ'కు తెలిపారు. రెవెన్యూ అధికారులు, పంచాయతీ శాఖ ఉన్నతాధికారులు విచారణ చేసి మాకు న్యాయం చేయాలని కోరారు.



టూరిజంలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలి

వరంగల్ ఎంపీ కడియం కావ్య

పర్యాటకం అంటే విజ్ఞాన విహార యాత్ర : ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ-గీసుగొండ

యువత టూరిజం క్లబ్లో చేరి మన జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టాలని ఎంపీ కడియం కావ్య అన్నారు. మండలంలోని జాతీయ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లి గ్రామపంచాయితీ ప్రాంగణంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వ హించారు.అనంతరం ఎమ్మెల్యే రేవూరి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ పర్యాటకం అంటే విజ్ఞాన విహార యాత్ర అని, విందులు వినోదాల కోసం వెళ్లడం పర్యాటకం కాదని అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఒక గ్రామంలో జరపడం రాష్ట్రంలోనే ఇది తొలిసారి అని,రాబోయే రోజులలో గంగదేవి పల్లిని పర్యాటక ప్రదేశంగా మారుస్తానని అన్నారు.ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ టూరిజం క్లబ్‌ల ఏర్పాటులో రాష్ట్రంలో వరంగల్ జిల్లా రెండవ స్థానంలో నిలిచిందని, అందుకు కృషి చేసిన కలెక్టర్ సత్య శారదను అభినందించారు. యువత టూరిజం క్లబ్‌లో జాయిన్ అయి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలన్నారు. పర్యాటకం అంటే ఇక్కడ నుండి బయటకు వెళ్లటం కానీ ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి గంగదేవిపల్లి గ్రామాన్ని



సందర్శించటానికి వచ్చే విధంగా చేసిన గ్రామస్తుల కృషి అభినందనీయం అని ఎంపీ ప్రశంసించారు. ఇతర గ్రామాల సర్పంచులను,ఎంపీటీసీలను గ్రామ సందర్శనకు తీసుకు వచ్చి ఇక్కడ విషయాలను వారికి అవగాహన కల్పించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. పర్యాటకం అంటేనే విజ్ఞాన విహార యాత్ర అని వివిధ ప్రాంతాలకు పర్యటనకు వెళ్లి అక్కడి పరిస్థితులను సంస్కృతులను నేర్చుకొని, వాటిని మన జీవన శైలిలో అనుసరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టరు సంధ్యారాణి, డీఆర్డీఓ కౌసల్యదేవి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఈఓ జ్ఞానేశ్వర్, జిల్లా పర్యాటక అధికారి శివాజీ, డిఎల్పిఓ వేదవతి, మండల ప్రత్యేకాధికారి సురేష్, తహసీల్దార్ రియాజుద్దీన్, ఇన్చార్జి ఎంపీడీఓ కమలాకర్, ఎంపీఓ ప్రభాకర్, ఎపిఎం సురేష్, ట్రెనింగ్ మేనేజర్ కూసం రాజమౌళి, మాజీ ఎంపిపి సౌజన్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

వరంగల్ : ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ కోటలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవితో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ గొప్ప చరిత్ర కలిగిన వరంగల్ నగరాన్ని పర్యాటక రంగంలో మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాకతీయుల సామ్రాజ్యంలో ఓరుగల్లు నగరం రాజధానిగా విలసిల్లిందని కాకతీయులు నిర్మించిన అద్భుత ఆలయాలు, గొలుసుకట్టు చెరువులు ఉన్నాయని తెలిపారు. వాటికీ పూర్తి స్థాయి గుర్తింపు లభించడం లేదు. ఇందుకోసం అవసరమైన నిధులు మంజూరు చేయడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ, సాంస్కృతిక రంగాలలో పర్యాటక రంగం ప్రముఖ పాత్ర వహిస్తుందని పర్యాటక రంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి సంస్కృతులను గౌరవించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లాలో గల పర్యాటక ప్రాంతాలను విద్యార్థులు సందర్శించి కాకతీయుల చరిత్రతో పాటు శిల్ప సౌందర్యం అద్భుతమైన కళా ఖండాల ప్రాశస్త్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. అంతకు ముందు ఖిలా వరంగల్ ఖుష్ మహల్ నుండి మధ్య కోట శిల్పాల వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీ, కలెక్టర్ ఖిలా వరంగల్ లోని కాకతీయ శిల్ప సంపదను కళాఖండాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా టూరిజం అధికారి శివాజీ, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలి

జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్

నవతెలంగాణ-ములుగు

స్వయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల కోసం పోరాటం చేసిన మహావ్యక్తి స్వాతంత్ర సమర యోధులు, తెలంగాణ తొలి తుది ఉద్యమకారులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి కార్యక్రమాన్ని జిల్లాకలెక్టర్ దివాకర టి.ఎస్. జ్యోతి ప్రజలను చేసి లక్ష్మణ్



బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారని, బ్రిటిష్ కాలంలో ఎన్ని శిక్షలు వేసినా భయపడకుండా పోరాటంలో ముందుకు సాగారని తెలిపారు. విద్యార్థి దశలోనే అనేక కష్టాలు వచ్చినప్పటికీ పోరాట ప్రతిభను తగ్గించలేదని అన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. బీసీ కులాల వర్గీకరణ జరిగిన పక్షంలో బీసీ కులాల అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సి హెచ్. రవీందర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, పద్మశాలి కుల సంఘం నాయకులు డిపి జనార్దన్, గుర్రపు శ్రీధర్, చిందం రాజమల్లు, కందగట్ల సారయ్య, బీసీ కులాల సంఘ నాయకుడు బిక్షపతిగౌడ్ పాల్గొన్నారు.

నాబార్డు అధికారుల గ్రామీణ దుఖాన్ సందర్శన

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని ప్రాజెక్టు నగర్, మేడారం గ్రామంలో సమ్మక్క సారక్క ఎఫ్‌పీఓ వనసమాఖ్య ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేసిన గ్రామీణ దుకాణాన్ని శుక్రవారం సందర్శించారు. గ్రామీణ్ దుకాణ ద్వారా ఆదివాసీలు తయారు చేసిన, సేకరించిన అటవీ ఉత్పత్తులను వారే స్వయంగా అమ్ముకునేలా వారి జీవనోపాధి మెరుగుదలలో భాగంగా వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ఆదివాసీలు జీవితాలను మెరుగు పరిచేలా ఆర్థికంగా వారు నిలదొక్కుకునేలా చేయూతను ఇవ్వాలని ఉద్దేశ్యంతో గ్రామీణ దుకాణం ఏర్పాటు చేసినట్లు నాబార్డు డీడీఎం రవి తెలిపారు. గ్రామీణ దుకాణం ద్వారా విక్రయిస్తున్న ఉత్పత్తులైన తేనె, సెల్ఫ్ హెల్ప్



గ్రూప్స్ మహిళలు ద్వారా తయారు చేయించిన వివిధ రకాలు పచ్చళ్ల పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టునగర్ గ్రామంలో తేనె టీగల పెంపకంలో శిక్షణ పొందిన ఎస్‌హెచ్‌జి మహిళలతో సమావేశమై శిక్షణ తర్వాత తేనె తీసేవిధానం, తేనెటీగల పెంపకంలో ఎదురయ్యే సమస్యలు, ఆదాయ అభివృద్ధి మార్గాలలో భాగంగా బ్యాంకు లింకేజ్ తదితర అంశాలు గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో భాగంగా తేనెటీగల పెంపకంపై శిక్షణ పొందిన గిరిజన రైతులకు ఇచ్చిన తేనెటీగ బాక్సులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆదివాసీ మాతోట రైతులు డీడీఎంకు ఎస్‌హెచ్‌జి మహిళలు తయారు చేసిన పచ్చళ్లు, తేనె బహుకరించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎం, రవి చైతన్య, సమ్మక్క సారక్క ఎఫ్‌పిఓ ప్రతినిధులు, వనసమాఖ్య ప్రతినిధులు మాతోట రైతులు పాల్గొన్నారు. వరదల్లో మాతోటలు కోల్పోయిన 49మంది మాతోట రైతులకు తేనెపెట్టెలు, కోడి పిల్లలను త్వరలో పంపిణీ చేసి ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన చేయూత నిస్తామని డీడీఎం హామీ ఇచ్చారు.

స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-మంగపేట

మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛత నియమాలు పాటించటం ప్రతి ఒక్కరూ తమ బాధ్యత అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఎంపీడీవో భద్రు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎక్కటి సరోజని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛతాహి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు శ్రమదానం చేసి కళాశాల పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్ అధ్యాపకులు ఏ రజిత ఏం సంతోష్, కుమార్, రవీంద్రనాయక్, జై జ్యోతిర్మయి, అనిల్ కుమార్, శ్రీనివాస్, చిరంజీవి తదితరుల పాల్గొన్నారు.

అటవీ శాఖ అధికారులపై దాడి కేసులో నిందితుల అరెస్ట్

ప్రభుత్వ అధికారులపై దాడి చేస్తే ఉపేక్షించేది లేదు

పీడీ యాక్ట్, రౌడీ షీట్ లు నమోదు చేస్తాం

జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్

నవతెలంగాణ-ములుగు

అటవీ శాఖ అధికారులపై దాడి కేసులో నిందితుల అరెస్ట్ చేశామని, ప్రభుత్వ అధికారుల మీద దాడి చేస్తే ఉపేక్షించేది లేదనీ, పీడీ యాక్ట్, రౌడీషీట్‌లు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ తెలిపారు.శుక్రవారం ఎస్పి మాట్లాడుతూ ములుగు జిల్లా తాడ్వాయి మండలం గురువారం రాత్రి అటవీ శాఖ శిక్షణ అధికారి గంగారాం ప్రాంత అధికారి రాత్రిపూట గస్తీ నిర్వహిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు అటవీ భూములను ఆక్రమించే దురుద్దేశంతో జెసిబి ద్వారా రిజర్వ్ ఫారెస్ట్‌లోని చెట్లని నరుకుతున్నారనే సమాచారంతో స్థానిక కామారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుమన్, దామరవాయి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శరత్ చంద్ర, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎట్టి



శ్రీను డ్రైవర్ రాజేందర్ సంఘటన స్థలానికి చేరుకొని వారిని వెంబడించగా తాడ్వాయి గ్రామానికి చెందిన సుజిత్ రెడ్డి,గంటా శశిధర్ అలియాస్ చింటూ పాండవుల, సాయి పాండవుల, శ్రీకాంత్ మాదరి అను వ్యక్తులు అటవీ శాఖ అధికారులపై దూషిస్తూ దాడికి దిగి జాకీ రాడ్, కట్టెలతో, రాళ్లతో దాడికి దిగి గాయపరిచారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వెంటనే విచారణ చేపట్టి పై నిందితులను శుక్రవారం సాయంత్రం కటాపూర్ క్రాస్ వద్ద అరెస్టు చేసి విచారణ అనంతరం కోర్టులో హాజరు పర్చన్నుట్లు తెలిపారు. విధులలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల మీద దాడి చేసినా, ప్రభుత్వ అధికారుల విధులను అడ్డగించినా అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉద్యోగులపై దాడులు చేస్తే కఠిన చర్యలు

జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై ఎవరైనా దాడులు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం తాడ్వాయి మండలం దామరువాయి అటవీ ప్రాంతంలో అటవీ శాఖకు చెందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శరత్‌చంద్రులపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడం అమానుషమని, ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ ఉద్యోగుల భద్రతపై ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సంఘటనపై పోలీస్ శాఖ అధికారులు కేసు నమోదు చేశారని, దాడి చేసిన వారిని త్వరలోనే గుర్తించి చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



విష జ్వరంతో విద్యార్థి మృతి

రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి

ఆదివాసి విద్యార్థి సంఘం డిమాండ్

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

విష జ్వరంతో బాధపడుతూ ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి విద్యార్థి శుక్రవారం మృతి చెందాడు. కన్నాయిగూడెం మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన కోరం చరణ్ ములుగు మండలం ఇంచర్ల గిరిజన ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుకుంటున్నాడు. కాగా విద్యార్థి గత కొన్ని రోజులుగా జ్వరంతో బాధ పడుతున్నాడు. ఆలస్యంగా పాఠశాల యజమాన్యం విద్యార్థి తల్లి దండ్రులకు సమాచారం ఇవ్వగా విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి విద్యార్థిని హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు.



విద్యార్థి కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి

పాఠశాల యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంతోనే విద్యార్థి చనిపోయాడని ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు దబ్బకట్ల శ్రీకాంత్ తెలిపాడు. జ్వరంతో బాధపడుతున్న విద్యార్థిని పట్టించుకోకుండా ఉపాధ్యాయులు ఇష్టానుసారంగా వ్యవహరించారని, ఐటీడీఏ పిఓ విధుల్లో చేరి 8నెలలు కావస్తున్నా పాఠశాల స్థితిగతులపై విద్య వైద్యంపై ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. దీనివల్లే విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని శ్రీకాంత్ తెలిపారు. ఇప్పటికైనా పిఓ స్పందించి నిర్లక్ష్యపు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొని, రూ.10లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ 2
హనుమకొండ
శనివారం | సెప్టెంబర్ 28, 2024 | www.navatelangana.com

సీఎస్ఐ మిషన్ సెంటర్‌లో ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కాట్రపల్లి సీఎస్ఐ మిషన్ సెంటర్లో సీఎస్ఐ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముందుగా సిఎస్ఐ స్థాపించబడి 78 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని రెవరెండ్ ప్రతిష్‌బాబు, రెవరెండ్ రిజుమాథ్యూ పాల్గొని సీఎస్ఐ జెండా ఎగురవేశారు. అనంతరం రెవరెండ్ సామ్ జార్జ్ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పీహెచ్‌సీ డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ విద్యశ్రీ కాట్రపల్లి, రాజుపల్లి, సాధోనిపల్లి, నూర్జహాన్ పల్లి గ్రామాల నుండి వచ్చిన రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లిబియా సామ్, సేవకులు బి.ప్రకాశం, సిహెచ్.శామ్యూల్, రుబెన్, బెన్నాజీ, అనిల్‌కుమార్, బాబు, ఉపాధ్యాయులు రాజన్న, ప్రవలిక, రాజు నాయక్, బీజయ్, శైలజ, మౌనీయ, ఉమ, శృతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలతో నైపుణ్యం పెంపు

నవతెలంగాణ-శాయంపేట

స్కూల్‌కాంప్లెక్స్ సమావేశాలతోఉపాధ్యాయులకు నైపుణ్యం పెరుగు తుందని జిల్లా ఏఎంఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకోడపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాథమికోన్నత స్థాయి (యూపీ) లెవెల్ మ్యాథ్స్ టీచర్స్ సమావేశం శుక్రవారం జరగగా పరకాల, నడికూడ, శాయంపేట మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎల్ఐపి, ఎఫ్ఎల్ఎన్, ఎన్ఏఎస్‌పై ఉపాధ్యాయులకు తగుసలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బిక్షపతి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు మాలోతు సారయ్య ఆర్పీలు రఘు, చంద్రయ్య, విద్యాసాగర్, సిఆర్పి వంశీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంఈఓను కలిసిన యూటీఎఫ్ ప్రతినిధులు

నవతెలంగాణ-ఐనవోలు



మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఆనందంను టీఎస్ యూటీఎఫ్ ఐనవోలు మండల శాఖ బాధ్యులు బ్రహ్మాచారి, విజయభాస్కర్‌రెడ్డి, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు, జిల్లా కోశాధికారి డి.కిరణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి టి.శ్రీనివాస్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని తక్కలపాడు నర్సరీ ని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సరీలో మొక్కలను ఏపుగా పెరిగేటట్లు చూడాలని అన్నారు. మొక్కలు నాటిన బెడ్లను వాటి పరిసరాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఓ శారద, గ్రామ కార్యదర్శి ,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

డాంబర్ ప్లాంట్‌లో వైద్య శిబిరం

నవతెలంగాణ-ఆత్మకూరు

పెద్దపూర్ పల్లె దవాఖానా డాక్టర్ పుష్పలీల ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని హౌజుబుజుర్గు డాంబర్ ప్లాంట్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాంట్ లో పనిచేస్తున్న 70 మంది కార్మికులకు బ్లడ్ ప్రెజర్, షుగర్ సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. డ్రై డే ఫ్రైడే ప్రాముఖ్యతను కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి.సంపత్, ఏఎన్ఎంలు హేమలత, సజీన, ఆశ రేణుక పాల్గొన్నారు.

దండేపల్లికి ఆర్టీసీ సర్వీసు ప్రారంభం

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలంలోని దండేపల్లికి హనుమకొండ నుంచి బస్ సర్వీసును ఆర్టీసీ ఆర్ఎం ఉదయ్‌భాను శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. సర్వీస్ ప్రారంభంతో ఆయా గ్రామాల ప్రజల, విద్యార్థుల ఇబ్బందులు తీరనున్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, తహశీల్దార్ జగత్‌సింగ్, ఎంపీడీవో విజయ్‌కుమార్, విద్యుత్ ఏఈ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ధర్మసాగర్

మండలంలోని ఎల్కుర్తి గ్రామానికి చెందిన మాతాంగి వెంకటయ్య (65) అనారోగ్యంతో బాధపడుతూ మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వెంకటయ్య కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆ బాధను భరించలేక గురువారం తెల్లవారుజామున సుమారు 4 గంటలకు ఇంట్లోని డెటాల్ తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగిందని, గమనించిన కుటుంబసభ్యులు అతన్ని వెంటనే ఎంజీఎం ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందారు. మృతుడి కుమారుడు మా తంగి నగేష్ ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

పార్టీ బలోపేతానికి ఐక్యంగా పనిచేయాలి

నవతెలంగాణ-శాయంపేట

బీఆర్ఎస్ బలోపేతానికి గ్రామస్థాయి నాయకత్వం ప్రజలను కలుపుకొని ఐక్యతతో పనిచేయాలని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పిలుపుని చ్చారు.మండలంలోని కొప్పుల, జోగంపల్లి, పెద్దకోడపాక, గోవిందాపూర్ గ్రామాల్లో శుక్రవారం తిరుపతిరెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పర్యటించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు రామ్‌శెట్టి లతా లక్ష్మారెడ్డి, మేకల శ్రీనివాస్, గొట్టిముక్కుల స్వాతి విష్ణువర్ధన్‌రెడ్డి, పోతు సుమలత రమణారెడ్డి, అరికిళ్ళ ప్రసాద్, బైరి శ్రీనివాస్, గుర్రం రవీందర్, సావుల్ల కిష్టయ్య, దాసి శ్రావణ్‌కుమార్, బుర్ర విజయ్, కర ణ్‌బాబు, వెంకటేశ్వర్లు, తిరుపతి, రవి, రమేష్, శంకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గుర్తుతెలియని రైలు ఢీకొని, గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఇప్పగూడెం రైల్వేస్టేషన్ యార్డులో శుక్రవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు వివరాల ప్రకారం 40 ఏళ్ల గుర్తు తెలియని వ్యక్తి గుర్తు తెలియని రైలుఢీకొని తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మరణించాడని అన్నారు. ఇతడి కుడిచేతిపై కాంతమ్మ, సోతియా అనే పచ్చబొట్లు ఉన్నాయని, నుదిటిపై మూడునామాలు కలవని రైల్వే హెడ్‌కానిస్టేబుల్ రమణారెడ్డి తెలిపారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహం జనగామ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉంచామన్నారు. మృతుడి ఆచూకీ తెలిస్తే 9440027342, 9010100958 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఎమ్మెల్యే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

మాదిగల పైన అనేచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే నాగరాజు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఎంఎస్పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ కేవలం మాలల ఓట్లతోనే గెలిచానని చెప్పిన ఎమ్మెల్యే నాగరాజ్ తక్షణమే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో బరిలో నిలిచి గెలవాలని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో జన్ను దినేష్ మాదిగ, పుట్ట రవి మా దిగ, బిర్రు మహేందర్‌మాదిగ, గద్దలసుకుమార్ మాదిగ, బండారి సురేంద ర్, బొక్కల నారాయణ, ఆరేపల్లి పవన్, శ్రీనివాస్, రాజారపు కిరణ్, మేకల రమేష్, రేణిగుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ పై వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జి ముక్కెర ముఖేష్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే నాగరాజు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో దళితసంఘాల నాయకులు ధర్నాచేపట్టారు. ఈ కార్యక్రమంలో అరికిళ్ళ దేవయ్య, మస్క సదయ్య, పెంబర్తి భరత్ చంద్ర, గడిపే సమ్మయ్య, కొయ్యడ కుమార్, మేకల మల్లయ్య, యాకయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

గొర్రెల వ్యాధులపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రంలోని పశువైద్యశాలలో గొర్రెలకు వచ్చే వ్యా ధులపై ఇంచార్జీ వైద్యాధికారిణి రజిత పెంపకందారులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ప్రతీ మంగళ, శుక్రవారాల్లో వైద్యశాలలో అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎంపీస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్నరాజు, మాజీ ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్ కుమార్, నల్లబెట్ట వెంకటయ్య, రాజారపు ఎల్లయ్య రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

డ్రాగన్ ఫ్రూట్స్ ప్లాంటేషన్‌ను సందర్శించిన అడిషనల్ డిఆర్డిఓ

నవతెలంగాణ-దామెర



దామెర మండలంలోని సీతారాంపురంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో మూడెకరాల విస్తీర్ణంలో నాటిన డ్రాగన్‌ఫ్రూట్స్ ప్లాంటేషన్‌ని అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు పరిశీలించారు. అనంతరం రైతు రంజాన్‌తో కలిసి పండ్ల తోటను పరిశీలించి ఆదాయ, వ్యయాలపై మార్కెటింగ్ మొదలైన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏపీడీ మాట్లాడుతూ డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్న రైతు ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలని పండ్లతోటలపై గల లాభాలను రైతులకు వివరించి వారు కూడా పండ్లతోటలు ఆసగు చేసేలా చూడాలన్నారు. అనంతరం పసరుగొండలోని డంపింగ్ యార్డ్ వర్మీ కంపోస్ట్ తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. కమ్యూనిటీ ప్లాంటేషన్లో భాగంగా నాటిన నిమ్మతోటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, డిటిసి శ్రీధర్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఏపీవో శారద తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కోసం జీవితాన్ని త్యాగంచేసిన కొండా లక్ష్మణ్‌బాపూజీ







నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను దారపోసిన ప్రముఖులలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని, తెలంగాణ కోసం వారు చేసిన త్యాగం ఎంతో గొప్పదని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్‌హాలులో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొం డా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అధికారులు జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా కూడా తెలంగాణకు ఇంకా విమోచన రాలేదని పోరాటం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు చేయకపోవడంపై తన మంత్రి పదవికి రాజీనామాచేసిన త్యాగచరిత్ర కొండా లక్ష్మణ్ బాపూజీదని పేర్కొన్నారు. కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనకోసం కొండా లక్ష్మణ్ బాపూజీ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ శాఖ అధికారి రాంరెడ్డి, కుల సంఘ నాయకులు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలను గుర్తు చేశారు. సమావేశం అనంతరం బాపూజీ ఆశయాల సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి రవీందర్, జిల్లా అధ్యక్షుడు ఆనందం, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు, కేడిసిసిబి డైరెక్టర్ కష్ణ ప్రసాద్, శ్యాంసుందర్, తదితరులకు తో పాటు అధికారులు పాల్గొన్నారు.

నయీంనగర్ : కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరిపాలన భవనం ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్యఅతిథిగా హాజరై కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు, అదనపు డీసీపీ, ఏసీపీ, ఇన్స్ స్పెక్టర్లతో పాటు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : పూలేఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయంలోని జర్నలిజం విభాగంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూలే ఆశయసాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ పాల్గొన్నారు. ముందుగా కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో మల్లేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర చేనేత సహకార రంగానికి ఎంతగానో కృషిచేసిన బహుజన సూర్యుడు బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, పాస్ రాష్ట్ర నాయకులు మెరుగు బాబు యాదవ్, పాస్ నాయకులు డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, పెరుమండ్ల వెంకటేశ్వర్లు గౌడ్, మోటె చిరంజీవి, గీసగోని కిరణ్ కుమార్‌గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : తెలంగాణ తొలి దశ ఉద్యమంలో తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు మారపల్లి రవీందర్, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, ప్రపంచరెడ్డి, రాజేందర్, మార్కండేయ, రవి, కట్టయ్య, వీరన్న, చంద్రమౌళి, రాము తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను పద్మశాలి మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కొండా లక్ష్మణ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ సదానందం, మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, వడ్డేపల్లి ప్రసాద్, బలబద్ర కిషోర్, పావని రవీందర్, వడ్డేపల్లి వేణుగోపాల్, మార్త కేదారి, మార్త రంజిత్ కుమార్, కొంపెల్లి రవి ,చిమ్మని బిక్షపతి, బలబద్ర రవీందర్, రవి, మాచర్ల సదానందం, సుదర్శన్, వడ్డేపల్లి కోటయ్య, వడ్డేపల్లి నరసయ్య, బలబద్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడైన లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీఓ రంగాచారి, ఏపీవో శారద, గ్రామ కార్యదర్శి మనోహర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నడికూడ : మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జీ.నాగరాజు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడైన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ ఆర్.సత్యనారాయణ, ఎంఆర్ఐ లావుడియా హేమానాయక్, సీనియర్ అసిస్టెంట్ తిరుపతి, ఎంపీఎస్ఓ సునీత, మండల్ సర్వేయర్ లక్ష్మీ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ విజేందర్, మహేష్, ఈశ్వర, విజయలక్ష్మి, రికార్డు అసిస్టెంట్ ఆరోగ్యం, ప్రభాకర్, రాణి, ధరణి ఆపరేటర్ శివ, అటెండర్ వీరస్వామి, సంపత్, చైన్ మెన్ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.











అభివృద్ధికి అధికారులు తోడ్పాటు అందించాలి

- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-సుబేదారి



స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం పరిధిలోని ధర్మసాగర్, వేలేరు మండలాల అభివృద్ధికి అధికారులు తోడ్పడాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్‌హాలులో కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ధర్మసాగర్, వేలేరు మండలాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, పంచాయతీ రాజ్, రోడ్లు భవనాల శాఖ, విద్యుత్తు, మిషన్ భగీరథ, వైద్య ఆరోగ్య, విద్య, తదితర శాఖలకు సంబంధించిన వివరాలను ఆయా శాఖల అధికారులను ఎమ్మెల్యే కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ధర్మసాగర్, వేలేరు మండలాల్లో ప్రభుత్వ భూములను సర్వే చేసి నివేదికను అందజేయాలన్నారు. ఈ రెండు మండలాల్లో అక్రమమైనింగ్ జరగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు.

వేలేరు మండలానికి సంబంధించి తహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయాల ఏర్పాటుకు తగిన స్థలాన్ని గుర్తించి నివేదిక అందజేయాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో మెరుగైన సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా చూడటమే తన ధ్యేయమన్నారు. తాగునీటి సౌకర్యం ప్రతిరోజు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. దసరా, దీపావళి పండుగల సందర్భంగా రహదారులు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేలేరు పీహెచ్‌సీని ఉన్నతీక రించడానికి తగిన ప్రతిపాదనలను కలెక్టర్ కి అందజే యాలన్నారు. పెద్దపెండ్యాల, మల్లికుదుర్ల గ్రామాల్లోని ఆరోగ్య ఉప కేంద్రాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుగా మార్చడానికి తగిన ప్రతిపాదనలు పంపించాలన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలు ఏవైనా సమస్యలపై వస్తే తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. వేలేరులోని కస్తూర్బా పాఠశాల భవనంపై మరో అంతస్తు నిర్మాణం చేయాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ కోరగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి వాటి నిర్మాణానికి కావాల్సిన నిధులను అందించాలని కలెక్టర్ కు సూచించారు.

దీనిపై కలెక్టర్ ప్రావీణ్య వెంటనే స్పందించి ఎస్డీఎఫ్ నుంచి నిధులను కేటాయించి నిర్మాణం పూ ర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లాకలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ ధర్మసాగర్, వేలేరు మండలాల అభివృద్ధికి కావాల్సిన నిధులను అందజేస్తానని అన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను నాణ్యతగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, డీఎంహెచ్ఓ డాక్టర్ లలితా దేవి, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో పాటు తహశీల్దార్లు, ఎంపీడీవోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముల్కనూర్ సొసైటీ రైతులకు రూ.3కోట్ల బోనస్

- సొసైటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి

నవతెలంగాణ-భీమదేవరపల్లి



ముల్కనూర్ సొసైటీ రైతులకు రానున్న దసరా కానుకగా రూ.3 కోట్ల బోనస్ అందించనున్నట్లు సొసైటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి పేర్కొన్నారు.మండలంలోని ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటీ 68వ వార్షిక మహాసభ సొసైటీఆవరణలో శుక్రవారం జరిగింది మొదటగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు కాశీ విశ్వనాథరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం లోన్స్ మేనేజర్ గొల్లపల్లి రాజమౌళి వార్షిక నివేదిక ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు దసరాలోపు రూ.3కోట్ల బోనస్ పంపిణీ జరుగుతుందన్నారు. సొసైటీ రూ.400 కోట్ల వ్యాపారం చేయగా రూ.7.07 కోట్ల లాభం వచ్చిందన్నారు. సొసైటీ రైతులు 134 మంది చనిపోగా పంటఅప్పు మాఫీ కింద రూ.1కోటి మాఫీ చేయడం జరిగిందన్నారు. 138 మంది రైతులు 30మంది వారసులు చనిపోగా దహన సంస్కారాల కోసం రూ.26 లక్షలు సొసైటీ అందించిందన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఉన్నత విద్య చదువుతున్న 88 మంది విద్యార్థులకు రూ.13లక్షల ఉపకార వేతనాలు అందించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 16 ఏళ్లలో 1136 మంది విద్యార్థులకు రూ.90 లక్షలు అందించిందన్నారు.

గత ఏడాది వృద్ధాప్య పెన్షన్ ద్వారా 697 మంది రైతులకు రూ.60 లక్షలు అందించామన్నారు. ప్రస్తుతం రూ.800లు ఉన్న పెన్షన్ రూ.1వేయికి పెంచుతున్నట్లు తెలిపారు. 238 మంది రైతులకు కంటి ఆపరేషన్ల కోసం రూ.15.47 లక్షలు చెల్లించామన్నారు. వాటా దనం కింద రైతులకు 15శాతం వడ్డీతో రూ.2.66 కోట్లు సొసైటీ అందించిందన్నారు. అన్ని సంక్షేమ సేవల ద్వారా రైతులకు రూ.12.30 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ సేవలు రైతులకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మార్పాటి రాంరెడ్డి, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

అవినీతి జరిగిన సొమ్మును రికవరీ చేస్తాం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

అవినీతి జరిగిన సొమ్మును రికవరీ చేసి సహకార సంఘాన్ని అభివృద్ధి చేస్తామని సొసైటీ అధ్యక్షుడు శ్రీపతి రవీందర్ గౌడ్ అన్నారు. మండలంలోని విశాల సహకార సంఘం (సొసైటీ) లో 70వ మహాసభను శుక్రవారం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. గత పాలకవర్గంలో జరిగిన అవినీతిని ఈ సందర్భంగా ఆయన సభ్యులకు వివరించారు. వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా సొసైటీలో జరిగిన లావాదేవీల గురించి వివరించారు. రైతులకు జరిగిన రుణమాఫీ, వారికి పంపిణీ చేసిన ఎరువులు తదితరాల గురించి సభ్యులు పాలకవర్గాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్‌చైర్మన్ మునిగడప శేషగిరి, శ్రీనివాస్,సమ్మయ్య కష్ణమూర్తి, సూరయ్య, సభ్యులు, కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఉల్లి, వెల్లుల్లి ధరలను నియంత్రించాలని ధర్నా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఉల్లిగడ్డ, అల్లం, వెల్లుల్లి సహా నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం హనుమకొండ కాళోజీ సెంటర్‌లో పెరిగిన ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, ఎన్.అశోక్, స్టాలిన్, మంద సదాలక్ష్మి, మునిగాల భిక్షపతి, బాషబోయిన సంతోష్, కర్రె లక్ష్మణ్, వేల్పుల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది

నవతెలంగాణ-ధర్మసాగర్

పాముకాటుకు ప్రథమ చికిత్స చేసి ప్రాణాలను కాపాడిన 108 సిబ్బంది. మండలంలోని ఎలుకుర్తి ఆమ్లెట్ గ్రామమైన రామన్న గూడానికి చెందిన కొలిపాక సురేష్ శుక్రవారం యధావిధిగా వ్యవసాయ పనుల నిమిత్తం తన పొలంలో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు పాము కాటుకు గురి కావడం జరుగుతుంది. ఈ విషయాన్ని వెంటనే 108 ఫోన్ చేయగా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అంచనా వేసి తగిన ప్రథమచికిత్స చేసి ప్రాణాలను కాపాడారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : మాజీ ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-ఆత్మకూరు



బీఆర్ఎస్ కార్యకర్తలను ఎల్లవేళల అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దాపూర్, గూడెప్పాడ్ గ్రామాల్లో ఇటీవలే వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలను పరామర్శించారు. అలాగే పెద్దాపూర్‌లో ఒర్రె స్వామి, గోనే కమలమ్మ గూడెప్పాడ్‌లో మేక సరోజన, తీనేటి లక్ష్మీల మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగామృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. గుడెప్పాడ్ మాజీఉపసర్పంచ్ వీసం శ్రీనివాస్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడగా పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ పరామర్శలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, పెద్దాపూర్ మాజీసర్పంచ్ కమలా రాజేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

విద్యా బలోపేతానికి కృషి చేస్తాం...

నూతన ఎంఈఓ గౌరిశెట్టి లక్ష్మణ్‌బాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ప్రాథమిక, ఉన్నత విద్యా బలోపేతానికి ఉపాధ్యాయులతో కలిసి కృషి చేస్తామని మండల నూతన ఎంఈఓగా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన గౌరిశెట్టి లక్ష్మణ్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా మండల వనరుల కేంద్రంలో ఆయన మాట్లాడారు. నాస్, ఎల్ఈపి, ఎల్ఐపి లాంటి కార్యక్రమాల విజయవంతానికి ఉపాధ్యాయులందరు కషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మండల వివిధ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు, నరసింగరావు, సుదర్శన్, తిరుపతి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎంఈఓను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్‌నాయక్, సదానందం, అరుణ్‌కుమార్, తిరుపతిరెడ్డి, మహేందర్, మహేష్, రామన్న, సుధాకర్, వెంకటేశ్వర్లు, మహిపాల్ సంపత్, చంద్రశేఖర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గణపురం ఎంఈఓగా ఊరుగొండ ఉప్పలయ్య



నవతెలంగాణ-గణపురం

గణపురం ఎంఈఓగా శుక్రవారం ఊరుగొండ ఉప్పలయ్య బాధ్యతలు చేపట్టారు. ఇటీవల రాష్ట్రప్రభుత్వం ప్రతి మండలానికి ఒక మండల విద్యాధికారిగా నియమించిన విషయం విధితమే. ఇందులో భాగంగా గణపురం మండల విద్యాధికారిగా సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఊరుగొండ ఉప్పల్లయ్య నియమితులయ్యారు. కాగా ఎమ్మార్సీ కార్యాలయంలో యూటీఎఫ్, డీటీఎఫ్. టీఆర్ టీఎఫ్, పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘ నాయకులు, మండలం లోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నూతన ఎంఈఓను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలం లోని విద్యా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ నాయకులు గోస్కుల వీరన్న, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్, ఉపాధ్యాయులు రమేష్, సునిత, శ్రీనివాస్, తిరుపతి, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం ఎంఈఓగా పాశం సంజీవరెడ్డి

నవతెలంగాణ-మహదేవపూర్



భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం విద్యాశాఖ అధికారిగా ములుగు పల్లె ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పాశం సంజీ వరెడ్డి నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పాఠశాల విద్యాసంచాలకుల కార్యాలయం నుండి రాత్రి వేళ ఉత్తర్వులు వెలువడ్డాయి. గతంలో సంజీవరెడ్డి మండల నోడల్ అధికారిగా సమర్థవంతమైన సేవలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మండల విద్యాధికారి పోస్టులను భర్తీ చే సింది. గతంలో మండల నోడల అధికారిగా పని చేసిన వారిని మండల వి ద్యాశాఖ అధికారులుగా నియమించింది. ములుగు పల్లె ఉన్నత పాఠశాల ప్ర ధానోపాధ్యాయులు సంజీవరెడ్డి మండల విద్యాధికారిగా నియామకం కావడం పట్ల ములుగుపల్లి ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఊపాధ్యాయ బృందం, మండల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

డిజిటల్ బ్యాంకింగ్ సేవల పట్ల అవగాహన



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని మొట్లపల్లి గ్రామంలో జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మొట్లపల్లిశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై బ్యాంకు మేనేజర్ నరసింగరావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ... గూగుల్ పే ఫోన్ పే, పేటియం, ఎటిఎం వంటి ఆన్లైన్ సేవల్ని వినియోగదారులు తగిన జాగ్రత్తతో వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలందరూ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా, ప్రధానమంత్రి సుకన్య యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ క్యాషియర్ రంజిత్ కుమార్, బ్యాంక్ సిబ్బంది అనిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమార్‌స్వామి, నాబార్డ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ పోరాట ఫలితమే లాభాల వాటా

సంఘం ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి లాభాల వాటా 33శాతం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పోరాట ఫలితమేనని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే-6, ఏరియా హాస్పిటల్‌లో జరిగిన గేట్ మీటింగ్‌లకు రాజ్ కుమార్ హాజరై ప్రసంగించారు. ఈ సంవత్సరం వచ్చిన లాభాల మీద ఇతర సంఘాలు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని అన్నారు. ప్రతిపక్ష కార్మిక సంఘాలు పనిగట్టుకుని తమ ఉనికిని కాపాడుకోవడానికి అసత్య ప్రచారాలు చేస్తూ ఏఐటీయూసీని విమర్శిస్తున్నాయని అన్నారు. కార్మికుల హక్కులను సాధించే, కాపాడే ఏకైక యూనియన్ ఏఐటీయూసీ మాత్రమే అన్నారు. అనంతం ఏరియా హాస్పిటల్ ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. లాభాల వాటాను కార్మికుల వివరించారు. ఆయనవెంట బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్ చందర్, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ గురిజేపల్లి సుధాకర్‌రెడ్డి, బ్రాంచ్ కమిటీ సభ్యులు నూకల చంద్రమౌళి, సత్యనారాయణ, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి లక్ష్మణమూర్తి, వర్క్ మెన్ ఇన్‌స్పెక్టర్ హకీమ్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు శివ పార్వతి,రవి, సతీష్ హాస్పిటల్ ఇన్‌చార్జి పర్వేస్ ఖాన్, క్లర్క్ ఇన్‌చార్జి ధనుంజయ్, సీనియర్ నాయకులు రాజనర్సు, రమేష్, హాస్పిటల్ కమిటీ సభ్యులు అరుణ్, శ్రీనివాస్, సంపత్ తదితరులు ఉన్నారు.



జాతీయస్థాయి ఖోఖో జట్టు నిర్వాహకుడిగా శివకుమార్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



ఈ నెల 28 నుండి అక్టోబర్ 2 వరకు జార్ఖండ్ రాష్ట్రంలో సింధేఘా జిల్లాలో జరిగే జాతీయస్థాయి ఖోఖో పోటీలకు నిర్వాహకుడిగా మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన పాడుగుల శివకుమార్ ఎంపికయ్యారు. ఈ నెల 13నుంచి 15వరకు రాష్టస్థాయి ఖోఖో పోటీలకు నిర్వాహకుడిగా చేయడంతో క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరచారు. రాష్ట్ర ఖోఖో సంఘం అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, కార్యదర్శి, నాతి కష్ణమూర్తి, హైదరాబాద్ జిల్లా ఖోఖో సంఘం, పులి కిషోర్, పోషప్ప ఆయన ప్రతిభను గుర్తించి ఈ నెల 28 నుండి వచ్చే అక్టోబర్ 2వరకు జరిగే జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు తెలంగాణ జట్టుకు నిర్వాహకుడిగా ఎంపిక చేశారు. తన ఎంపికకు సహకరించిన పాఠశాల యాజమాన్యానికి, తల్లితండ్రులకు ఖోఖో సంఘానికి కతజ్ఞతలు తెలిపారు. జాతీయస్థాయి ఖోఖో జట్టుకు శివకుమార్ ఎన్నిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

పింఛన్ పెంచేదెప్పుడో ?

- ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ
- పెంపుపై నిర్ణయం తీసుకోని ప్రభుత్వం
- ఆశగా ఎదురు చూస్తున్న లబ్ధిదారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధికారంలోకి వచ్చిన వెంటే వివిధ వర్గాలకు ఇస్తున్న ఆసరా పింఛన్‌ను పెంచుతామని కాంగ్రెస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిపోయాయి. ప్రభుత్వం ఇప్పటి వరకు పెన్షన్ల పెంపుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఎయిడ్స్ బాధితులు, బీడీ కార్మికులు, బోధకాలు బాధితులు, దయాలసిస్ పేషెంట్లకు నెలకు రూ.2016 పింఛన్ అందించింది. తమను గెలిపిస్తే, అధికారంలోకి వచ్చిన వెంటనే వీరికి పింఛన్‌ను రూ.



4000కు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్ని కల సందర్భంగా హామీ ఇచ్చింది. దివ్యాంగుల పింఛన్ ను రూ. 6000 చేస్తామని ప్రకటించింది. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విషయం గురించి ప్రభుత్వంలో ఇప్పటి వరకు ఎలాంటి చర్చ జరగలేదు. వరుస ఎన్నికలు రావడం తోనే కొంత ఆలస్యం జరిగిందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ పెంచాలని లబ్దిదారులు కోరుతున్నారు.

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో వృద్ధాప్య 1,194, వితంతు 1,525, వికలాంగులు 530, గీతకార్మికులు 66,చేనేత కార్మికులు 8,ఒంటరి మహిళలు 26 మొత్తం 3,349వేలమంది పింఛనుదారులు ఉన్నారు. కొత్తగా పింఛన్ కోసం దాదాపు 1200 మంది ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్నారు. ప్రస్తుతం వీరందరికీ రూ.2016లు నెలనెలా పింఛన్ అందుతుండగా దివ్యాంగులకు రూ.3016 అందుతోంది. పింఛన్ పెంచితే మండలంలో దాదాపు రూ.16 కోట్లకు పైగా మరింత భారం పడనుంది. అయితే పింఛన్ పెంపుపై ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. గత ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కూడా పింఛన్ల పెంపునకు సంబంధించి ఎటువంటి కేటాయింపులు, ప్రతిపాదనలు ప్రభుత్వం చేయలేదు. పింఛన్ల పెంపుపై మార్గదర్శకాలు కూడా విడుదల కాకపోవడంతో , పెంపు ఇప్పట్లో ఉంటుందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



పింఛన్లు పెంచండి

పింఛన్లు పెంచాలి. కాంగ్రెస్ పెంచుతామని చెప్పి, ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. పెరిగిన నిత్యావసర ధరలతో ఏమీ కొనలేని పరిస్థితి నెలకొంది. పింఛన్ పెంచితే కొంత ఆసరాగా ఉంటుంది. పింఛన్లు పెంచేందుకు చొరవ చూపాలి.

-సమ్మక్క, వితంతు మహిళ

హామీలు నెరవేర్చాలి

కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో పింఛన్ పెంచుతామని హామీ ఇచ్చింది.ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి.ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే ఎనిమిది నెలల గడిసి పోయింది.ఇంకా పింఛన్ల పెంపుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

-గొనె శ్రీనివాసరావు మాజీ జెడ్పీటీసీ

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

అర్హత కలిగిన ప్రతి దివ్యాంగుడికి ట్రైసైకిళ్ళు అందజేస్తామని, వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో దివ్యాంగులు వయోవద్ధుల సంక్షేమశాఖ, అలిమ్‌కో కంపెనీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని రిజిస్ట్రేషన్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వయో వద్ధుల వారోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... అర్హులైన ప్రతి దివ్యాంగుడికి బ్యాటరీ సైకిళ్ళు, స్కూటీలు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. రాబోయే 1.40లక్షల ఉద్యోగ నోటిఫికేషన్లలో దివ్యాంగులకు ప్రత్యేక కోటా ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం, అలీమ్-కో సంయుక్తంగా దివ్యాంగులకు ఉపకరణాల క్యాంపు నిర్వహిస్తుందని అన్నారు. అర్హులైన దివ్యాంగులు క్యాంపును సద్వినియోగం చేసుకొని రిజిస్ట్రేషన్ పొందిన తరవాత రెండు నెలలో మరో క్యాంపు నిర్వహించి సహాయ ఉపకరణాలు అందజేస్తామని తెలిపారు. నేడు చిట్యాల మండల కేంద్రంలో జరిగే క్యాంపునకు దివ్యాంగులు హాజరు కావొచ్చని అన్నారు.

విస్తృత కళాప్రదర్శన చేయాలి



భూపాలపల్లి టౌన్ : ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆలోచనలు క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలిసేలా విస్తృతంగా కళా ప్రదర్శన లు చేపట్టాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఉన్న తెలంగాణ సాంస్కృతిక సారథి క ళాకారులతో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కళాప్రదర్శనల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయుటకు కళా కారులు ఆటా, పాటల ద్వారా తెలియజేయాలని అ న్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా గ్రామాలలో పర్యటిస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కళాకారు లకు సంబంధించి ఏదైనా సమస్య ఉంటే తన దృష్టి కి తీసుకురావాలని చెప్పారు. కళారూపాలు ప్రజల్లో చైతన్యం నింపాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై రచనలు, నాటికలు, పాటలు ద్వారా ప్రజలకు తెలిసేలా కళా ప్రదర్శనలు చేయా లని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ అధి కారి చిన్నయ్య, సీడీపీఓ అవంతి, జిల్లా పౌరసంబం ధాల అధికారి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

గణపురం : గణపురం మండలం పరశురాంపల్లి గ్రామంలో శుక్రవారం గండ్ర సమ్మారావు రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆరోగ్య స్థితిగతులపై టెస్ట్‌లు చేయించుకోవాలని అన్నారు. అనంతరం గ్రామంలోని సుమారు 250మందికి డాక్టర్లు, సిబ్బంది కంటి పరీక్షలు, బీపీ, షుగర్, ఈసీజీ, బ్లడ్ శాంపిల్ పరీక్షలు నిర్వహించి ఉచి తంగా మందులు పంపిణీ చేశారు.





అటవీ, రెవెన్యూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

అటవీ, రెవెన్యూ భూముల మధ్య నెలకొన్న భూ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. శుక్రవారం స్థానిక ఐడీఓసీ కార్యాలయంలో రెవెన్యూ, అటవీశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారానికి కషి చేయాలని అధికారులను ఆదేశించారు. కాటారం మండలం పోచంపల్లిలోని సర్వే నెంబర్-1లో 660 ఎకరాల భూ సమస్య ఉందని, పరిష్కరించడానికి కాటారం సబ్ కలెక్టర్, అటవీశాఖ అధికారులు సంయుక్త పరిశీలన చేయాలని సూచించారు. జిల్లాలో రెవెన్యూ, అటవీ సమస్యల పరిష్కారానికి గెజిట్ ప్రకారం పక్కా సర్వే నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ వసంత, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, ఆర్డీఓ మంగిలాల్, తహసీల్దార్లు, ఎఫ్ఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

దేశం కోసం పని చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

దేశం కోసం పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయపు సమావేశపు హాలులో ఉపాధి, శిక్షణశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అగ్నిపత్ స్కీం ద్వారా అగ్ని వీర్ వాయు కార్యక్రమం గురించి విద్యార్థులకు, యువతకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా నుండి ఆర్మీ, నేవీ, ఏవియేషన్ లో చేరి దేశానికి సేవ చేయాలని తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. 17 నుండి 21 సంవత్సరాల లోపు యువత అగ్నిపత్ కు ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించడానికి హైదరాబాద్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు క్లుప్తంగా తెలియజేయనున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈవో రాజేందర్, ఉపాధి కల్పన అధికారి శ్యామల, అగ్నిపత్ శిక్షకులు సందీప్, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత బాలుడికి జయశంకర్ ఫౌండేషన్ భరోసా

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ముల్కల నాగమణి కూలి పనికి వెళ్తుంది. ఆమె భర్త మల్లయ్య కూడా నెల జీతానికి బర్రెలు కాస్తున్నాడు. ఇటీవల నాగమణి అనారోగ్యంతో మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి శుక్రవారం పరామర్శించి రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. మృతురాలి కుమారుడు మనోజ్ భవిష్యత్‌కు భరోసా ఇచ్చారు.

సహకార సంఘం రైతులకు రుణమాఫీ అయ్యేలా చూడాలి

- మహాజనసభలో రైతులు, పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధి రైతులందరికీ రుణమాఫీ అయ్యేలా చూడాలని మహాజనసభలో రైతులు, పాలకవర్గం కలిసి ఏకగ్రీవ తీర్మానం చేశారు. శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు కన్నెబోయిన కుమార్‌యాదవ్ అధ్యక్షతన మహాజన సభ జరిగింది. ముందుగా ఎజెండా అంశాలపై చర్చించారు. అర్ధవార్షిక జమ-ఖర్చులు.. గత పాలకవర్గ సమావేశాలు, రుణమాఫీ,



2023-24 ఆడిట్ నివేదిక పరిశీలనపై వాడీవేడీగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా సంఘంలో ఉన్న ఏ ఒక్క రైతుకు రుణమాఫీ కాలేదని, వన్ టైం సెటిల్మెంట్ చేయాలని అధ్యక్షులకు సూచించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు, బ్యాంక్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వారు సానుకూలంగా రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ సిరిగినేని బాబూరావ్, డైరెక్టర్లు గుర్రం సురేష్, ధరంసోత్ రాంసింగ్, రామంచ చంద్రయ్య, గడ్డం సుమలత, తూర్పునూరి రమేష్, దుగ్యాల సధాకర్‌రావు, పూజారి రాజేందర్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ కంకణాల శ్రావణ్‌రెడ్డి, రిలీఫ్‌రెడ్డి, రైతులు ఎండీ చోటేమియా, కసిరెడ్డి వెంకటరమణ రెడ్డి, మామిండ్ల మల్లికార్జున్, బైరగోని కుమారస్వామి, ఆలూరి కుమారస్వామి, పోలు బుచ్చయ్య, మాదాసు మొగిలి, మార్క రవి, గొర్రె ఎల్లేశ్వర్, మామిండ్ల మల్లేష్, ఇన్‌చార్జి సీఈఓ పుట్ట సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధత కలిగిన రాజకీయవేత్త కొండ లక్ష్మణ్ బాపూజీ

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీకి గొప్ప చరిత్ర ఉందని నిస్వార్థపరుడు నిజాయితీపరుడని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... 1952లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికై సుమారు ఐదుసార్లు శాసనసభ్యులుగా, మంత్రిగా ఉండి తెలంగాణ ప్రజల మనోభాలకు అనుగుణంగా ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని 1969లో మంత్రి పదవిని తృణపాయంగా వదిలేసినట్టు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన గొప్ప మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. ఆ మహనీయుని జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని భవిష్యత్‌లో రాణించాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తానని తెలిపారు. మహనీయుని వర్ధంతిని ఘనంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రితో మాట్లాడి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేలా కషి చేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆదర్శప్రాయుడని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలో ఆయన పాత్ర చాలా కీలకమని, స్వయంపాలన కోసం చేసిన ఆయన చేసిన పోరాటాలు చారిత్రాత్మక మైనవని కొనియాడారు. ఆ మహనీయుని ఆశయాలు తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శైలజ, డీపీఆర్‌ఓ శ్రీనివాస్, అన్నిశాఖల జిల్లా అధికారులు, పద్మశాలి కుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోనె భాస్కర్, సంఘం నాయకులు సామల శ్రీనివాస్ సత్యనారాయణ, పద్మశాలి కుల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

మల్హర్‌రావు : మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ పోరాట యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయదేవి మాట్లాడారు. తెలంగాణ సాధనలో భాగంగా తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవీందర్ అధ్యాపకులు నరేందర్, ప్రవీణ్, కరుణాకర్, స్వరూప రాణి, నరేష్, జయపాల్, రవి, ఉమా మహేశ్వరి, ఆఫీస్ సిబ్బంది రాములు, కిరణ్, షబ్బీర్ పాల్గొన్నారు..

జీఎం కార్యాలయంలో...

కోల్‌బెల్ట్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి జీఎం కార్యాలయంలో శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. ఏరియా జీఎం హబీబ్ హుస్సేన్ హాజరై లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి ప్రసంగించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రలో భాగంగా తెలంగాణ ఉద్యమం తొలి దశ, మలిదశలో ముఖ్యభూమిక పోషించాడని, ఎమ్మెల్యేగా, మంత్రిగా తెలంగాణకు అందించిన సాధించిన సేవలను వివరించారు. అన్ని డిపార్ట్మెంట్‌ల హెచ్ఓడీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







నేడు జనగామ కోర్టులో జాతీయ లోక్ అదాలత్

నవతెలంగాణ-జనగామ



నేడు జనగామజిల్లా కోర్టులో జిల్లా న్యాయ సేవాసాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయసేవాసాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ తెలిపారు. శనివారం నిర్వహించి జాతీయ లోక్అదాలత్ కార్యక్రమంలో సామరస్యంగా పరిష్కరించుకోదగ్గ కేసుల్లో రాజీపడ దగ్గ చెక్‌బౌన్స్, క్రిమినల్, సివిల్, వివాహ కుటుంబ తగాద కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్‌ఫండ్,ఎలక్ట్రిసిటీ, బ్యాంకు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఇతర కేసులను కూడా పరిష్కరించుకోవాలని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 28న సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జాతీయా లోక్ అదాలత్ నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇందుకుగాను నాలుగు కోర్టు ప్రాంగణంలో నాలుగు బెంచ్‌లు నిర్వహిస్తారన్నారు అని తెలిపారు.



ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని సీపీఐ(ఎం) కార్యకర్తలు సిద్ధం కావాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని సాగరంలో శాఖ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు సత్తన్న అధ్యక్షత వహించగా శాఖ మహాసభల సూచికగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు శ్రీరాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ సీపీఐ(ఎం)పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని తెలియజేశారు. సీపీఐ(ఎం) పార్టీ ధనికులపార్టీ కాదని అట్టడుగు వర్గాల పేద ప్రజల కార్మికుల శ్రామికులపార్టీ అన్నారు. కేంద్ర రాష్ట్ర పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువకులు గుర్తించి ప్రజా పోరా టాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దేశంలో నేడు మతతత్వం పెచ్చరిల్లి పోతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం పరిపాలన ప్రభుత్వ కార్యక్రమాల్లో మతవిద్వేశాలను రెచ్చగొడుతూ పాలన సాగిస్తున్నారని విమర్శించారు.

గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ ఎదుగుదలకు కార్యకర్తలు తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీ ఐ(ఎం) మం డల నాయకులు వడ్లకొండ సుధాకర్, గ్రామ కమిటీ సభ్యులు కుమా ర్, సమ్మయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

చీకట్లో మగ్గుతున్న తొమ్మిది, పది వార్డుప్రజలు

పరిష్కరించాలని సీపీఐ(ఎం) డిమాండ్

నవతెలంగాణ-జఫర్‌గడ్



చీకట్లో మగ్గుతున్న ప్రజలకు వెంటనే విద్యుత్ పునరుద్ధరించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు, గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్ అన్నారు. శుక్రవారం మండలం లోని తమ్మడపల్లి (జి) గ్రామం లోని పార్టీ శాఖ కార్యకర్తల సమావేశం వేల్పుల పెద్ద రాములు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గత పది రోజులుగా వీధిలైట్లు వెలగకపోవడంతో వార్డులోని ప్రజలు రాత్రి వేళల్లో ఆందోళన చెందుతున్నారన్నారు. పలుమార్లు పంచాయతీ కార్యదర్శికి తెలియపరిచినప్పటికీ వీధిలైట్ల నిర్వహణ తమకు ఏమి సంబంధం లేదంటూ వదిలేయడం సరైందికాదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికార దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు. గ్రామంలోని అంతర్గత రోడ్లన్నీ గుంతల మయంగా మారిందని వాటిని పూడ్చేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దోమలు ఈగలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యపాలయ్య అవకాశముందని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. అంతర్గతరోడ్ల వెంబడి పిచ్చిమొక్కలు పెరిగి క్రిమి కీటకాలకు ఆవాసాలుగా మారుతున్నాయి అన్నారు. వెంటనే పిచ్చి మొక్కలను, మోరీలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉంచాలన్నారు లేనిపక్షంలో ప్రజలను సమీకరించి దశల వారి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వేల్పుల సోమయ్య ఉప్పునూతల సోమయ్య అవధూత రాజు సోమలక్ష్మి నరసమ్మ కొంతం కుమార్ వేల్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోచన్నపేట గ్రామ శాఖ నూతన కార్యదర్శులుగా ఏకగ్రీవంగా బత్తుల సిద్ధులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



పేద ప్రజల పక్షాన పోరాడేది సీపీఐ(ఎం) పార్టీయే పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతున్నాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని పోచన్నపేట గ్రామంలో సీపీఐ(ఎం)16వ గ్రామశాఖ మహాసభల సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు శాఖకార్యదర్శి మహంకాళి జనార్ధన్ ఎర్రజెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం గ్రామశాఖ మహాసభలో బత్తుల సిద్ధులను పార్టీ సభ్యులు శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పురవీధుల గుండా మహాప్రదర్శన చేసి అనంతరం కళ్లెం నరసింహులు అధ్యక్షతన జరిగిన మహాసభలో సీపీఐ(ఎం)మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ పేద ప్రజలపక్షాన పోరాడేది సీపీఐ(ఎం) పార్టీ ఒకటేనని పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిందని మోడీ ప్రభుత్వం మూడు సార్లు అధికారం లోకి వచ్చినా పేదప్రజలకు చేసింది ఏమీలేదని ఇచ్చినటువంటి హామీలను తుంగలో తొక్కి కార్పోరేట్ శక్తులకు పేద ప్రజలపై ధరల భారాలు మోపి పేద ప్రజలను నడ్డి విరుస్తున్నాడని అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ఎన్నికల కంటే ముందు ఆరు గ్యారెంటీల పథకాన్ని తీసుకువచ్చినని 6 గ్యారంటీల పథకాలను ప్రజలకు రేషన్ కార్డు లింక్ పెట్టి వాటిని పేదలకు అందకుండా చేస్తున్నాడని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి ప్రజావ్యతిరేకమైన విధానాలకు సీపీఐ(ఎం) పార్టీ భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్‌రెడ్డి, మిన్నలపురం ఎల్లయ్య, తాడెం రాములు, మహంకాళి జనార్ధన్, ఇంజ ఎల్లయ్య, చింతపండు కిష్టయ్య, శ్రీపతి మల్లయ్య, పరదేశి సిద్ధులు, మార్త వెంకటేశం, వేముల రాణి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-లింగాలఘణపురం



జనగామ జిల్లా పాల కేంద్రంలో విజయ డైరీ పాల ఉత్పత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దామెర నాగరాజు ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి శుక్రవారం పాలా భిషేకం చేశారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి పాడి పరిశ్రమ అభివద్ధి సహకార సమైక్య లిమిటెడ్ వారికి గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల పాల ఉత్పత్తి దారులకు పాల బిల్లులు ఆలస్యం అవ్వడం జరుగుతున్న విష యాన్ని మన పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమైక్య చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి ఈ విషయంపై స్పందిస్తూ పాడి రైతులకు జనగాం జిల్లా పాలఉత్పత్తిదారుల కు రూ.5.79 కోట్లు రైతు ఖాతాలో జమ చేయడం జరిగింది. పాల ఉత్పదాల అధ్యక్షులు అందరూ కలిసి సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జిల్లా ప్రతినిధులు కు పాడి పరిశ్రమ సహకార సమైక్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి కి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కురేముల శ్రీనివాస్, రామ్ రెడ్డి, శ్రీనివాస్, భాస్కర్, మల్లరెడ్డి, వెంకన్న,నాగభూషణం, ఐలయ్య మేడ తిరుమలయ్య, శ్రీశైలం తదిరులు పాల్గొన్నారు.

రోడ్ భద్రత నియమనిబంధనలు పాటించాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రోడ్ ప్రమాదాల నివారణ కి అన్నీ రకాల భద్రత చర్యలను తీసుకోవాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్ భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమనిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని అతివేగం వల్ల వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. జిల్లా ఆరంభం అయ్యే దగ్గరి నుండి... ముగింపు ప్రాంతం వరకుపోలీస్, నేషనల్ హై వే, మున్సిపల్ శాఖలకు చెందిన అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి ప్రమాదాలు తరుచూ జరుగుతున్న ప్రాంతాలను గుర్తించాలని అలాగే ప్రమాదాల నివారణకు తీసుకోవలిసిన చర్యలకు సంబంధించి నివేదిక ను పది రోజుల్లో అందించాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్, జిల్లా రవాణా శాఖ అధికారి,జనగాం, వర్ధన్నపేట ఏసీపీ లు,మున్సిపల్ కమిషనర్, నేషనల్ హై వే , పంచాయతీ రాజ్, ఎలక్ట్రిసిటీ, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

బాపూజీ కృషి భావి తరాలకు నిత్యస్ఫూర్తి

జనగామ కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో ఘనంగా జరిగిన ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ 109 వ జయంతి ఉత్సవంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనచేసి శుక్రవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జిల్లా అధికారులు,వివిధ బీసీ కుల సంఘ నాయకులు వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడుదశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ మనకెంతో ఆదర్శం అన్నారు. చేనేత ఉత్పత్తుల క్రయ,విక్రయాల కోసం మొట్టమొదట గా సహకార సంఘాలని కొండా లక్ష్మణ్ ఏర్పాటు చేసారన్నారు. స్వదేశి వస్త్రాల ప్రాముఖ్యత ను తెలియజేస్తూ చేనేత సంఘాలను బలోపేతం చేసారన్నారు. ఉద్యమాలతోపాటు ప్రజాప్రతినిధిగా కూడా నిరంతరం ప్రజాసేవ కోసం తపించిన బాపూజీ ఆశయ సాధనకు మనందరం కృషి చేయాలన్నారు. బాపూజీ చరిత్ర భావితరాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా సంబంధిత పుస్తకాలను మన జిల్లా గ్రంథాలయం లో అందుబాటులో పెడతామన్నారు. ప్రతీనెల జరుగుతున్న మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాల సందర్భంగా వారి గురించి మనకి ఎన్నో విషయాలు తెలుస్తున్నాయని ఇలా నిత్యం వారిని స్మరించుకోవడం మంచి అవకాశమన్నారు.

ఈ కార్యక్రమం లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రవీందర్, వివిధ శాఖల కు చెందిన అధికారులు, వివిధ బీసీ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.





పాలకుర్తి : నిజాం నుండి తెలంగాణ సాధన ఉద్యమం వరకు రాజీలేని పోరాటం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాట జీవితం నేటి సమాజానికి ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్‌బాపూజీ 109వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటు వద్ద విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం అత్యున్నత పదవులను తణప్రాయంగా వదిలివేశారని తెలిపారు.బాపూజీ పోరాట స్ఫూర్తితో కొడకండ్లలో టెక్స్టైల్స్‌పార్కును ఏర్పాటుచేసి ఈ ప్రాంత పద్మశాలి నిరుద్యోగులందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మేడారపు సుధాకర్,మాచర్ల సారయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్, పెనుగొండ రమేష్, బైరు భార్గవ్, తాజా మాజీ సర్పంచ్ లు వీరమనేని యాకాంతరావు, పోగు రాజేశ్వరి శ్రీనివాస్, చిలుకమారి వెంకటేశ్వర్లు,పెనుగొండ వెంకటేశ్వర్లు, కాటబత్తిని రమేష్, చిలుకమారి సోమేశ్వర్, ఎల్లయ్య, సుదర్శన్, సోమేశ్వర్, డాక్టర్ రాపోలు సత్యనారాయణ, డాక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య పట్టణ అధ్యక్షుడు రవీందర్ వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధంకండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై పోరాటాలకు సీపీఐ(ఎం) కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండలంలోని తిరుమలగిరి గ్రామంలో శాఖ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు కౌడగానిమల్లేష్ అధ్యక్షత వహించగా శాఖ మహాసభల సూచికగా సీపీఐ(ఎం) జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ సీపీఐ(ఎం) బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని తెలిజేయాలన్నారు. సీపీఐ(ఎం) ధనవంతుల పార్టీ కాదని పేద ప్రజల, కార్మికుల-కర్షకుల పార్టీ అని అన్నారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజలకు పట్టించు కోవడం లేదని, కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టడమే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మతోన్మాద విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని వారన్నారు. రాష్ట్రంలో పోరాటాలను ఉధతం చేయవలసిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ లపై పోరాటాలకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువకులు గుర్తించి ప్రజా సమీకరణ ద్వారా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. దేశంలో నేడు బీజేపీ ప్రభుత్వ పరిపాలన, ప్రభుత్వ కార్యక్రమాల్లో మత విద్వేషాలను రెచ్చగొడుతూ సాగిస్తున్నారని విమర్శించారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ నిర్మాణాన్ని, కార్యకర్తల ఎదుగుదలకు తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో



సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య నాయకులు నక్క సోమల్లు మరియు ఈరెల్లి కర్రయ్య, గాదరి మల్లయ్య, సింగపురం రవి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి గ్రామ శాఖ కార్యదర్శిగా మాసంపల్లి నాగయ్య

మండలంలోని తిరుమలగిరి శాఖ మహాసభ శుక్రవారం నిర్వహించారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శిగా మాసంపల్లి నాగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమలగిరి గ్రామంలో సిపిఎం పార్టీ ఎదుగుదలకు కషి చేస్తానని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేసి ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తానని తెలిపారు.

పేద ప్రజల పక్షాన పోరాడేది సీపీఐ(ఎం) పార్టీయే

సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్

నవతెలంగాణ-జనగామ

అనునిత్యం పేదల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పోరాడేది సిపిఎం పార్టీ అని రఘునాథపల్లి మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అన్నారు.

శుక్రవారం జిల్లాలోని రఘునాథ్ పల్లి మండలం శ్రీమన్నారాయణ పురం గ్రామ శాఖ మహాసభ జరిగింది. ఈ మహాసభలో ముందుగా సిపిఎం జెండా ఆవిష్కరించారు. అనంతరం శాఖ మహాసభ పచ్చడాల రాజమణి అధ్యక్షతన జరగగా మహేందర్ పాల్గొని మాట్లాడారు. గతంలో ఉన్న బి ఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీ మరిచిపోయిందని ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. దళితులకు ఇస్తానన్నా మూడు ఎకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ లు ఇస్తామని మోసం చేసిందని అన్నారు. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలు ఇస్తానన్న ప్రభుత్వం ఒకటి రెండు పథకాలు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు అన్నారు. ఇచ్చిన పథకాలు కూడా పూర్తిస్థాయిలో అందరికీ అందలేదన్నారు. ప్రభుత్వం వచ్చి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు వ్యవసాయ కూలీలకు జాబ్ కార్డు అందజేస్తామని ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్ర భుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో ప్రజలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ప్రభుత్వంపై ఉద్యమాలు పోరాటాలు చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



శ్రీమన్నారాయణ పురం సిపిఎం గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నిక..

శ్రీమన్నారాయణ పురం సిపిఎం గ్రామ శాఖ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాఖ సెక్రటరీగా తూడి భాస్కర్, శాఖ మహిళా కార్యదర్శిగా ఎడ్ల యాదలక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ శాఖ మహాసభలో సిపిఎం నాయకులు పార్టీ సభ్యులు, శ్రేణులు, కార్యకర్తలు తిప్పారపు రామచంద్రం, కుమ్మరి కుంట్ల దాసు, కో దాది రజిత, కాసం నిర్మల, ఉడుత అనిల్, గొల్లూరి చంద్రయ్య, ఎడ్ల చంద్రమౌళి, గొల్లూరి రాములు, కోదాది మల్లేష్, చాతర్ల రేణు బాబు, కొమురెల్లి, సాంబరాజు, చింత కిష్టయ్య, తిప్పారపు రాము తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరగాలి

అధికారులందరు సమన్వయము తో పని చేయాలి
ఎలాంటి ఇబ్బందులు, అవకతవకలు తలెత్తకూడదు
కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా లో ఖరీఫ్ పంట కి సంబంధించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరగాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ధాన్యం కొనుగోలు పైన వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులతో, మిల్లర్లతో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా రివ్యూ తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఈ ఖరీఫ్ కి గాను 65,989 ఎకరాల లో సన్న రకం, 1,37,406 ఎకరాలలో దొడ్డు రకం వరి ధాన్యం సాగు జరిగిందని తెలిపారు. మొత్తం 2,05,109 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకై వచ్చే అంచనా ఉన్నందున... ఇందుకు తగ్గట్టుగా అధికారులు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కోసం జిల్లా లో ఐకేపీ 94, %రాజూ% 84, ఇతర 2 మొత్తం 180 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. త్వరగా కేంద్రాలు అన్నీ ప్రారంభం కావాలన్నారు. అన్నీ కేంద్రాలలో టార్పాలిన్, గన్ని బాగ్స్, తేమ కొలిచే యంత్రాలు తదితర సామాగ్రి సరిపడు విధంగా పెట్టుకోవాలన్నారు. ఏ కేంద్రానికి ఎప్పుడు తమ ధాన్యం తీసుక రావాలో రైతులకు స్పష్టంగా తెలిసే విధంగా వ్యవసాయ అధికారులు టోకెన్స్ జారీ చేయాలన్నారు. అలాగే ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను క్షేత్ర స్థాయి వ్యవసాయ అధికారులు



రైతులకి తెలియజేయాలన్నారు. మార్కెట్ యార్డ్ లో కూడ ఎలాంటి సమస్య తలేత్తకుండా మార్కెటింగ్ అధికారులు తగు జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. ఎటువంటి అవకతవకలు జరగకుండా ప్రతీ కేంద్రం వద్ద డాక్యుమెంటేషన్ సరిగ్గా నిర్వహిస్తూ రికార్డ్ లను పక్కగా పెట్టుకోవాలన్నారు. వ్యవసాయ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు కో ఆర్డినేషన్ తో పని చేసి ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశం లో డిఆర్డిఓ పీడీ వసంత, జిల్లా సివిల్ సప్లై అధికారి సరస్వతి, జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

సీపీఐ(ఎం) పోరాటాలతోనే ప్రజాసమస్యలు పరిష్కారమతున్నాయని ఆపార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని రంగరాయిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ మహసభ శాఖ కార్యదర్శి మంద ఇలిషన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్య దర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కొడపాక యాకయ్య మాట్లాడుతూ ఈ దేశంలో ప్రజలందరికీ ఆర్థిక, సామాజిక సమానత్వం రావాలంటే పోరాటాలతోనే సాధ్యమని అన్నారు. ప్రపంచంలో సామ్రాజ్యవాద దోపిడీ మరింత పెరిగిందన్నారు. మన దేశాన్ని పరిపాలిస్తున్న మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అప్పనంగా ప్రజల సంపదను కట్టబెడుతుందని మండిపడ్డారు. దేశంలో ప్రభుత్వరంగ సంస్థలన్నీ నిర్వీర్యం చేసి, ప్రైవేటీకరణకు పాల్పడుతుందని అన్నారు. దేశంలో దళిత, గిరిజనులపై దాడులు, మహిళలపై హింసలు అధికంగా పెరిగాయన్నారు. కవులు, కళాకారుల పైన నిర్బంధాలు ప్రయోగిస్తుందన్నారు. దేశంలో కార్పొరేట్, బడాబాబుల అస్తులు పెరిగిపోతున్నాయని, పేదలు అలాగే పేదరికంలో మగ్గుతున్నారని అన్నారు. వీటి పరిష్కారానికి కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ప్రజలు చైతన్యమై పోరాటాలతో హక్కులు సాధించుకోవాలని, సమసమాజ స్థాపనకు తోడ్పడాలని కోరారు. మహాసభలో సీనియర్ పార్టీ సభ్యులు నెలమంచ వెంకట్ రెడ్డి ఎర్రజెండాను ఆవిష్కరించారు.

అనంతరం రంగరాయిగూడెం శాఖ కార్యదర్శిగా మునిగే నర్సింహులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా మంద ఇలిషన్, ములుకుంట్ల రాజు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు రడపాక యాదగిరి, మొలుగూరి రాములు, పింగిలి పెద్దిరెడ్డి, రడపాక కొమురయ్య, చాగంటి రాములు, రడపాక రాజు, బైరపాక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా డివిజన్ కేంద్రం లోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీఓ డీఎస్ వెంకన్న, మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి లింగయ్య బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిదని అన్నారు. బడుగు బలహీనర్గాలకు ఆయన అందించిన సేవలు చిరస్మణీయమని అన్నారు. రెవెన్యూ, పంచాయితీ కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఐటీఐతో ఉపాధి అవకాశాలు ఎక్కువ

రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ యస్.రాజా

నవతెలంగాణ-జనగామ

ఐటీఐ కోర్సులతో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ యస్.రాజా అన్నారు.శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని స్టేషన్‌ఘన్‌పూర్ మండలం శివునిపల్లి లోని శ్రీసాయి ఆదిత్య ఐటీఐ విద్యార్థుల స్నాతకోత్సవం సందర్భంగా ఐటీఐ ప్రిన్సిపాల్ పిల్లలమర్రి వెంకటేశం అధ్యక్షతన అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ యస్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఐటీఐ విద్యార్థులకు అనేక అవకాశాలు వున్నాయ, నైపుణ్యాల మీద వేతనము ఆధారపడి ఉంటుందన్నారు. ఐటీఐ ప్రిన్సిపాల్ పిల్లలమర్రి వెంకటేశం మాట్లా డుతూ శ్రీ సాయి తేజ, సాయి ఆదిత్య ఐటీఐల విద్యార్థులు మంచి శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు ఎక్కువ అందుకొంటున్నారన్నారు. విద్యార్థులకు స్నాతకోత్స వంలో భాగంగా ఐటీఐ కోర్సు పూర్తి అయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానము చేశారు. అనంతరం పలు కంపెనీల ప్రతినిధులు జాబ్ మేళాను నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో 25 విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ ఇవ్వనైనది. ఆయా ఐటిఐల ప్రిన్సిపాల్ లు కె.కవిత, పి.విజయలక్ష్మి, తేజస్విని, వెంకటేశ్వర్లు, సాయి వైష్ణవ్, ఐటీఐ సిబ్బంది దేవరాజు, కరుణాకర్, మీనా, అరుణ, ఉమేష్, విష్ణు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే సహకార సంస్థ లక్ష్యం..
మహాజన సభలో సొసైటీ చైర్మన్ చల్లా లింగారెడ్డి



నవతెలంగాణ-గూడూరు

రైతుల సంక్షేమమే సహకార సంస్థ లక్ష్యమని సొసైటీ చైర్మన్ చల్లా లింగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సొసైటీ కార్యాలయంలో మహాజనసభ నిర్వహించారు. ఈమహాజన సభకు హాజరైన చైర్మన్ లింగారెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీలోని రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. గూడూరు సొసైటీ పరిధిలో ఎస్‌సిఏ లోన్లు నాలుగు కోట్ల 59 లక్షల రుణాలు మాఫీ అయ్యాయని తెలిపారు. మరల వారికి రెండువేలు చేసి రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. సంఘంలోని 1286 మంది రైతులకు 8 కోట్ల 43 లక్షలు రుణాలు ఇచ్చామన్నారు సంఘంలో 34063 ఎరువులు బస్తాలు విక్రయించినట్లు వాటి విలువ రూ.96.31 లక్షలు ఉంటుందన్నారు. సంఘానికి సంబంధించిన పలు వివరాలను వెల్లడించారు సంఘ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. చెన్నారావుపేట సొసైటీ పరిధిలోని గుండెంగ, గాజులగట్టు, మదనాపురం గ్రామాల రైతులకు కూడా అర్హులైన వారందరికీ రుణాలు ఇస్తామన్నారు. ఇప్పటికే సొసైటీ పరిధిలో అర్హులైన రైతులందరికీ రుణాలు ఇస్తున్నామని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు సహకార సంఘ ఉద్యోగులు పాల్గొన్నారు.

పిట్టల దర్గయ్య మృతి ప్రజా పోరాటాలకు తీరని లోటు
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్
అంత్యక్రియలకు పెద్ద ఎత్తున కదిలిన గ్రామ ప్రజలు.



నవతెలంగాణ -కురవి

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, బలపాల గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల దర్గయ్య మృతి ప్రజా పోరాటాలకు తీరని లోటని, గ్రామ సర్పంచ్‌గా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారని, మంచి గుర్తింపు తెచ్చుకున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అనారోగ్యంతో మరణించిన పిట్టల దర్గయ్య పార్థివ దేహంపై ఎర్రజెండా కప్పారు. అనంతరం అంత్యక్రియల సందర్భంగా జరిగిన సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ కమ్యూనిస్టు కార్యకర్తగా గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీని అభివృద్ధి చేయడంలో దర్గయ్య కీలక పాత్ర పోషించారన్నారు. మచ్చలేని కమ్యూనిస్టుగా గుర్తింపు పొందారని వారి మరణం ప్రజా ఉద్యమాలకు, పేదలకు పిట్టల దర్గయ్యకు కూతురు, కుమారుడు ఉన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న, ఆకుల రాజు, సూర్ణపు సోమయ్య, గుణగంటి రాజన్న, అలువాల వీరయ్య, అశోక్, రామ్మూర్తి గుణగంటి మోహన్, మండల కార్యదర్శి మలేడి కోటయ్య, నల్లపు సుధాకర్, షేక్ మల్సూర్, మాలోతు కిషన్‌నాయక్, సైదులు, మనోహర్, మల్లయ్య, శ్రీనివాస్, కృష్ణయ్య, గ్రామ నాయకులు పిట్టల వెంకన్న మోహన్‌రావు, సీపీఐ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి వెంకటనారాయణ, బాదావత్ బిక్కు నాయక్, మాలోత్ లింగయ్య నాయక్, కుమ్మరి నాగేశ్వర్‌రావు, బత్తుల నాగన్న, టిఆర్ఎస్ నాయకులు లాలయ్య ముండ్ల రమేష్ నామ సైదులు, పాల వెంకన్నలు అంతిమయాత్రలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హైదరాబాద్ సభకు తరలిన తెలంగాణ ఉద్యమకారులు

నవతెలంగాణ-మహబూబాబాద్

హైదరాబాద్ లో జరుగుతున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సదస్సుకు మహబూబాబాద్ నుండి ఉద్యమకారులు తరలి వెళ్లారు. మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ధరంసోత్ నారాయణ్ సింగ్, జిల్లా అధ్యక్షులు బొగ్రోజు లింగన్న నాయకత్వంలో శుక్రవారం ఉద్యమకారులంతా హైదరాబాద్ తరలివెళ్లారు. తొలుత అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం జెండాఊపి బస్సు యాత్రను ప్రారంభించిన శంతన్ రామరాజు మాట్లాడారు. రాబోయే రోజులు ఉద్యమకారులకు స్వర్ణయుగమే అని ఆశాభావం వ్యక్తంచేశారు.

వీధి దీపాలు ఏర్పాటు చేయాలి
కమిషనర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ 15 వార్డు పరిధిలోని గిరిప్రసాద్‌నగర్ ఆర్‌టీసీకాలనీ, సుందరయ్య నగర్, బీఎస్ఆర్‌నగర్, డీఎస్ఆర్‌నగర్ కాలనీల్లో విధి దీపాలు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) 15వ వార్డు ఇన్‌ఛార్జ్ రావుల రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్ రవీందర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈకార్యక్రమంలో గిరిప్రసాద్ నగర్ శాఖ సభ్యులు బానోతు నిర్మల, అల్లి కృష్ణ కె.రవికుమార్, జె.సాయి, బి.నరేష్, ఎం.వీరేష్, భద్రశ్రీలు పాల్గొన్నారు.

టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక
మండల అధ్యక్షులుగా చిలుముల మహేష్ ఎన్నిక



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రంలోని అభ్యుదయ ఫంక్షన్ హాల్‌లో టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈసమా వేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా చిలుముల మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి పదవులకు ఎన్నికలు నిర్వహించారు. ఈఎన్నికలలో ఉపాధ్యక్షులుగా పింగిలి సంతోష్, కార్యదర్శిగా షేక్‌నాగుల్‌పాషా, కోశాధికారిగా నాగనబోయిన నరసయ్యలు ఎన్నికయ్యారు. అనంతరం నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నికైన చిలుముల మహేష్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈపదవీ తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు.

వీఆర్‌ఏల వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వాలి
తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-తొర్రూరు

61 ఏళ్ల పైబడిన వీఆర్‌ఏల వారసులకు త్వరితగతిన నియామకాలు చేయాలని కోరుతూ శుక్రవారం తొర్రూరు తహసిల్దార్ శ్రీనివాస్‌కు వీఆర్‌ఏల వారసులు వినతి పత్రం అందజేశారు. అనంతరం కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి వెంటనే వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సిహెచ్.కుమార్, ఇ.ప్రశాంత్, యాకన్న, మురళి, మాసమ్, మల్లయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్య బోధన పట్ల అప్రమత్తంగా ఉండాలి
మండల విద్యాశాఖ అధికారి అనితాదేవి

నవతెలంగాణ-మరిపెడ

మండల ప్రజాపరిషత్ రాంపురం పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి అనితాదేవి శుక్రవారం సందర్శించారు. విద్యార్థుల యొక్క ప్రోగ్రెస్, క్లాస్ రూమ్ టీచింగ్‌ను ఆమె పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా క్విజ్ ప్రాముఖ్యతను విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యాబోధన పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భిక్షం, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, ప్రసన్నవాణి, గుర్రం వెంకన్న, రవికుమార్,సిఆర్పి దోమల శ్రీను, బంధు పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంఈవోగా రాందాస్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండల విద్యాశాఖ అధికారిగా రాందాస్ నూతనంగా బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం విధులలో చేరిన నూతన ఎంఈఓ రాందాస్‌కు ఉపాధ్యాయ వివిధ సంఘాల నాయకులు ఎంఆర్‌సీ కార్యాలయానికి విరామం సమయంలో చేరుకొని శుక్రవారం ఘనంగా సత్కరించారు. మొదటగా నూతన ఎంఈఓగా రాందాస్ ఎంఆర్‌సీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఉపాధ్యాయులు బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల విద్యాభివృద్ధిపై దృష్టిలో ఉంచుకొని ప్రతి ఉపాధ్యాయుడు సహకరించాలన్నారు.

చెక్ డ్యాంపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేయడంలో నిర్లక్ష్యం వీడాలి: సీపీఐ



నవతెలంగాణ-గార్ల:

రాంపురం చెక్ డ్యాంపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వీడాలని సీపీఐ రాష్ట్ర సమితి నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. స్థానిక పాకాల చెక్ డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని సీపీఐ అధ్వర్యంలో శుక్రవారం వారం చెక్‌డ్యాం పై ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్‌డ్యాంపై నుండి వరదనీటి ప్రవాహంతో ఎన్నో ఏండ్లు గా ఈప్రాంత ప్రజలు రహదారి లేక ఇబ్బందులు పడుతున్న పాలకులకు పెడచెవిన పెట్టినట్లు ఉందని ఆవేదన వెలిబుచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబాటుకు గురయ్యామని తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే స్వ రాష్ట్ర పాలకులు సైతం ఇదే నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు స్పందించి నిధుల మంజూరుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు జె.వెంకన్న, జనార్ధన్, కార్యకర్తలు ఉన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా లక్ష్మణ్ బాపూజీ



కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్..

నవతెలంగాణ-మహబూబాబాద్

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు, బలహీన వర్గాల స్ఫూర్తిప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని ఐడీవోసీని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజి జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీజీ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ గర్వించ దగ్గ గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, తెలంగాణ మహోద్యమంలో విరోచితంగా కృషిచేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించ చుకోవడం గొప్ప విషయమన్నారు. ఈకార్యక్రమంలో రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, బీసీ సంక్షేమ అధికారి నరసింహ స్వామి, బీసీ సంఘ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్:

స్వాతంత్ర సమరయోధుడు, తొలి, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని, దేశసేవకు అంకితమైన వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్య క్రమంలో ఏఆర్ డీఎస్పీ విజయ్‌ప్రతాప్, సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు అనిల్, నాగేశ్వర్‌రావు, ఎస్‌బీ ఇన్స్‌పెక్టర్ చంద్రమౌళి, ఐటీ సెల్ ఇన్స్‌పెక్టర్ నరేందర్, డీసీఆర్‌బీ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



తొర్రూరు:

పద్మశాలి ముద్దుబిడ్డ, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాట స్ఫూర్తి మరువలేనిదని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో మండల పద్మశాలి సంఘం, బాపూజీ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక విశ్రాంతి భవనం ఎదురుగా ఉన్న బాపూజీ విగ్రహానికి ఝాన్సీరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రాంచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, విగ్రహ కమిటీ కన్వీనర్ గడ్డం ఈశ్వర్, మండల అధ్యక్షులు కోట వెంకటేశ్వర్లు, పోపా జిల్లా అధ్యక్షులు బుదారపు శ్రీనివాస్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల ఉద్యమాలను చవిచూసిన మహనీయుడని, తెలంగాణ విమోచన కోసం నిజాం నిరంకుశ తత్వానికి వ్యతిరేకంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని పోరాడిన మహనీయుడని, బహుజనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము, నర్కుటి గజానంద్, ఎన్నమనేని శ్రీనివాస్, కర్నె నాగరాజు, నాయకులు ధరావత్ జైసింగ్, దళితరత్న గుండాల నర్సయ్య, పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి కందగట్ల సోమశేఖర్, జిల్లా నాయకులు కూరపాటి సోమయ్య, చిట్యాల శంకర్, కూరపాటి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి కస్తూరి పులేందర్, పట్టణ పద్మశాలి నాయకులు రేగొండ వెంకటేశ్వర్లు, వనం మోహన్, వెలిగేటి నాగేందర్, పోపా మండల నాయకులు కొండ్లె యాకన్న, తుమ్మ నాగేశ్వర్, జంజిరాల రవీందర్, యవజన సంఘం నాయకులు కూరపాటి జగన్, కొండ్లె ఉమేష్, మార్గం హరిప్రసాద్, ఎన్నం వెంకట్, కొండ్లె పూర్ణచందర్, మోతె విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సీపీఐ(ఎం)



సమస్య ఎక్కడ ఉంటే అక్కడ ఎర్రజెండా ఉంటుంది

సీపీఐ(ఎం)జిల్లా కార్యవర్గ సభ్యులు రాజన్న

నవతెలంగాణ-బయ్యారం:

సమస్య ఎక్కడ ఉంటే అక్కడ ఎర్రజెండా సీపీఐ(ఎం) పార్టీ ఉంటుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు మండా రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధులు అన్నారు. మండల కేంద్రంలోని బయ్యారంలో శాఖ 1, 2ల సమావేశాలు యాకూబ్, వెంకన్నల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల పక్షాన, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సీపీఐ(ఎం) అని అన్నారు. సమస్య ఎక్కడ ఉంటే అక్కడ ఎర్రజెండా ఉంటుందని తెలిపారు. ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసి, అనేక వాగ్దానాలతో అధికా రంలోకి వచ్చిన మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభు త్వం పేదలకు చేసింది ఏమీ లేదన్నారు. మరోవైపు ప్రజా సమస్యలను పక్కనపెట్టి, దేశంలో మతో న్మాదాన్ని పెంచి పోషించేందుకు అనేక చర్యలు చేపడుతుందని వారు విమర్శించారు. బిఆర్ఎస్‌ను కాదని ప్రజలు కాంగ్రెస్ మాటలు నమ్మి గెలిపిస్తే సంవత్సరం కావొస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. రైతు రుణమాఫీ అమలు అగమ్య గోచరంగా ఉందని, రైతు భరోసా జాడ లేదని విమర్శించారు. దేశంలో పెరుగుతున్న మతోన్మాదాన్ని నివారించాలన్నా, సమస్యలు పరిష్కారం కావాలన్నా అది ఒక్క సీపీఐ(ఎం) పార్టీ వల్లనే సాధ్యమన్నారు. ప్రతి కార్యకర్త సమస్యల పోరాటాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. బయ్యారం శాఖ 1, 2 లకు వల్లాల వెంకన్న, ఎస్‌కే.యాకూబ్ నూతన శాఖ కార్యదర్శులుగా ఎన్నిక కావడం జరిగింది. ఈకార్యక్రమంలో వీరన్న, వెంకన్న, శ్రీను, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



మంత్రాల నెపంతో వృద్ధుడి దారుణ హత్య
నిందితుడు అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

నవతెలంగాణ-ఇనుగుర్తి

టెక్నాలజీ పరంగా అంతరిక్షంలో అడుగులు వేస్తున్న ఈకాలంలో మూఢనమ్మకాలు మంత్రాల నేపథ్యంలో మండలంలోని చిన్న ముప్పారం గ్రామంలో మల్లం యాకయ్య అనే వృద్ధుడిని దారుణంగా హత్య చేసిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందిన మల్లం యాకయ్య (60)అనే వృద్ధుడు మంత్రాలు చేస్తున్నాడంటూ గ్రామంలో ప్రచారం జరిగింది. కాగా యాకయ్య బంధువు, అదే గ్రామానికి చెందిన మల్లం రాజు కుటుంబంలో మంచి కాకపోవడంతో యాకయ్యపై అనుమానం పెంచుకున్నాడు. ఈనేపథ్యంలో యాకయ్యపై పగ పెంచుకున్నాడు. ఇదిలా ఉంటే శుక్రవారం ఉదయం యాకయ్య కాలకృత్యాలు తీర్చుకునేందుకు రోడ్డు మీదుగా వెళుతుండగా ముత్యాలమ్మ గుడి వద్ద వెనుక నుంచి వచ్చి రాజు మంచం కోడ్‌తో యాకయ్య తలపై బలంగా కొట్టాడు, దీంతో తలకు గాయం కావడంతో యాకయ్య అక్కడే కుప్పకూలాడు. తీవ్ర రక్త స్రావం జరగడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. మంత్రాల నెపంతో హత్యకు పాల్పడటంతో గ్రామస్తులు రాజుకు దేహశుద్ధి చేశారు. తాళ్లతో అతడిని కట్టేసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో తొర్రూర్ సీఐ జగదీష్, నెల్లికుదురు ఎస్సై రమేష్‌బాబులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. యాకయ్య కుమారుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజు అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

భారీగా గంజాయి పట్టివేత
రూ:31,75,000/-విలువగల ఎండు గంజాయి, కారు స్వాధీనం
విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలంలోని గాలివారిగూడెం వద్ద 127 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు నిందితుడిని, కారును స్వాధీన పరుచుకొని రిమాండ్‌కు తరలించినట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ తెలిపారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా కేసు వివరాలను వెల్లడించారు. ఎస్పీ రామ్‌నాధ్‌కేకన్ మాట్లాడుతూ విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం సుమారు 2 గంటల సమయంలో గాలివారిగూడెం స్టేజ్ ఏఎస్ఆర్ గార్డెన్ సమీపంలోని వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితుడిని, కారును పట్టుకుని అతని వద్ద నుంచి 61 ప్యాకెట్లు 127 కిలోల ఎండు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సుమారు దాని విలువ రూ:31,75,000(25000కిలో) ఉంటుందన్నారు. నిందితుడు సోడి నాగేశ్వర రావు తండ్రి హెమేశ్వర్, కోయ, రెవెన్యూ డిపార్టుమెంట్ ఉద్యోగి ఆసీర్ గూడెం, కుంటా మండలం, సుకుమా జిల్లా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు తెలిపారు. . జిల్లాలోని యువత ఎలాంటి చెడు అలవాట్లకు పాల్పడవద్దని కోరారు. అక్రమ వ్యాపారాలలో ఇరుక్కొని విలువైన జీవితాలను వృధా చేసుకోకూడదన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఎలాంటి అక్రమ వ్యాపారాలు చేసినా పోలీస్ శాఖకు సమాచారం అందించాలన్నారు. అనంతరం గంజాయిని పట్టుకోవడంలో చాకచక్యంగా విధులు నిర్వహించిన అధికారులు సిబ్బందికి రివార్డ్స్‌ను ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అందజేశారు. ఈసమావేశంలో మరిపెడ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజ్ కుమార్ గౌడ్, ఎస్సైలు బొలగాని సతీష్ గౌడ్, గంద్ర సంతోష్, ట్రైనింగ్ ఎస్సై టి.అశోక్, సిబ్బంది ఉన్నారు.

ఎంఈవోగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-పెద్దవంగర:

మండల విద్యాశాఖ అధికారిగా బుధారపు శ్రీనివాస్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీక రించారు. మండల విద్యా వనరుల కేంద్రంలో పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎం ఈవోను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంఈవోను కలిసిన వారిలో ప్రధానోపాధ్యాయులు కళాధర్, శేషావల్లి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు రమేష్, సతీష్, ఐలయ్య, సురేష్, వెంకన్న, మధుసూదన్, కరుణాకర్, దేవాదాస్, సీఆర్పీలు సంతోష్, నిరంజన్, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

జమిలి ఎన్నికలు దేశానికి ప్రమాదం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య



నవతెలంగాణ-మహబూబాబాద్

దేశంలో మోడీ ప్రభుత్వం తెచ్చిన జెమిలి ఎన్నికలు దేశానికి తీవ్రంగా హాని చేస్తాయని ఈ ఎన్నికల ద్వారా బిజెపి మళ్ళీ ఎన్నికల్లో అధికారంలోకి రావాలనే మార్గంలో ప్రయత్నం చేస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య విమర్శించారు. శుక్రవారం మహబూ బాబాద్ టౌన్ హన్మంతరావునగర్‌లో గుగులోత్ భద్రమ్మ తవటం రాములు అధ్యక్షతన మూడవశాఖ మహాసభలో ముఖ్యఅతిధిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య ప్రసంగించారు. దేశంలో మోడీ ప్రభుత్వం తెచ్చిన జమిలి ఎన్నికలు దేశానికి తీవ్రంగా హానిక రమన్నారు. బీజేపీ పైన ప్రజలకు వస్తున్న వ్యతిరేక పవనాలు చూసి అడ్డదారి లోనైనా అధికారం లోకి రావాలని ఈఎన్నిక ద్వారా ఈవీఎంలద్వారా దొంగ ఓట్లు వేసుకొని బీజేపీ అధికారంలోకి రావాలని చూస్తుందన్నారు. అధికారంలో ఏపార్టీ ఉన్నా ప్రజల పక్షాన పోరాడేది సీపీఐ(ఎం)ఒక్కటేనన్నారు. కమ్యూనిస్ట్‌లపని అయిపోయిందని గతంలో అనేక మంది విర్రవీగిన వారు అడ్రస్ లేకుండా పోయారు కాని సీపీఐ(ఎం)పార్టీ మాత్రం నేటికీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం)టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు అల్లి శ్రీనివాస్‌రెడ్డి, నిర్మాణ బాధ్యులు చిపిరి యాకయ్య నాగన్న, వీరనేని సుధాకర్, శాంగట్టి భాగ్యమ్మ, తవ టం రాములు, వేదిక పై ఉన్నారు. నూతన శాఖ కార్యదర్శులుగా మాదాసు రాజు, శాగంటి భాగ్యమ్మ జక్కుల స్వరూపతో పాటు సహాయ కార్యదర్శులుగా అంబాల రేణుక, బతుల సుమలతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఇచ్చిన హామీలు విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గునిగంటి రాజన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నికలలో ఇచ్చిన హామీలు విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం హైడ్రామాలు చేస్తు ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న విమర్శించారు. శుక్రవారం మహబూబాబాద్ మండలం జంగిలిగొండ గ్రామ 4వ సీపీఐ(ఎం) పార్టీ మహాసభ గోల్కొండ మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈమహాసభకు ముఖ్యఅతిథిగా గునిగంటి రాజన్న పాల్గొని ప్రసంగిస్తూ వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే పని జరుగుతుందన్నారు. ప్రభుత్వ వ్యవసాయ రాయితీలు రైతులకు అందకుండా భూయజమానులకు దక్కుతుందన్నారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కుర్ర మహేష్ మాట్లాడుతూ గ్రామీణ పేదలను సంఘటితం చేసే పోరాటలు చేయాలన్నారు. పార్టీ కర్తవ్యాలలో కార్యకర్తలు స్వార్థ దృష్టితో కాకుండా నిస్వార్థంగా పని చేయాలన్నారు. పార్టీ మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మాటాడుతూ పార్టీ సమిష్టి నిర్ణయాలతో ముందుకు పోతుందని ప్రజా సమస్యలను గుర్తించి ప్రభుత్వాలపై ఉద్యమించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో



గోల్కొండ సుభద్ర, పులి వెంకటేశ్వర్లు, ఓర్స్ కుమార్, పంజాల జయమ్మ, భిక్షమ్మా పులి రాజేష్ పూలమ్మ, వెంకటమ్మ చుక్క లింగయ్య, గుట్టయ్య ఉప్పుల మల్లయ్య, పెరుమాండ్ల శ్రీను, కొయ్యల మధు, జిల్లెల్ల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా కమ్యూనిస్టులు ఉద్యమించాలి
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్



నవతెలంగాణ-చిన్నగూడూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై కమ్యూనిస్టులు ఉద్యమించాలని సీపీఐ(ఎం) మానుకోట జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం చిన్న గూడూరు మండలంలోని గుండం రాజుపల్లి గ్రామంలో శాఖ మహాసభ జక్కుల లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) మానుకోట జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ హాజరై ముందుగా పార్టీ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జన్‌ధన్ పేరిట ప్రతి వ్యక్తికి రూ.15 లక్షల ఖాతాలో జమ చేస్తామని చెప్పి మోసపూరిత వాగ్దానం చేసిందని దుయ్యబట్టారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో బిజెపి, కాంగ్రెస్ పాలన రాక్షస రాజ్యమేలుతున్నాయని మండిపడ్డారు. ప్రజల పక్షాన కమ్యూనిస్టు పార్టీ సీపీఐ(ఎం) తరపున నిరంతర పోరాటాలు ఉంటాయని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు గునిగంటి మోహన్, శాఖ కార్యదర్శి కందుకూరు సుధాకర్, చెక్కల లింగయ్య, బొల్లు వీరన్న, తిరుపతయ్య, మల్లయ్య, వెంకటయ్య, వెంకన్న, రాములు, వీరన్న బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-గార్ల:

భారత దేశ స్వాతంత్ర సమరయోధులుగా చరిత్రలో నిలిచిపోయిన వీరుడు, రెపరెపలాడే విప్లవ పతాక షాహీద్ భగత్ సింగ్ అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. సర్దార్ భగత్ సింగ్ 117 వ జయంతి వేడుకలను సీపీఐ(ఎం) అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్ స్టేషను ప్రాంగణంలో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు అంబటి వీరస్వామి, అలవాల రామకృష్ణ, ఎస్.నాగరాజు, టి.నాగేశ్వరరావు, ప్రవీణ్, కోటయ్య, సాయి, నవీన్, రాము, శ్రీను, రాజేష్, అంజయ్య ప్రసాద్ తదితరులు ఉన్నారు.

పాఠశాల స్థాయి క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-గార్ల:

జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆదేశాల మేరకు మండల స్థాయిలో 6-10 వ తరగతి చదవే విద్యార్థులకు ఆటల పోటీలను శుక్రవారం స్థానిక జడ్పీఎస్ఎస్ హైస్కూల్ ఆవరణంలో మండల విద్యాశాఖ అధికారి వీరభద్రం క్రీడలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీ, వాలీబాల్, కోకో ఆటలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్థాయిలో జరిగే ఆటల పోటీలకు తీసుకువెళ్ళడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కందునూరి శ్రీనివాస్, గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పిఈటిలు ఉన్నారు.

విద్యార్థుల్లో సజనాత్మకతను పెంపొందించాలి

జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సజన్ తేజ

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వ పాఠశాలలో విద్యానిభ్యసించే విద్యార్థుల యొక్క సజనాత్మకతను ఉపా ధ్యాయులు పెంపొందింప జే యాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తీర్చి దిద్దాలని జిల్లా అకాడమిక్ మానే టరింగ్ అధికారి సజన్ తేజ అన్నారు. వర్ధన్న పేట మండలంలోని గుబ్బెటి తండా, డిసితండా, నీలగిరి స్వామి తండా పాఠశాలలను ఆయన మండల ఎడ్యుకేషన్ అధికారి మామునూరు శ్రీధర్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. అనంతరం జిల్లా అకాడమిక్ అధికారి సజన్ తేజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించే విధంగా రూపొందించిన ప్రభుత్వ ఆదేశాలను ఉపాధ్యాయులు పాటిస్తూ విద్య బోధన చేయాలన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని ప్రత్యేకంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సి ఆర్ పి తదితరులు పాల్గొన్నారు.



నల్లబెల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ తనిఖీ

ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని సూచన

నవతెలంగాణ-నల్లబెల్లి

పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఏసీపీ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. ప్రతిరోజు స్టేషన్లో పెరేడ్ నిర్వహించాలని సిబ్బందికి సూచించారు కార్యక్రమంలో రూరల్ సీఐ సాయిరమణ, స్థానిక ఎస్సై ప్రశాంత్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్సార్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా స్టాలిన్

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎస్సార్‌నగర్ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మచ్చర్ల స్టాలిన్ ఎన్నికయ్యారు. శుక్రవారం 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్‌ల ఆధ్వర్యంలో ఎస్సార్‌నగర్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎస్సార్‌నగర్ నూతన కమిటీ అధ్యక్షుడిగా మచ్చర్ల స్టాలిన్, గౌరవ అధ్యక్షుడిగా అమర్ రాజు కుమారస్వామి, కార్యనిర్వహక అధ్యక్షుడిగా గూడూరు క్రిష్ణ, యూత్ అధ్యక్షుడిగా తాళ్లపెల్లి రాకేష్, కోశాధికారిగా పల్లకొండ చందు, మహేష్, రాకేష్ సింగ్, రమేష్, ముక్తార్, ఉపేందర్ ఎన్నికయ్యారు.



వ్యవసాయ క్షేత్రాలను సందర్శన

రైతులకు వ్యవసాయ అధికారి ఉషాదయాల్ సూచనలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని ఆసరవెల్లి గ్రామంలో శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్ వ్యవసాయ పంట క్షేత్రాలను సందర్శించి రైతులకు తగు సూచనలు చేశారు. వానాకాలం పంటలలో ప్రస్తుత వాతావరణ పరిస్థి తులలో ఆశించే చీడపీడల నివారణ గురించి తెలిపారు. అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్న వరి, పత్తి పంట క్షేత్రా లలోని రైతులను కలిసి పంటచేలు తిరుగుతూ చీడలకు ఏ మందులు పిచికారి చేయాలని, వాతావరణ అనుకూల పరిస్థితులు ఎలా కనిపించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మహేందర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



ఎంఈఓకు పీఆర్‌టీయూ సన్మానం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల నూతన విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన సరళను పిఆర్‌టియు టిఎస్ మండల శాఖ అధ్యక్షులు పూజారి సురేందర్, ప్రధాన కార్యదర్శి బానోత్ వెంకన్నల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండలంలోని జల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో శుక్రవారం పీజీహెచ్‌ఎంగా బాధ్యతలతో పాటు మండల నోడల్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల నమోదుకు, మూసి వేయబడిన పాఠశాలలను ఓపెన్ చేయించుటకు తన వంతుగా ఉపాధ్యాయుల సహకారంతో కషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అసోసియేట్ అధ్యక్షులు అజ్మీర స్వామి గారు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యక్షులు విజేందర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రావు, పాపమ్మ, జయ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నాగరాజుపై నిందలు వేయడం సిగ్గుచేటు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై ఎమ్మార్పీఎస్ నాయకులు నిందలు వేయడం సిగ్గుచేటు అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మన్నె బాబూరావు అన్నారు. వర్ధన్నపేట పట్టణంలో శు క్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మొన్న హైదరా బాద్‌లోని మాల ఉద్యో గస్తుల ఆత్మీయ సమ్మే ళనంలో మాట్లాడిన మాట లను వక్రీకరించి మాట్లా డడం సిగ్గుచేటని అన్నారు. మాదిగ కులం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేదని, మాల కులస్తులు మాత్రమే వేశారని అన్నట్లు వక్రీకరించి ఎమ్మెల్యే నాగరాజును రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం సరికాదన్నారు. మాల కులస్తులు 6000 మంది ఉంటే 60000వేల మంది మాదిగలు ఉంటే గతంలో మంద కష్ణ మాదిగ మధిర, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో ఎందుకు గెలువలేదని ఎద్దేవా చేశారు.ఎమ్మార్పీఎస్ నాయకుల దష్టిలో ఎమ్మెల్యే నాగరాజు కేవలం మాల కులస్తుల కోసం మాత్రమే పని చేస్తున్నట్లు మాలలకే ఏజెంట్ అన్నట్లు మాట్లాడడం హాస్యాస్పదం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ దళిత విభాగం జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు మల్లెపాక సమ్మయ్య,ఐత ప్రవీణ్,చీటూరి రాజు,రవి,కౌన్సిలర్ రవీందర్,కొండేటి మధు,చంద్రమౌళి పాల్గొన్నారు.



గన్నీ సంచులకు డబ్బులు ఇప్పించాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్

నవతెలంగాణ కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో రైతుల గన్నీ సంచులకు రూ.50చొప్పున ఖరీదుదారులు చెల్లించేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ కోరారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ప్రతినిధులు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి పోలెపాక నిర్మలను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు తమ పంట ఉత్పత్తులు పత్తి,మిర్చి అమ్ముకునేందుకు గన్నీ బ్యాగులను ఒక్కోదానికి రూ.80పెట్టి కొనుగోలు చేస్తున్నారని, గన్నీ బ్యాగుల్లో తీసుకువచ్చే పత్తి, మిర్చి పంటలను కొనుగోలు చేసిన వ్యాపారులు ఖాళీ సంచులకు వాస్తవానికి రూ.50 చెల్లించాలని కానీ వ్యాపారులు మాత్రం రూ.30 మాత్రమే చెల్లిస్తున్నారని ఆరోపించారు. మార్కెట్ బైలా ప్రకారం రెండేండ్లకోసారి పెరిగిన ధరలకు అనుగుణంగా గన్నీ బ్యాగుల రేట్లు పెంచాలన్నారు ఇప్పటికైనా మార్కెట్ అధికారులు జోక్యం చేసుకొని రైతులకు న్యాయం జరిగేలా ఒక్కో గన్నీ బ్యాగుకు రూ.50 చెల్లించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య ఉపాధ్యక్షుడు ఊరటి అంశాల్ రెడ్డి, కోశాధికారి సిరుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల సంక్షేమం కోసం కృషి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా

జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్

వయోవృద్ధుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా అన్నారు.అంతర్జాతీయ వయోవృద్ధుల దినో త్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా శుక్రవారం వరంగల్ చౌరస్తా నుండి పోచమ్మ మైదాన్ కూడలి వరకు నిర్వహించతలపెట్టిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి సం క్షేమం కోసం సంబంధిత విభాగాల అధికారులు కృషి చేయాలన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లి దండ్రుల పూర్తి బాధ్యత వారి పిల్లలదే అని వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక చొరవ చూపాలని, నిర్లక్షం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన, అరుణా దేవి, హేమలత పాల్గొన్నారు.



కేసుల్లో నేర దర్యాప్తు నిష్పక్షపాతంగా నిర్వహించాలి

ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి

డయల్ 100కాల్స్‌కు సత్వరమే స్పందించాలి

విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు

పస్రా పోలీసుస్టేషన్‌లో ఎస్పీ శబరీష్ తనిఖీ

నవతెలంగాణ-ములుగు

ఎఫ్ఐఆర్‌ల నమోదు, కేసులలో నేర దర్యాప్తు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శు క్రవారం పస్రా పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి కేసుల నమోదు, వాటి స్థితిగతులను తెలుసుకుని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్టేషన్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్, ఆయుధ సామగ్రిని తనిఖీ చేసి సిబ్బంది కవాతు నైపుణ్యాన్ని పరిశీ లించారు.అనంతరం ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రసీదు అందించాలని, ఎఫ్ఐఆర్ నమోదు, కేసుల దర్యాప్తు నిష్పక్షపాతంగా నమోదు చేయాలని, రిసెప్షన్ డ్యూటీస్‌లో ఫిర్యాదుదారుని పట్ల మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వస్తే న్యాయం చేకూరుతుందనే నమ్మకం కలిగేలా నిష్పాక్షపాతంగా పని చేయాలని, నేర పరిశోధనలో దర్యాప్తు అధికారి సాక్షాధారాలను సేకరించడంలో నైపుణ్యంగా వ్యవహరించాలన్నారు. గ్రామ పోలీసు అధికారి గ్రామంలోని ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పట కప్పుడు స్టేషన్ హౌస్ అధికారికి తెలియ జేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనం తరం పోలీస్‌స్టేషన్ ఆవరణలోని నమోదు కాబడని లేదా వదిలి వేయబడిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు ఓఎస్డి మహేష్‌బి గితే, ములుగు డీఎస్పీ రవీందర్, సీఐ పస్రా రవీందర్, ఎస్సై కమలాకర్, ప్రొబేషనరీ ఎస్ఐ బుట్టి చంద్రశేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ బీమాతో కార్యకర్తలకు ధీమా

బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి

నవతెలంగాణ-మంగపేట

బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్త ఆ పార్టీ ఇచ్చే బీమాతో ధీమాగా ఉండ వచ్చని ఆ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం మండలానికి వచ్చిన నాగజ్యోతి ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కుడు ముల లక్ష్మీనారాయణతో కలిసి మండలంలో పర్య టించారు. ఈ సందర్భంగా ఇటీవల రోడ్డు ప్రమా దంలో మృతి చెందిన మండలంలోని చుంచుపల్లి గ్రామానికి చెందిన కార్యకర్త బోడ శ్రీనివాస్ కుటుంబానికి, కమలాపురం గ్రామానికి చెందిన మరో కార్యకర్త బందెల సాంబయ్య కుటుంబానికి రెండు లక్షల రూపాయల బీమా చెక్కును అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యం కల్పించి వారి కుటుంబాలకు భరోసానిస్తున్నదని పేర్కొన్నారు. పార్టీ నిధుల నుంచి ప్రీమియం చెల్లించి కార్యకర్తలకు బీమా చేస్తుందని తెలిపింది. దురదష్టవశాత్తూ ఎవ్వరైనా చనిపోతే అతడి కుటుంబానికి రూ.2లక్షల చొప్పున బీమా పరిహారం అందించి ఆదుకుని కార్యకర్తలకి గులాబీ పార్టీ బాసటగా నిలుస్తుందన్నారు. కార్యకర్తల క్షేమాన్ని ఆలోచించి కేసీఆర్ ఆది నుంచి పటిష్ఠ కార్యాచరణను అమలు చేస్తూ వస్తున్నారని, ఇందులో భాగంగా పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పించి ఆపదలో అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఆకినేపల్లి మల్లారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్య కర్త పోలె రాజు గుండెకు సంబంధించిన ఆపరేషన్ జరగగా వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. నర్సింహాసాగర్ గ్రామానికి చెందిన పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ తల్లి కాడబోయిన ఐలమ్మ మూడు రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నాగాజ్యోతి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తోట రమేష్, ఏటూరు నాగారం మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య జిల్లా సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా నాయకులు జగదీష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



అసంబద్ధ టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులు ఉపసంహరించాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్

నవతెలంగాణ - పర్వతగిరి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువగా ఉన్న చోట టీచర్లు తక్కువగా, టీచర్లు ఎక్కువగా ఉన్న చోట పిల్లలు తక్కువగా ఉన్నారని దీనిని సర్దుబాటు చేయాలనే పేరుతో విద్యాశాఖ జిల్లా కలె క్టర్లకు ఇచ్చిన ఆదేశాలు అసంబద్ధంగా ఉన్నాయని, ఉన్న విద్యార్థులు కూడా వెళ్లిపోయేలా చేసి బడుల మూసివేతకు దోహదం చేసేలా ఉన్న ఆ ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ డిమాండ్ చేశారు. పర్వతగిరి మండలం లో శుక్రవారం లో జెడ్పీ ఎస్ ఎస్ గుంటూరు పల్లి,యు పి ఎస్ సోమారం,దౌలత్ నగర్, కల్లెడ,పెద్ద తండ,అన్నారం షరీఫ్,చింత నెక్కొండ, ఏనుగల్లు మొదలగు వివిధ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలల్లో 11 మంది పిల్లలున్న చోట ఇద్దరు ఉపాధ్యా యులు, 60 మంది ఉన్న చోట కూడా ఇద్దరే ఉపాధ్యాయులను ఉంచాలని ఆదేశించడం ఎంత అసంబద్ధంగా ఉందో విద్యా శాఖ అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉమ్మడి ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా నాయకులు, పి సురేష్‌బాబు, మండల కన్వీనర్ పిండి మల్లికార్జున్, మండల నాయకులు దొరం రమేష్, రాజు పాల్గొన్నారు.



వడ్డెర కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల ప్రారంభం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మంత్రి సీతక్క హామీ ఇచ్చిన ప్రకారంగా మండ లంలోని చల్వాయి గ్రామంలో వడ్డెర కమ్యూనిటీ భవన నిర్మాణ పనులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట కష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటకష్ణ మాట్లా డుతూ ఎన్నికల ముందు చల్వాయి గ్రామం లోని వడ్డెర కుల సంఘానికి కమ్యూనిటీ భవనం నిర్మిస్తానని ఇచ్చిన మాట ప్రకారం మంత్రి సీతక్క వడ్డెర కుల సంఘ భవనాన్ని మంజూరు చేశారని, భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారని అన్నారు. సీతక్క నేడు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా వెంటనే భవన నిర్మాణానికి పూజ కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా వడ్డెరలు సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, మాజీ ఎంపీటీసీ చాపల ఉమాదేవి-నరేందర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షులు వేల్పుగొండ ప్రకాష్, వడ్డెర కుల సంఘ సభ్యులు పిట్టల సమ్మయ్య ఎల్లయ్య, శివరాత్రి బిక్షపతి, వెంకటేష్ పాల్గొన్నారు.



కామన్ జాయినింగ్ విధానం ఉత్తర్వులు విడుదల చేయాలి

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు హాట్కర్ సమ్మయ్య

నవతెలంగాణ-ములుగు

లెఫ్ట్ ఓవర్ ప్రమోషన్ పొందిన ఉపాధ్యా యులకు కూడా కామన్ జాయినింగ్ ఈ ఏడాది జూన్ 19ని పరిగణించాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్య క్షులు హాట్కర్ సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగులో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు వైనాలస్వామి అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హాట్కర్ సమ్మయ్య మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల ప్రమోషన్ విధానంలో మ్యానువల్ కౌన్సిలింగ్ విధానంలో కాకుండా వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ప్రమోషన్ ప్రమోషన్ ఇవ్వడం వల్ల ఒకే ఉపాధ్యాయుడికి రెండు, మూడు సబ్జెక్టులో ప్రమోషన్ వచ్చిందని, దీనివల్ల ప్రతి ఉపాధ్యాయుడు కేవలం ఒకే సబ్జెక్టుకులో జాయిన్ అయినట్టు తెలిపారు. ఈ పరిమాణం వల్ల మొదటి విడతలో ప్రమోషన్ పొందిన జూనియర్ ఉపాధ్యాయుల కంటే లెఫ్ట్ ఓవర్ ప్రమోషన్ పొందిన సీనియర్ ఉపాధ్యా యులు వారి కంటే జూనియర్ అయ్యే అవకాశం ఉందన్నారు. సాఫ్ట్వేర్ ఉపయోగించడం వలన ఉపాధ్యా యులకు కొందరికి తీరని అన్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాల ఉప్పసామి, ఎస్ రవీందర్, రఘురాం, సమ్ములు, బి.రమేష్, బి.బద్రు, మంకిడి శ్రీనివాస్, బి గోపి, కేదారి తదితరులు పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గం గోపాల స్వామి సమీపంలో ఉన్న కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం కు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలాగం సత్యనారాయణ లీలావతి ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నవీన్ రాజ్, రాష్ట్ర కార్యదర్శిలు మొహమ్మద్ అయూబ్, మీసాల ప్రకాష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ పనులు తెలంగాణ ప్రజలకు మార్గదర్శ కాలు అని చెప్పి కొనియాడారు. తెలంగాణ అభ్యున్నతి కోసం అనగారిన వర్గాల అభివద్ధికై పోరాడారు. వారి అడుగుజాడలలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నడవా లని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో తోట రాజు కుమార్, మహబూబ్, ప్రవీణ్, తోట హరీష్, కూచన రవీందర్, యాకూబ్ పాషా, ఆజం, సతీష్ పాల్గొన్నారు.

సంగెం : కొండా లక్ష్మన్ బాపూజీ 109వ జయంతిని మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల నరహరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాలు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి, మాజీ ఎంపీటీసీ మల్లయ్య కోడూరి సదయ్య, శరత్, పద్మశాలి కమిటీ ఇప్పకాయల రమేష్, విజయ్, మనోహర్, కందగట్ల వెంకటేశ్వర్లు, సంపత్, బిట్ల రామకష్ణ, వేణు, తిరుపతి, చిందం విరస్వామి, పేరాల లక్ష్మినర్సయ్య కొంతం వేణు, బూర ప్రకాష్, బాల్నే శేఖరయ్య, సదానందం, మడత సుధాకర్, శ్రీరాముల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.


కాశిబుగ్గ : కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలనుకాశిబుగ్గ ఓసిటి జంక్షన్‌లో బాపూజీ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకేన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయ ఉద్యమంలో, తెలంగాణ తొలి మలిదశ ఉద్యమాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్యమైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో బ్రిటిష్ రెసిడెన్సి పై జెండా ఎగర వేసిన ధైర్యశాలి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవిని తణప్రాయంగా త్యాగం చేశారని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కొనతం క్రిష్ణ, పెరమండ్ల లక్ష్మణ్, గంగుల దయాకర్, సుంకనపల్లి శ్రీనివాస్, బైరి మురళీకష్ణ, సుధాకర్, ఎల్లయ్య రవి, ప్రభాకర్, సారంగపాణి పాల్గొన్నారు.



మెన్స్‌వేర్ బట్టల షాపు ప్రారంభం

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రానికి చెందిన బన్నీ, సన్నీ, సంతోష్, ప్రవీణ్ నలుగురు స్నేహితులు కలిసి డైమండ్ జోన్ మెన్స్‌వేర్ నూతన బట్టల దుకాణాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం ఈ దుకాణాన్ని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ రవిచందర్‌రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రవి చందర్ మాట్లాడుతూ ఈ రోజుల్లో యువకులు చెడు అలవాట్లకు బానిసలై వారి జీవితాలను నాశనం చేసుకుంటూ కుటుంబాలకు దూరం అవుతున్న రోజుల్లో జీవితంలో ఎదగాలని సంపాదించి కుటుంబాన్ని సరిగా చూసుకోవాలని ఈ నలుగురు యువకులు ప్రారంభిస్తున్న ఈ బిజినెస్ నిలదొక్కుకొని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి చాంద్ భాషా, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు జయకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, ములుగు పట్టణ యూత్ అధ్యక్షుడు రేసోజు అభినయ్ చారి, యూత్ నాయకులు లక్కీ, కన్నీ, మనోజ్ మండల యూత్ నాయకులు పాల్గొని వారికి అభినందనలు తెలిపారు.



కాంగ్రెస్ పార్టీలోకి కిరణ్‌వర్మ

నవతెలంగాణ-వెంకటాపురం

మాజీ జమిందార్ ఎస్.ఆర్.ఆర్.రంగరాజు తనయుడు రాజా రాఘవ రాజు కిరణ్‌వర్మ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వర్మకు మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు పోదెం వీరయ్య పార్టీ కండు వా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిరణ్‌వర్మ మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.



అటవీ శాఖ ఉద్యోగులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్

నవతెలంగాణ-తాడ్వాయి

అటవీ శాఖలో ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తున్న ఆదివాసి ఉద్యోగులపై గురువారం రాత్రి ఇసుప రాడ్లతో దాడి చేసి తీవ్రంగా గాయ పరిచిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్నబెల్లి గణేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం తుడుందెబ్బ మండల అధ్యక్షులు మోకాళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివాసి విద్యార్థి సంఘం, తుడుం దెబ్బ నాయకులతో కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహసిల్దార్ రవీందర్, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డిలకు వినతిపత్రాలను అందజేశారు. నిందితులను కఠినంగా శిక్షించబోతే ఆదివాసి విద్యార్థి సంఘం తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆందోళనల చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పాయం కోటేష్, ఆదివాసి రాష్ట్ర నాయకులు కాక నర్సింగరావు, మండల అధ్యక్షుడు వెంకటేష్, తుడుందెబ్బ, ఆదివాసి విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

మండల విద్యాశాఖ అధికారి కేశవరావు

ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తించుచున్న ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు అన్నారు. శుక్రవారం మండ లంలోని బంజర ఎల్లాపూర్, గంగారం, దామెరవాయి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను సంద ర్శించి పరిశీలించారు. పాఠశా లల్లోని ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను, మధ్యాహ్న భోజన సిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రేగ కేశవరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించాలన్నారు. నాస్ (నేషనల్ అచీవ్మెంట్ సర్వే) పరీక్షను ఈ నెల 30వ తారీఖున నిర్వహించుటకు సన్నద్ధం కావాలని తెలిపారు. ఆయా తరగతుల విద్యార్థుల వద్దకు వెళ్లి పాఠ్యాంశాలను చదివించారు.



ఘనంగా షిరిడి సాయి జయంతి

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

ఏటూరునాగారం మండల కేంద్రంలోని శ్రీ షిర్డీసాయిబాబా దేవాల యంలో శుక్రవారం బాబా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు ఎల్లాప్రగడ భాను ప్రకాష్ శర్మ, కమిటీ ఆధ్వర్యంలో పంచామత అభిషేకాలు, అర్చనలు, పలు పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. బాబా జయంతి సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన కళాకండ్ కోవా కేక్ కటింగ్ చేశారు. జయంతి సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం మధ్యాహ్నం హారతి తర్వాత అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, ఉపాధ్యక్షుడు కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి బచ్చు సతీశ్, కోశాధికారి వెంకట్రావు, సహాయ కార్యదర్శి గంజి రమేష్, ఆలయ పర్యవేక్షకులు, నరసింహ చారి, పెద్దలు బచ్చు సత్యనారాయణ, కందుకూరి సుధాకర్, లింగం లక్ష్మీ నరసింహారావు, నూక ప్రభాకర్, వెళగందుల మాధవ్, భజన భక్త మండలి సభ్యులు మైనర్ బాబు, దయాకర్‌తో పాటు సుశీల, లలిత, స్వప్న పాల్గొన్నారు.



నేడు ఏఐఎఫ్‌డివై సమావేశం

నవతెలంగాణ-నల్లబెల్లి

విప్లవ యువకిశోరం సాహిద్ భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 28న ఓంకార్ భవన్ వరంగల్లో ఏఐఎఫ్‌డివై రాష్ట్రస్థాయి యువజన విస్తత సమావేశాన్ని జయప్రదం చేయాలని నర్సంపేట డివిజన్ నాయకుడు మార్త నాగరాజు అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో శుక్రవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు మండల కార్యదర్శి దామ సాంబయ్య, రాకేష్, శ్యాము, అఖిల్, కుమార్, ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
శనివారం సెప్టెంబర్ 28, 2024 www.navatelangana.com

విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని మండల విద్యాశాఖ అధికారిని, ఎస్ జి ఎఫ్ క్రీడల నిర్వాహణ అధ్యక్షురాలు సరళ, చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్‌రెడ్డి అన్నారు. 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చెన్నారావుపేట, నెక్కొండ రెండు మండలాల విద్యార్థులకు అండర్ 14, అండర్ 17 కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలను మండలంలోని జల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు. ఈ క్రీడలను వారు ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడల బహుమతుల దాత, చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి, మాజీ ఎంపీపీ బాదావత్ విజేందర్, మాజీ సైనికుడు చింతకింది శివకష్ణ, క్రీడల నిర్వహణ కార్యదర్శి, జల్లి జిల్లా పరిషత్ పాఠశాల పిడి బిక్షపతి, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటిడిఏ)

పేద కుటుంబానికి వరంగల్‌కు చెందిన యువ నేతాజీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రూ.15వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. మండల కేంద్రంలోని ఆకులవారి గణపురం ప్రాంతానికి చెందిన కంకణాల గీతిక (9) అనే బాలిక విష జ్వరంతో బాధపడుతూ వరంగల్ ఎంజీఎంలో మతి చెందింది. మల్యాల పవన్, మున్నాల ద్వారా విషయాన్ని తెలుసుకున్న యువ నేతాజీ ఫౌండేషన్ ప్రధాన సభ్యుడు గజ్జల సుమన్ కొత్తకొండ అరుణ్‌కుమార్, అలవాల పద్విలు సామాజిక మద్యమాల ద్వారా విషయాన్ని తెలియపరిచి రూ.15వేల రూపాయలను సేకరించారు. ఈ నగదును మతి చెందిన బాలిక ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామానికి చెందిన మడప బాబు ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మతుని దశదినకర్మకు 50కేజీల బియ్యం, రూ.5000 నగదు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండప బాబు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు బత్తిని రాజు గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరీల వెంకన్న, మేడారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్, పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన గాయాల శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో శుక్రవారం ఎస్ ఆర్ ఆర్ ఇన్రా డెవలప్ అధినేత, పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు ముందుకొచ్చి 50 కేజీల బియ్యం ,15 కేజీల నూనె డబ్బా వారి సంస్థ నిర్వాహకుల ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లాల సుధాకర్ , బచ్చలి యాకయ్య పాల్గొన్నారు.

మాల మాదిగల పట్ల చిచ్చు పెడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

- ఏబీసీడీ వర్గీకరణ దళితుల చిరకాల వాంఛ
- మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్



నవతెలంగాణ-రాయపర్తి

అన్నదమ్ముల కలిసి ఉండే మాల మాదిగల పట్ల చిచ్చు పెట్టే విధంగా వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాల ఆత్మీయ సమ్మేళనం సభలో మాట్లాడడం సిగ్గుమాలిన చర్య అని మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ అభివర్ణించారు. శుక్రవారం మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏబిసిడి వర్గీకరణ సాధించడం దళితుల చిరకాల వాంఛ అని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా మాల సామాజిక వర్గం నాయకులు రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. మాల సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు కోర్టులో ఏబిసిడి వర్గీకరణ నీరుగార్చడానికి చందాలు వేసుకుని కోర్టులో రెండు లక్షల 75వేల రూపాయలను ఖర్చు చేశామని, వారి ఆత్మీయ సమ్మేళన సభలో మాట్లాడడం హీనమైన చర్య అని దుయ్యబట్టారు. మాదిగ సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ పార్టీకి దూరం చేయడానికి సదరు నేతలు మాదిగలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేదని అనైతికంగా మాట్లాడడం సరికాదని హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులుగా ఉన్న నేతలు బహిరంగ సభల్లో మాదిగలను రాష్ట్ర ప్రభుత్వం పట్ల వక్రీకరించే వ్యాఖ్యలు చేయడం సిగ్గుమాలిన చర్య అని ఉపోద్ఘాటించారు. ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా ఏడుగురు మాల సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు మాదిగ సామాజిక వర్గ ప్రజల పట్ల హీనంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మాదిగలను దూరం చేసే ప్రయత్నం చేయడం మానుకోవాలని హితబోధ చేశారు. మాదిగ సామాజిక వర్గాన్ని బ్రోకర్స్, బ్లాక్ మెలర్స్ అని మాట్లాడడం మానుకోవాలని హెచ్చరించారు. స్వేరో అంటేనే అందరిదీ అలాంటిది స్వేరో మాలలదే అని ఉద్దేశించి మాట్లాడడం అనైతికం అన్నారు. అన్ని సామాజిక వర్గాలకు సమన్వయం చేసి ఎమ్మెల్యే ఏకపక్షంగా మాట్లాడని మానుకోవాలని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో సుమారు 50 మంది మాస్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రామంచ సమ్మక్కకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-వరంగల్



ఇటీవల రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరిగి వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పారిశుధ్య కార్మికురాలు రామంచ సమ్మక్కను శుక్రవారం జేఏసీ ఆధ్వర్యంలో పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసి అధ్యక్షులు బొట్ల రమేష్ మాట్లాడుతూ కార్మికులకు ఎల్లవేళలా జేఏసి అండగా ఉంటదని అన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా అదనపు కమిషనర్ రాజేందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బాకం సంతోష్‌కుమార్, కోశాధికారి కట్కూరి స్వర్జన్ రాజు,సెక్రటరీ బానోతు బాలునాయక్, నాయకులు బొట్ల బిక్షపతి, ధర్మ రాజు, మున్నంగి రఘు, పుల్ల రమేష్, జన్ను ప్రకాష్, ఓరుగంటి జీవన్, మోరే రమేష్, సత్యం పాల్గొన్నారు.



వీఆర్ఏ వెంకన్న కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో శుక్రవారం వీఆర్ఏ బజార్ల వెంకన్న అనారోగ్యంతో చనిపోగా వెంకన్న కుటుంబానికి మండల పార్టీ అధ్యక్షులు లాకవత్ నరసింహ తోపాటు మాజీ గ్రంథాలయ చైర్మన్ కోరిక గోవిందనాయక్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకన్న కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రామకృష్ణ మండల ఉప అధ్యక్షులు, లాకావత్ చందులాల్ మాజీ ఎంపిటిసి, కొమురయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

తెలంగాణ పీఆర్టీయూ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నల్లబెల్లి

తెలంగాణ పిఆర్టియు మండల నూతన అధ్యక్షుడిగా ధారావతు దస్రు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శోభ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం జిల్లా శాఖ అధ్యక్షు రాలు కొలిపాక సంగీత, ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ పిఆర్టియు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గల్‌రెడ్డి హర్షవర్ధన్ నేతత్వంలో పదేండ్లుగా ఎదురుచూస్తున్నా ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు, లెఫ్ట్ ఓవర్ వేకెన్సీస్, 317 సమస్య, మొదలగు వాటిని ప్రభుత్వంతో సంప్రదిస్తూ సహకారం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ టిఆర్టియు ఎదుగుదలకు తనవంతు సహకారం చేస్తానని తెలిపారు.



నూతన ఎంఈఓ లింగారెడ్డికి సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన గాయపు లింగారెడ్డిని శుక్రవారం పీఆర్‌టీయు మండల పక్షాన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్యరాములు, ప్రధాన కార్యదర్శి మేడిది నాగేశ్వరరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొనుగోటి అశోక్ రావు, రాష్ట్ర కార్యదర్శి ధీకొండ నరసింహారావు, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్, మండల కార్యదర్శి జలంధం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే నరేందర్‌కు పరామర్శ

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ను శుక్రవారం పలువురు పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే నరేందర్ సోదరుడు రవికుమార్ ఈ నెల 21న మరణించగా శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గంధ్రాతి భాస్కర్, గంధ్రతి నవీన్, నిడిగొండ శ్యాంసుందర్, తదితరులు నరేందర్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు.

మాదిగలకు ఎమ్మెల్యే నాగరాజు క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాదిగల ఓట్లతో గెలిచి మాల ఉద్యోగస్తుల సమావేశంలో మాదిగ సామాజికవర్గాన్ని కించపరిచేలా వ్యాఖ్యానించడం తగదని, వెంటనే క్షమాపణ చెప్పాలని రీవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ డిమాండ్ చేశారు. పర్వతగిరి మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దుబ్బర సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శనివారం | సెప్టెంబర్ 28, 2024 | www.navatelangana.com

నియోజకవర్గ అభివృద్ధి నిరోధకుడు 'కడియం' : డాక్టర్ టీ.రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గతేడాదిలోనే 100 పడకల ఆసుపత్రికి, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అయ్యేందుకు జీఓలు వచ్చినా..వాటిని అడ్డుకొనడమే గాక..ప్రతీ అభివద్ధికి ఆటంకపరిచే నియోజకవర్గాభివద్ధి నిరోధకుడు కడియం శ్రీహరి అని ఆరోపించారు. నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడియం మతిభ్రమించి, మాట్లాడుతున్నారని అన్నారు. నైతికంగా పదవిలో ఉన్నాడని నైతిక విలువలు ఉంటే తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎన్నికకు రావాలని డిమాండ్ చేశారు టిఆర్ఎస్ బలమేందో బలగంతో చూపిస్తామని అన్నారు. గడిచిన 15 ఏళ్ల లో అభివద్ధి జరగలేదని మాట్లా డుతున్నావు కదా...కడియం ఉన్నది టిఆర్ఎస్ పార్టీలో కాదా ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఆనాడు నియోజకవర్గం రాష్ట్రం లోనే నాలుగవ స్థానంలో ఉన్నదని పలు పత్రికల్లో వచ్చినట్లు గుర్తు చేశారు. ఏడు రిజర్వాయర్లతో తులతూగుతున్న నియోజ కవర్గం రాష్ట్రంలో లేదని, ప్రతి గ్రామానికి సాగునీరు అందించాలని సంకల్పంతో అదనంగా రూ. 134 కోట్ల నిధులతో పనులు జరుగుతా ఉంటే కడియం ఎమ్మెల్యే అయిన తర్వాత పర్య వేక్షణ లోపంతో పనులు నత్తనడకన నడుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మారపాక రవి, సరిత, ఆకుల కుమార్, కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, మాచర్ల గణేష్, తాటికొండ సురేష్, చల్లా చందర్ రెడ్డి, రాజన్ బాబు, నాయకులు మునిగల రాజు, కవితా రెడ్డి, నాగపురి పావని, గుర్రం ఏసు బాబు, శంకర్, మాతంగి దేవయ్య, ప్రసాద్ బాబు, గుండె మల్లేష్ పాల్గొన్నారు.

వెంకన్నను దర్శించుకున్న అధికారులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



చిల్పూర్ బుగులు వెంకన్నను శుక్రవారం పంచాయితీ రాజ్ ఉమ్మడిజిల్లా ఎస్ఈ రఘు వీరారెడ్డి ప్రత్యేకంగా దర్శించుకున్నారు. అర్చకులు వేదమంత్రో శ్చరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇంచార్జీ ఈఓ మోహన్ బాబు, దేవాలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మడికొండ 64 డివిజన్ కార్పొరేటర్ రాధికారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మోహన్, ప్రధాన అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రిశ్రీరంగాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రంలోని పోలిం గ్ కేంద్రాలను ఆర్డిఓ కొమురయ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఇంటింటా సర్వేచేస్తూ 18 ఏళ్లు నిండిన వారికీ ఓటు హక్కు ఉందా లేదా అని పరిశీలిస్తూ ఇంట్లో నివసిస్తున్న వారికీ ఓటు హక్కు ఉందా, లేక మైగ్రేట్ అయి ఉందా అని విచారణ చేపడుతూ ప్రతీ ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లో తహసిల్దార్ నాగేశ్వర చారి, ఆరే గుజ్జు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

మండలంలోని తాటికొండ గ్రామంలో తాడూరి యశోదమ్మ ఇటీవల మరణించగా, శుక్రవారం బాధిత కుటుంబాన్ని మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ. 5వేల ఆర్థికసాయం అందించారు. అలాగే పద్మశాలి సంఘంకు ప్రతీ ఏటా జరిపే వినాయక ఉత్సవాలకు గానూ శాశ్వతంగా వేడుకలు జరుపుకునే వీలుగా స్థిరకాల మండపం స్వంత ఖర్చులతో నిర్మించగా, సంఘం ఆధ్వర్యంలో మాజీ వైస్ ఎంపీపీని సన్మానించారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు రవ్వ వెంకటేశ్వర్లు, సిద్ధుల సుదర్శన్, రమేష్, శ్రీనివాస్, లింగయ్య, సురేష్, రాజు, తిరుపతి, కుమారస్వామి, అరవింద్, గ్రామస్థులు బర్మ మల్లేష్, మదూరి వెంకటయ్య, తాటికొండ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ఐ క్రీడా పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం ఎస్‌జీఎఫ్ఐమండల స్థాయి క్రీడోత్సవాలు, ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జ్ ఎంఈవో ఇర్రి వెంకటరెడ్డి, ఎస్ఐ కే.సతీష్ కుమార్ క్రీడలను ప్రారంభించారు. హెచ్ఎం బి.వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ క్రీడలవలన మానసిక ఉల్లాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండలములోని వ్యాయామ ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ జ్యోతి, ఉపాధ్యాయులు పృథ్వీరాజు, రామచంద్రం, కష్ణమోహన్, మల్లారెడ్డి, బాలరాజు, నరసింహారెడ్డి, లక్ష్మి విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

పత్తిలో కాయతొలుచు పురుగు నివారణ చర్యలు

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం లోని గుమ్మడవెల్లి గ్రామంలో దేశ్ పాండే ఫౌండేషన్ బిగ్ సి ఐ ప్రాజెక్ట్ వారు ఆధ్వర్యంలో శుక్రవారం పత్తిపంటలో వచ్చే విధంగా రకాల చీడపురుగులు పేడ పపురుగుల పైన అవగాహన కల్పిస్తూ ప్రస్తుతం పత్తిలో వచ్చే కాయతొలుచుపురుగుల నివారణకు అగ్రస్థానం తయారుచేసి దాని ఉపయోగాలు తయారు విధానం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. పత్తి రైతుకు కూడా ఇది చాలా అగ్ర అస్త్రములు తయారు చేసుకుని పత్తిలో వచ్చే కాయతొలుచు పురుగులను నివారించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, సిబ్బంది ప్రియ మేనేజర్ ప్రమోద్ కె పాండు ప్రవంతి జై మల్లేష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

కులాంతర వివాహితుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బోట్ల శేఖర్

నవతెలంగాణ-జనగామ



ఈ నెల 29 ఆదివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించు కులాంతర వివాహితుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి అని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బోట్ల శేఖర్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు తుటి దేవదానం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో బొట్ల శేఖర్ పాల్గొని మాట్లాడుతూ కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై దాడులు, దౌర్జన్యాలు, కుల దుహంకార హత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి అన్నారు. వీటన్నింటినీ అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అందుకు సంబంధించిన విషయాలను చర్చించి కార్యరూపాన్ని దాల్చేందుకు ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ కేవలం మన దేశంలో మాత్రమే ఉంది అన్నారు. ఇది క్యాన్సర్, ఎయిడ్స్ జబ్బులకంటే అతి ప్రమాదకరమైన జబ్బుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుంటే మరోవైపు కుల ఆధిపత్యంతో దాడులు దౌర్జన్యాలు కుల దుహంకర హత్యలు పెరుగుతున్నాయన్నారు. వీటిని ఎక్కడికక్కడ అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఉందన్నారు. కానీ ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా యని విమర్శించారు. సెప్టెంబర్ 29న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించు రాష్ట్ర సదస్సుకు కుల మతంతార వివాహం చేసుకున్న దంపతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధా రాణి, విశిష్ట అతిథి జస్టిస్ చంద్ర కుమార్, కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం యాదగిరి, మారపాక రమేష్, సహాయ కార్యదర్శి మహిళా కన్వీనర్ ఎండి హతీయ సుల్తానా, నాయకులు గంధమాల స్వామి, గంధమాల మనోహర్, బోడ నరేష్, యాదక్క తదితరులు పాల్గొన్నారు.

గొప్ప నేత కొండ లక్ష్మణ్ బాపూజీ : రేవూరి

నవతెలంగాణ-పరకాల



యావత్ తెలంగాణ ప్రజలు గర్వించే నేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు పురస్కరించుకొని లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాతల్లో కొండ లక్ష్మణ్ బాపూజీ ఒకరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోప అధ్యక్షులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే బిక్షపతి , మున్సిపల్ చైర్ పర్సన్ షోద అనిత రామకృష్ణ ,వైస్ చైర్మన్ రేగురి జయపాల్‌రెడ్డి, ఆర్డీవో డాక్టర్ కే.నారాయణ, ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, తహసిల్దార్ వెంకట భాస్కర్, ఏసిపి కిషోర్ కుమార్ ,పోపా నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పట్టణంలోని కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ , , బీఆర్ఎస్ నాయకులు బండి సారంగపాణి, నేతాని శ్రీనివాస్ రెడ్డి, నవీన్, దుంపేటి నాగరాజు, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ మార్కెటింగ్ వ్యవస్థను అరికట్టాలి

నవతెలంగాణ-ధర్మసాగర్

బ్లాక్ మార్కెటింగ్ వ్యవస్థను అరికట్టి,నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు పియా ఆర్పి ఆధ్వర్యంలో ధర్నాకార్యక్రమం నిర్వహించి ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల బిక్షపతి,మండల కార్య దర్శి కొట్టే వెంకటేష్, రాసమల్ల దీన, మాలోతూ శంకర్ నాయక్,గోకల రాజయ్య, కొట్టే లింగయ్య,సాయిపేట కొమురయ్య,వల్లెపు సారయ్య,మునగాల రాజు,ఎండి భాష, డీజే రాజు,పసునూరి సునీల్, బైరపాక రమేష్,భూక్య స్వరూప,బండ్లోజు రాజమణి, అంబాల గట్టయ్య ,మాధవి,సునీత ,కొయ్యడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

శాయంపేట : రాబోయే దసరా ఉత్సవాలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని శాయంపేట సర్కిల్ సిఐ పి.రంజిత్ రావు అన్నారు. మండలంలోని కొప్పుల గ్రామంలో రాబోయే దసరా పండుగను పురస్కరించుకొని ముందస్తుగా శుక్రవారం రాత్రి సీఐ రంజిత్‌రావు గ్రామస్తులతో అవగాహన సమావేశం నిర్వహించారు. సీసీ కెమెరాల ఆవశ్యకతను వివరించారు.

ఖమ్మం వరద బాధితులకు అండగా ఝాన్సీరెడ్డి

సీఎం సహాయ నిధికి 10 వేల విరాళం

నవతెలంగాణ-పాలకుర్తి



ఖమ్మం వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అండగా నిలిచారు. ఖమ్మం వరద బాధితులకు అండగా విరాళాలతో నిధి వసూలు చేసి సీఎం సహాయ నిధికి పంపించాలనే కత నిశ్చయంతో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా చేపడుతున్న విరాళాల సేకరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాలకుర్తిలో విరాళాలను సేకరించారు. కళాకారులు సేకరిస్తున్న విరాళాలకు ఝాన్సీ రెడ్డి తోడుగా నిలిచారు. కళాకారులకు తన వంతు సహాయంగా సీఎం సహాయ నిధికి పంపించేందుకు రూ.10వేలుకళాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు అందే సోమన్న, ప్రధాన కార్యదర్శి షాపెల్లి రమేష్, జిల్లా నాయకులు జువాజీ ప్రవీణ్ కుమార్, చెట్ల కుమారస్వామి గౌడ్, నక్క లింగన్న యాదవ్, బురుగు రవి గౌడ్, మునిగాల రజిత, కల్లెడ కవితతో పాటు 20 మంది కళాకారులు పాల్గొన్నారు.

పాల్కురికి సోమనాథుని పేరే పెట్టాలి

తెలుగు విశ్వవిద్యాలయానికి పాలకురికి సోమనాదుని పేరే పెట్టాలని సోమనాథ కళాపీఠం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కాలపీఠం ఆధ్వర్యంలో ఝాన్సీ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ యాకాంతరావు, ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్గం లక్ష్మీ నారాయణ, దేవసాని కపాకర్, పోగు శ్రీనివాస్, మారం శ్రీనివాస్, భారత శ్రీనివాస్, మార్గం సాయి సందీప్ తేజ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

మండలంలోని ఈరవెన్ను, గూడూరు, ముత్తారం, మల్లంపల్లి, దాసుగూడెం, వావిలాల, శాతాపురం, తొర్రూరు గ్రామాల్లో ఇటీవలే అనారోగ్యాలతో మతి చెందిన మతుల కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, బొమ్మగాని భాస్కర్ గౌడ్, బిర్రు సోమేశ్వర్, చిలువేరు కష్ణమూర్తి, కారుపోతుల శ్రీనివాస గౌడ్, గోనె మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

9

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్ భూపాలపల్లి

శనివారం సెప్టెంబర్ 28, 2024

ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి...

సమాజంలో గౌరవంగా బతికేందుకు జాబ్‌కార్డు ఉత్తర్వులు జారీచేసిన కేంద్ర ప్రభుత్వం



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఏండ్లుగా ట్రాన్స్‌జెండర్లు వివక్షకు గురవుతున్నారు. పనికి వెళ్లామంటే ఎవరూ పిలవని పరిస్థితి. ఊరిని, కన్నవారిని వదిలేసి ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. పట్టణాలు, నగరాల్లో భిక్షాటన చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వారు గౌరవంగా జీవించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కేంద్ర గ్రామీణాభి వృద్ధి శాఖ ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలని మార్గదర్శకాలు జారీ చేసింది. ఉన్న ఊళ్లోనే ఉపాధి పొందేందుకు జాబ్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. ఓటరు జాబితా ప్రకారం ఉమ్మడి భూపాలపల్లి జిల్లాలో 58, మంథని నియోజకవర్గంలో 23, మల్హర్ మండలంలో 8మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. కాటారం డివిజన్‌లో మహదేవపూర్ 4, మహాముత్తారంలో 2, పలిమెలలో 2 ఉన్నారు. ఆధార్ ఆధారంగా జాబ్ కార్డు ఇవ్వాలి. ఒక గ్రామంలో ఇద్దరి కంటే ఎక్కువ మంది ఉంటే గ్రూపు ఏర్పాటు చేయాలి. లేదంటే వ్యక్తిగతంగా ఒకే ప్రాంతంలో పని కల్పించాలి. పని ప్రదేశంలో వారిపై వివక్ష చూపొద్దు. వారి సమస్యల పరిష్కారానికి మండల, జిల్లా స్థాయిలో నోడల్ అధికారిని నియమించాలి.

వివక్షత చూపకుండా అవగాహన కల్పిస్తాం

పల్లెల్లో ఎంతమంది ఉన్నారనేది గుర్తిస్తాం.అడిగిన వారందరికీ జబ్ కార్డు ఇస్తాం.పని ప్రదేశంలో కావాల్సిన వసతులు ఉంటాయి.వారిపై వివక్ష చూపకుండా మిగతా కూలీలకు అవగాహన కల్పిస్తాం.

-ఉపాధి ఏపీఓ హరీష్

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ




నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న మల్సాని రాధమ్మ, మల్సాని లింగారావు, గుండ్లకర్తి మాజీ సర్పంచ్ కోరికల తిరుపతి, మండలకేంద్రంలో ఇటీవల మరణించిన దండు తిరుపతి, శనిగరపు రాజయ్య, ఎర్రం లక్ష్మయ్య, బంగ్లపల్లి గ్రామంలో అన్నబోయిన చంద్రయ్య కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శుక్రవారం పరామర్శించారు. పిడిసిల్ల గ్రామంలో నైనకంటి రుక్కమ్మ మరణించగా ఆమె పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు బలుగూరి తిరుపతిరావు, మాజీ జెడ్పీటీసీ జోరుక సదయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొడారి రమేష్, మాజీ సర్పంచ్ అన్నారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రహీం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముడుపు రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం రాజు, నాయకులు పాల్గొన్నారు.

టీయూఎఫ్ హైద్రాబాద్ సభకు తరలిన తెలంగాణ ఉద్యమకారులు

నవతెలంగాణ-మహదేవపూర్



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం-టీయూఎఫ్ మహదేవపూర్ మండలశాఖ ఆధ్వర్యంలో, రాష్ట్ర నాయకులు ఆయాబొద్దీన్ సమన్వయంలో శుక్రవారం తెలంగాణ ఉద్యమకారులు హైద్రాబాద్ లో నిర్వహించే ఉద్యమకారుల మహా సమ్మేళనం - ఘన సన్మానం కార్యక్రమానికి తరలి వెళ్లారు..ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ మండల అధ్యక్షులు సట్ల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్,సీనియర్ ఉద్యమకారులు అన్కారి ప్రభాకర్, అక్రమొద్దీన్ హైదరాబాదులో జనసేన అధ్యక్షులు ఎమ్మెల్సీ కోదండరామిరెడ్డిని కలిశారు ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

నిఘా నేత్రాల నీడలో పట్టణం ఉండాలి

డీఎస్పీ సంపత్ రావు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి పట్టణం నిరంతరం నిఘా నేత్రాల నీడలో ఉండాలని డీఎస్పీ సంపత్‌రావు సూచించారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేట్ వేడుక మందిరంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సూచన మేరకు మేము సైతం సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం భూపాలపల్లి వర్తక వాణిజ్య సంఘం యజమానులతో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సంపత్‌రావు మాట్లాడుతూ.. జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ప్రతి మూల నిఘా నేత్రాల నీడలో ఎల్లప్పుడూ ఉండే విధంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఇన్‌స్పెక్టర్ నరేష్‌కుమార్, ఎస్సైలు సుధాకర్, రమేష్, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు పాల్గొని సీసీ కెమెరాల ఏర్పాటుకు వారు సముఖత తెలిపారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పీఎల్‌వీ లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-మహదేవపూర్

ఈనెల 28న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని పలిమెల మండల పారా లీగల్ వాలంటీర్ కొక్కు లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం న్యాయమూర్తి నారాయణ బాబు ఆదేశాలతో, మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం గ్రామ పంచాయతీ కార్యాలయం పంకెన గ్రామ కూడలిలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయస్థానం, సివిల్ క్రిమినల్, విద్యుత్, గుడుంబా, భూములకు సంబంధించిన తదితర కేసులు కాలయాపన జరగకుండా సత్వర న్యాయం చేకూరుస్తామని అన్నారు. కేసుల్లో రాజీ మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలిమెల గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీధర్, కారోబార్ మహదేవపూర్ పీఎల్ వి రజిని, వెంకటేష్ గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక రంగ అభివృద్ధితో ఉద్యోగ అవకాశాలు

ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-మహదేవపూర్

పర్యాటక రంగ అభివృద్ధితో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మహదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఏటా దాదాపు 70లక్షలమంది పర్యాటకులు మన దేశాన్ని సందర్శిస్తున్నారని తెలిపారు. తద్వారా విదేశీ ద్రవ్యం ఎక్కువ మొత్తంలో లభిస్తుందని, లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలతో పాటు అనేక లాభాలు కలుగుతున్నాయని తెలిపారు. భూపాలపల్లి జిల్లా చారిత్రక నేపథ్యం కలిగి ఉన్నదని, యువ టూరిజం క్లబ్ ద్వారా విద్యార్థులకు చారిత్రక అంశాలు, పర్యాటక రంగ అభివృద్ధి పట్ల అవగాహన కల్పించాలన్నారు. మరుగున పడిన చారిత్రక కట్టడాలను గుర్తించి మౌలిక వసతులు కల్పించాలన్నారు. అలాగే విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆతని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

'రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-గణపురం

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం రాధాకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం గణపురం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు జూలకంటి సంపత్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి ఇమ్మడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల డీలర్ల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చినట్టు రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించలేదన్నారు. నెలకు వేతనం రూ.5000, క్వింటాల్‌కు కమీషన్ రూ.300 ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదన్నారు. హెల్త్ కార్డులు హమాలి ఎగుమతి, దిగుమతి, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. నూతనంగా చిట్యాల మండలం నుండి రావుల భాగ్యలక్ష్మి, రమేష్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్లు పాల్గొన్నారు.

భూవివాదంలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్ గ్రామానికి చెందిన పుప్పిరెడ్డి తిరుపతిరెడ్డి(45), అదే గ్రామానికి చెందిన సోమనపల్లి ప్రభాకర్‌రెడ్డి మధ్య భూ వివాదం ఉన్నది. తిరుపతి రెడ్డి తనకున్న భూమిలో మిరప పంట వేయగా దానిని ప్రభాకర్ రెడ్డి ధ్వంసం చేశాడనే అనుమానంతో అతనితో గొడవపడ్డాడు. ఇదే విషయం మనసులో పెట్టుకొని మనస్తాపం చెందిన తిరుపతి రెడ్డి శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహ త్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు తిరుపతిరెడ్డిని మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడినుంచి భూపాలపల్లి 100 పడకల ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం తిరుపతిరెడ్డి ఆరోగ్యం నిలకడగానే ఉన్నదని వైద్యులు తెలిపారు. తిరుపతిరెడ్డి భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

జైలుకు ట్రాక్టర్ దొంగలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ట్రాక్టర్ దొంగలను పట్టుకొని జైలుకు తరలించినట్టు కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్ తెలిపారు. మండల కేంద్రమైన తాడి చెర్ల గ్రామానికి మహేందర్, రాజు గ్రామ శివారులో జూన్ 7వ తేదీన వ్యవసాయ పొలాల వద్ద ఉన్న ట్రాక్టర్‌ను దొంగిలించారు. పెద్దపల్లి జిల్లా లోని సుల్తానాబాద్ పట్టణానికి చెందిన స్వామి ద్వారా ముల్కనూర్ గ్రామానికి చెందిన అశోక్‌కు విక్రయించారు. ట్రాక్టర్ యజమాని ఇటీవల కొయ్యూర్ పోలిస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి దొంగిలించిన ట్రాక్టర్ ను గురువారం పట్టుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా నేరం ఒప్పుకున్నట్టు ఎస్ఐ తెలిపారు. దొంగ ట్రాక్టర్ అని తెలిసి కొన్న వ్యక్తితో సహా నలుగురు వ్యక్తులను జైలుకు తరలించినట్టు తెలిపారు.

ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్-భూపాలపల్లి జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడిగా పవిత్రం శ్రీనివాస్ ఎన్నికైన సందర్భంగా ఆయనను యాదవ సంఘం నాయకులు ఆత్మకూరి స్వామి యాదవ్, కాటారం డివిజన్ అధ్యక్షులు, కాటారం మండల అధ్యక్షులు గడ్డం చంద్రయ్య యాదవ్, జిల్లాల శ్రీ లంయాదవ్, ఆత్మకూరి కుమారయాదవ్ సన్మానించారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని కొరికిశాల మోడల్ స్కూల్, కళాశాలలో ఖాళీ పోస్టులకు గంటల ప్రాతిపదికన బోధించుటకు అనుభవం గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ తాళ్లపల్లి రాకేష్ తెలిపారు.పిజిటి కెమిస్ట్రీ, టిజిటి ఇంగ్లీష్, పిజిటి కి పిజి బిఎడ్,టిజిటి కి బిఎడ్ టెట్ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 30న ఉదయం 10 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. 11గంటలకు డెమో నిర్వహించనున్నట్టు తెలిపారు. మోడల్ స్కూల్ లో పని చేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు.

30న వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం ఈనెల 30వ తేదీన నిర్వహిస్తున్నట్టు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్య నిర్వహణ అధికారి కుమ్మరి రాజబాబు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు చెల్ల తిరుపతిరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సహకార సంఘం సభ్యులు రైతులు సకాలంలో పాల్గొనాలని కోరారు.

సీపిఐ(ఎంఎల్) లిబరేషన్ భూపాలపల్లి పట్టణ కన్వీనర్‌గా చంద్రగిరి శంకర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సీపీఐఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి టౌన్ కన్వీనర్‌గా చంద్రగిరి శంకర్‌ను ఎన్నుకున్నట్టు జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ తెలిపారు. శుక్రవారం మల్లేష్ విలేకరులతో మాట్లాడారు... భూపాలపల్లి మౌలిక వసతుల కోసం సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. సమస్యల పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం కోసం సిద్ధం కావాలని, పార్టీ బలోపేతం కోసం పాటుపడాలన్నారు. భూపాలపల్లి టౌన్ కమిటీ సభ్యులుగా తాటికొండ రాకేష్ రాము, లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర, జిల్లా కమిటీ సూచన మేరకు పార్టీ బలోపేతానికి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.



ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో వ్యవసాయ మార్కెట్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు బీసీ జాక్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా బీసీ జాక్ చైర్మన్ కొలిపాక వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత అయిన కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య సమరయోధుల క్విట్ ఇండియా ఉద్యమంలో మహాత్మా గాంధీతో పాల్గొన్నారు. న్యాయవాద వృత్తిని చేపట్టినాడు .తెలంగాణ స్వాతంత్ర్య సమరం పోరాటంలో పాల్గొని తన యొక్క శక్తి యుక్తులను ప్రదర్శించి, తెలంగాణ ఉద్యమాన్ని ఉన్నత స్థితిలో తీసుకొచ్చాడన్నారు....గొప్ప మేధావి, మంత్రి, ఎమ్మెల్యే ఉపముఖ్యమంత్రిని తృణప్రాయంగా వదిలిన గొప్ప త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనలో రానున్న బీసీ ఉద్యమంలో బీసీలంతా ఏకతాటి మీదికి వచ్చి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కేసముద్రం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సామల నరసయ్య, మామిడాల శ్రీనివాస్, ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి కంచెం వెంకన్న, కేసముద్రం మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి కె.అమరలింగేశ్వరరావు గ్రేడ్-3 రాజేంద్రప్రసాద్, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు చిదురాల వసంతరావు, ఓలం రమేష్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఓలం ప్రభుకిరణ్,కోశాధికారి రమేష్, ఆకాష్ మార్కెట్ కమిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బేటీ బచావో బేటీ పడావో అవగాహన సదస్సు



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు అధ్యక్షతన బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జరిగింది. ఈసందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం మహేశ్వరి మాట్లాడుతూ బాలల హక్కులు. బాలికలు ఉన్న హక్కులను సద్వియోగం చేసుకోవాలని, అమ్మాయిలకు రక్షణ కరువైందని వారి పట్ల లింగ వివక్షత చూపుతున్నారన్నారు. అమ్మాయిలను కూడా అబ్బాయిలతో సమానంగా చూడాలన్నారు. పిల్లలు మంచి పోషకాహారం తీసుకొని భవిష్యత్తులో గొప్పగా ఎదగాలన్నారు. బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణా, పోక్సోచట్టాలు, వ్యక్తిగత పరిశుభ్రత హెల్ప్ లైన్ నంబర్స్ 1098,181,100,1930 గూర్చి వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ మహేశ్వరి, అరుణ, సంధ్యరాణి , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

బాలామృత పిండి మహా అద్భుతం...
పోషణ మాసం సమావేశంలో తాహసిల్దార్ సైదులు



నవతెలంగాణ -మరిపెడ

అంగన్‌వాడీ కేంద్రాలను గర్భిణీ స్త్రీలు బాలింతలు తప్పకుండా వినియోగించుకోవాలని అందులో లభిస్తున్న బాలామృతం ఫుడ్ బయట ఎక్కడ దొరకదని దానిని వినియోగించుకోవాలని మహా అద్భుతమని మరిపెడ తహసిల్దార్ డి.సైదులు సూచించారు. శుక్రవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని ఆడిటోరియంలో మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి సిడిపిఓ సిహెచ్. ఎల్లమ్మ అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి తహసిల్దార్ డి.సైదులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోత్ రవిలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో బాలామృతం పిండివల్ల పిల్లలకు గర్భిణీలకు ఎంతో శ్రేష్టకరంగా ఉన్నాయని తెలిపారు. అంతేగాక వారు అందిస్తున్న పాలు గుడ్లు పప్పు పిండి పదార్థాల ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు.ఆరోగ్య సూత్రాల ద్వారా ప్రతి ఒక్కరూ పాటించినట్లయితే తల్లి పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, వారందరిని అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను తీసుకొచ్చి సంరక్షించుకోవాలని తహసీల్దార్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోత్ రవి నాయక్ మాట్లాడుతూ గర్భిణీలను నార్మల్ డెలివరీ కావడానికి ప్రోత్సహించాలని, పాలు, గుడ్లు ఆకుకూరలు లాంటి చిరుధాన్యాలతో రక్తహీనత జబ్బులు రాకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంతేగాక బిడ్డ పుట్టినప్పుడు ముర్రుబాలు పట్టించాలని ముర్రుపాలు అమృతంతో సమానమని డాక్టర్ రవి వివరించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం చేశారు. అంతేగాక అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు రాజ్యలక్ష్మి, రాణి, పద్మ, శ్రీదేవి, కవిత, రూబీనా బేగం, మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అటవీశాఖ ఉద్యోగులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

నవతెలంగాణ-గూడూరు

అటవీ శాఖ ఉద్యోగులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ విక్రమ్ కుమార్ అన్నారు. మండలంలోని రవి శాఖ కార్యాలయంలో జరిగినటువంటి సమావేశంలో విక్రమ్ కుమార్ మాట్లాడుతూ ములుగు జిల్లా తాడ్వాయి మండలం దామరవాయి అటవీ ప్రాంతంలో అక్రమంగా భూమిని జెసీబీతో చదును చేస్తున్నారని సమాచారంతో గురువారం రాత్రి సంఘటన స్థలానికి వెళ్లిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వినోద్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శరత్‌లపై దాడి చేసి హత్యకు ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు అటవీ శాఖ ఉద్యోగులపై తరుచు దాడులు జరుగుతున్నప్పటికీ ఎక్కడ కూడా వెనకడుగు వేయకుండా ముందుకు వెళ్తున్నామని అయినప్పటికీ ఇలాంటి సంఘటనల వల్ల అటవీ శాఖ ఉద్యోగులు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడ్డ వ్యక్తిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అటవీ శాఖ సిబ్బందిపై దాడులు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు విష్ణు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్, జాయింట్ సెక్రటరీ కవిత, కోశాధికారి సత్యంలు పాల్గొన్నారు.

మల్లికార్జున మెటల్‌షాపు ప్రారరంభం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ సమీపంలో చీకటి ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మల్లికార్జున స్వామి మెటల్ మర్చంట్ నూతన షాపును శుక్రవారం సమ్మె గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా షాపు నిర్వాహకులకు లాభాలను సమకూర్చేలా భగవంతుడు సహకరించాలని వేడుకున్నారు. సరసమైన ధరలకే నాణ్యమైన వస్తువులు ఇచట లభిస్తాయని ఈఅవకాశాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో చిన్న ముప్పారం పీఏసీఎస్ చైర్మన్ గుండె వెంకన్న, మాజీ ఎంపీటీసీ కదిర జగన్, ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్, గాజుల రవి, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యాదవ మహాసభ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల:



ఈనెల 29న ఖమ్మంలో జరిగే యాదవ మహాసభ రాష్ట్ర సదస్సుకు యాదవ్‌లు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజుయాదవ్ పిలుపునిచ్చారు స్థానిక వర్తక సంఘం భవనంలో శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యాదవులకు గుర్తింపు, గౌరవం లేకుండా పోయిందని, యాదవుల జనాభా దామాషా ప్రకారం మంత్రి పదవులు, నామినేటెడ్ పదవులు కేటాయించడంలో విఫలమైందని విమర్శించారు. యాదవ ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించలేకపోవడం బాధాకరమని, అందుకే యాదవులు తమ వాటా కోసం ఆత్మగౌరవం పోరాటం చేయాలని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నసర్ల బాబురావుయాదవ్, మండల అధ్యక్షులు చెవుల మహేష్ యాదవ్, గజ్జి రామయ్య, మోహన్, రవి, పల్లెబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎఐఎఫ్‌టీవో ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన గీత



ఘన సన్మానం..

నవతెలంగాణ-మహబూబాబాద్

అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఎఐఎఫ్‌టీవో) ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన మానుకోటకు చెందిన నూకల గీతను చిన్ననాటి స్నేహితులు ఘనంగా సన్మానించారు. గురువారం రాత్రి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్నేహితుల ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమం గీతకు జ్ఞాపిక అందించి పూల బొకే, శాలువాతో అభినందించారు. అనంతరం శంతన్ రామరాజు మాట్లాడుతూ గత ఇరవైఏండ్లుగా తన ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిందన్నారు. మరోవైపు వారసత్వంగా వచ్చిన పోరాట స్ఫూర్తి, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొన్న గీత పీఆర్‌టీయూ(పీఆర్‌టీయూ-టీఎస్) రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా కొనసాగుతూ మహిళాసాధికారత కోసం అనుక్షణం పోరాటం చేస్తోందని కొనియాడారు. ఓ మహిళగా ఉన్నత పదవుల ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న గీత మాలాంటి స్నేహితులకు, మానుకోటకు గర్వకారణమన్నారు. తన జీవిత ప్రస్థానంలో మరెన్నో విజయాల మైలురాళ్ల దాటాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు జన్నారెడ్డి శ్రీనివాస్, ఆకుల హైమావతి, ఆగుర్తి రాజేందర్, శోభ, చుక్క శ్రీనివాస్, వంగ రవికుమార్‌రెడ్డి, రామరాజు మేనక, చిన్నారి మాన్విత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒకే యువకుడు.. రెండు ప్రభుత్వ కొలువులు..

ఏఈఈ గా ఎంపికైన చిట్యాల యువకుడు కళ్యాణ్

నవతెలంగాణ-పెద్దవంగర:



ప్రభుత్వ ఉద్యోగం చాలా మంది కళ.. దాని కోసం గంటల తరబడి కష్టపడి చదువుతారు. కాని కొందరు మాత్రమే ఉద్యోగ సాధనలో సక్సెస్ అవుతారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాలకు విపరీతమైన పోటీ ఉంది. ఒక్కో పోస్టుకు వేలల్లో అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఒక్క ఉద్యోగం సాధించడమే కష్టమనుకుంటున్న ఈ రోజుల్లో ఓయువకుడు రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించాడు. మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన ఈదురు కళ్యాణ్ నీటి పారుదల ఏఈఈగా ఉద్యోగం సాధించారు. ఇటీవల విడుదలైన గ్రూప్-4 ఫలితాల్లో సత్తా చాటి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈదురు భిక్షపతి-ఉమారాణి దంపతులకు జగదీష్, కావ్య, కళ్యాణ్ సంతానం. భిక్షపతి కండక్టర్ పని చేస్తూ పిల్లలను ఉన్నత చదువులు చదివించారు. 2018 లో ఆయన గుండె పోటుతో మృతి చెందారు. తండ్రి మరణానంతరం అన్ని అమ్మ, అన్నలు చదివించారు. చదివించారు. కళ్యాణ్ తొర్రూరులోని శారదా స్కూల్‌లో పదవ తరగతి పూర్తి చేసి, ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చర్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్ చేశాడు. కాకినాడలో అగ్రికల్చర్ బీటెక్ పూర్తి చేసి, కోచింగ్ తీసుకోకుండానే సొంతంగా పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యాడు. ఇటీవల విడుదలైన ఏఈఈ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 41 ర్యాంకు సాధించి, ఏఈఈగా ఎంపికయ్యాడు. కళ్యాణ్ తొలి ప్రయత్నంలోనే కొలువు సాధించడం పట్ల గ్రామస్తులు అభినందించారు.

కుటుంబాన్ని బాగా చూసుకుంటా: కళ్యాణ్

ఎలాగైనా ప్రభుత్వ కొలువు సాధించాలని పట్టుదలతో చదివాను. తండ్రి మరణానంతరం అన్నీ అమ్మా అన్నే చదివించారు. వారి ప్రోత్సాహంతో కోచింగ్ తీసుకోకుండానే గ్రూప్-4, ఏఈఈ కొలువులు సాధించాను. ఏఈఈగా ఉద్యోగం సాధించడం ఆనందంగా ఉంది. కుటుంబాన్ని బాగా చూసుకుంటా, ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తా..

సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో కుల నిర్మూలన కై ఉద్యమించాలి

నవతెలంగాణ-బయ్యారం:

సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో కుల నిర్మూలనకై ఉద్యమించాలని సీపీఐఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి జగ్గన్న, మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యంలు అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 151వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూల మాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వారు మాట్లాడుతూ 1873 సెప్టెంబర్ 24న అణగారిన వర్గాలకు శూద్రులకు, దళితులకు, మహిళలకు చైతన్యం కలిగించడం కోసమే సత్యశోధక సమాజ్ స్థాపించడం జరిగిందన్నారు. సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సెప్టెంబర్ 24 నుండి 30 వరకు సత్యశోధక్ సమాజ్ వారోత్సవాల్లో భాగంగా మండలంలో ఆవిర్భావ వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రపంచంలో లేని కుల వ్యవస్థ భారతదేశంలో ఉందన్నారు. 77 సంవత్సరాల అధికార మార్పిడి తర్వాత కూడా దేశంలో కుల అణిచివేత, అంటరానితనం, కుల హత్యలు జరగడం



సిగ్గుచేటన్నారు. కులమతాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డివిజన్ నాయకులు ఉమ్మగాని సత్యం, జక్కుల యాకయ్య, నాయకులు పూజలు లచ్చయ్య, బత్తుల ధనంజయ, గుర్రం పూర్ణ, చిన్నం రమేష్, జల్లి వెంకన్న, ఎస్‌కే.జానీ, గుట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ అర్థ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-బయ్యారం:

హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ఠాగూర్ ఆడిటోరియంలో అక్టోబర్ 24 న జరగబోయే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) అర్థ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సంఘం జిల్లా కోశాధికారి మునగాల మహేష్ అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి నేతకాని రాకేష్ మాట్లాడుతూఉస్మానియా యూనివర్శిటీలో జార్జ్ రక్తంతో తడిసిన బిగి పిడికిలి పతాకం నేడు విప్లవ విద్యార్థి శ్రేణులకు ఆదర్శమని, తను అమరత్వం పొందిన తర్వాత జేసీ ఎస్.ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, చేరాలు, కోలా శంకర్, స్నేహలత, రంగవల్లి లాంటి వారి త్యాగాల చరిత్రతో విద్యార్థి ఉద్యమాన్ని ఉధృతం చేసి పీడీఎస్‌యూ కోట్లాది విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిందని వారన్నారు. అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయిలో జరిగే 50 అర్థ శతాబ్ద వసంతోత్సవ సభలో 50 ఏళ్ల విద్యార్థి ఉద్యమాన్ని సమీక్షించి, విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈసభకు విద్యార్థులు, పూర్వ, ప్రస్తుత పీడీఎస్‌యూ నాయకులు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, సభను విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పీడీఎస్‌యూ 50 వసంతాల ఉత్సవాల సందర్భంగా అక్టోబర్ 4వ తేదీన జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు విజయ్, వినేష్, ప్రకాష్, సిద్దు, మేఘన, స్రవంతి, భవ్య విద్యార్థులు పాల్గొన్నారు.

సేవా తరుణి ఆధ్వర్యంలో.. సామూహిక శ్రీమంతాలు



నవతెలంగాణ-పెద్దవంగర:

మండలంలోని కిష్టు తండా అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈసందర్భంగా మాధవ పెద్ది వాణి, సీడబ్ల్యూసీ చైర్పర్సన్ డాక్టర్ నాగవాణిలు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు శ్రేష్టమని, పిల్లలకు ముర్రుపాలు పట్టించాలన్నారు. బాలింతలు గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణులకు పండ్లు, పూలు, మిఠాయిలు, పంపిణీ చేసి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శోభ, అంగన్‌వాడీ టీచర్ సరళ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ విజయబాలు, సెక్రటరీ రాధిక, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ రజిత, క్లబ్ మెంబర్ మంజుల, అంగన్‌వాడీ టీచర్లు నీలవేణి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలికి నివాళి..

నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని గోపాలపురం గ్రామంలో వట్టం ఉపేందర్ తల్లి వట్టం సమ్మక్క అనారోగ్యం కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క కోడలు కుంజ కుసుమంజాలి సూర్య సమ్మక్క పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో కొత్తగుడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్‌రెడ్డి, దేవేందర్, పాషా, ఎంపీటీసీ భూర్క పుష్పలత, నరేందర్, శ్రీకాంత్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





పీడీఎస్‌యూ 50 వసంతాల సభను విజయవంతం చేయాలి
గోడ పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల:

ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో అక్టోబర్ 24న జరిగే పీడీఎస్‌యూ 50 సంవత్సరాల అర్థ శతాబ్ద ఉత్సవాల సభను విజయవంతం చేయాలని అ సంఘం మండల కార్యదర్శి ఎం.మహేష్ కుమార్ కోరారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం అర్థ శతాబ్ది ఉత్సవాల గోడ పత్రిక ను ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా కేంద్రంలో అక్టోబర్ 4వ తేదీన జరిగే పీడీఎస్‌యూ 50 వసంతాల సభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు విజయ్, వినేష్, త్రిష, ఉష, పార్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన ఎంఈఓను అభినందించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి మండలం నూతన ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల హెచ్‌ఎం రూపారాణిని ఇనుగుర్తి టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు. అనంతరం వారికి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గుజ్జునూరి బాబురావు, పీఏసీఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చిన్నాల కట్టయ్య, పార్టీ ఉపాధ్యక్షుడు దేవులపల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శి వల్లముల మురళి, చెట్టబోయిన యాకయ్య, యువజన అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొట్టం రాము, ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు నాగెల్లి సుధీర్, చరణ్, పరుపాటి రామ్‌రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంఈఓ ను అభినందించిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి మండలం నూతన ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల హెచ్‌ఎం జె.రూపారాణిని ఇనుగుర్తి టౌన్ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అభినందించారు. అనంతరం వారికి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ధీకొండ వెంకన్న, పార్టీ అధ్యక్షుడు వేతమల్ల చంద్రయ్య, కార్యదర్శి గండు నాగన్న, పప్పుల వెంకన్న, నవనందుల శ్రీనివాస్, పప్పుల వెంకన్న టీచర్, నాగెల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆకుకూరలు సమృద్ధిగా తినాలి..
బాలామృతం పిండి మహాద్భుతం

నవతెలంగాణ- కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలంలోకేసముద్రం స్టేషన్ పెనుగొండ సెక్టార్‌లో పోషణ మాసంలో శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసాలు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిదిగా తహసీల్దార్ దామోదర్ మాట్లాడుతూ బాలామృతం, గుడ్లు ఆకుకూరలు రకరకాల వంటలు చేస్తూ పిల్లలకు అందించే సంస్థ ఐసిడిఎస్ ఎంతోమందికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బాలామృతం పిండి మహా అద్భుతంగా ఉంటుందని తెలిపారు. .పిల్లల ఎదుగుదలకు, జీర్ణశక్తికి జ్ఞాపక శక్తికి చాలా అద్భుతంగా పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎండిఓ ఉదయశ్రీ, సూపర్‌వైజర్, విజయ, అంగన్‌వాడీ టీచర్స్ రమాదేవి, రాజమణి, పుష్పలీల, రామ, జ్యోతి, లలిత, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.లక్ష ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని గాంధీనగర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మల్లెల విజయ్ కుటుంబానికి గూడూరు సీఐ కలకోట బాబురావు, అలాగే సాక్షి ఎలక్ట్రానిక్ మీడియా వాట్సప్ గ్రూప్ ద్వారా వివిధ దాతల నుండి సేకరించిన సుమారు రూ.లక్ష నగదుకు సంబంధించిన పత్రాలను సీఐ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి గ్రూప్ సభ్యులు ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో జంగాల వినయ్‌కుమార్. గోగు విజయకుమార్, చెవ్వ రామచందర, ఎస్సైలు కుశకుమార్, రవికుమార్. సర్పంచ్ మాజీ మల్లెల రణధీర్, పాకాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

ఈ ఏడాది 7శాతంలోపు వృద్ధి

సిఈఏ నాగేశ్వర్ అంచనా



న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో భారత వృద్ధి రేటు 6.5-7 శాతం మధ్య చోటు చేసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు (సీఈఏ) వి అనంత నాగేశ్వరన్ అన్నారు. శుక్రవారం ఆయన బెంగాల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (బీసీసీఐ) నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులను బట్టి పరిశీలిస్తే ఇది మెరుగైన వృద్ధి రేటేనని తెలిపారు. కరోనా అనంతరం ప్రపంచ వాణిజ్యం మందగించడంతో మధ్యకాలిక అనిశ్చితులను ఎదుర్కొంటుండగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ద్రవ్య విధానాల వల్ల ఆర్థిక వ్యవస్థ స్థిరపడిందన్నారు. దేశీయ ఆర్థిక మార్కెట్లు, బ్యాంకింగ్ వ్యవస్థ ఆరోగ్యంగా ఉన్నందున దేశ కరెంట్ ఖాతా బ్యాలెన్స్‌కు వచ్చిన ఇబ్బందేమీ లేదన్నారు. వ్యవసాయేతర ఉద్యోగాల కల్పనకు ఎంఎస్ఎంఈ రంగం కీలకమన్నారు. చిన్న, మధ్యతరహా సంస్థలు మరింత శ్రమశక్తిని పొందేందుకు పెద్ద పరిశ్రమల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

భారత్‌లోకి కొత్త రోల్స్ రాయిస్ కారు

ధర రూ.10.50 కోట్లు



న్యూఢిల్లీ : ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కార్లను తయారు చేసే రోల్స్ రాయిస్ కొత్తగా భారత మార్కెట్లోకి తన 'కల్లినన్ ఫేస్‌లిఫ్ట్'ను విడుదల చేసింది. ఇంతక్రితం మోడళ్లతో పోల్చితే ఇందులో అత్యాధునిక ఫీచర్లను పొందుపర్చినట్లు ఆ కంపెనీ తెలిపింది. కాగా దీని ప్రారంభ వేరియంట్ స్టాండర్డ్ వర్షన్ ఎక్స్ షోరూం ధరను రూ.10.50 కోట్లుగా, బ్లాక్ బ్యాడ్జ్ ధరను రూ.12.25 కోట్లుగా నిర్ణయించింది. వచ్చే డిసెంబర్ నుంచి వీటి డెలివరీలను ప్రారంభించే అవకాశం ఉందని ఆ సంస్థ పేర్కొంది.

సెప్టెంబర్ 30న సుదర్శన్ ఫార్మా బోర్డు భేటీ

హైదరాబాద్ : కెమికల్, ఫార్మాస్యూటికల్ కంపెనీ సుదర్శన్ ఫార్మా ఇండస్ట్రీస్ లిమిటెడ్ బోర్డు సెప్టెంబర్ 30న భేటీ కానుంది. ఇందులో కంపెనీ ఈక్విటీ షేర్ల సబ్-డివిజన్, విభజన ప్రతిపాదనను పరిశీలించే అవకాశం ఉన్నట్టు వెల్లడించింది. ఇటీవల ఈ కంపెనీ సుదర్శన్ మావెన్ ఫార్మా ప్రయివేటు లిమిటెడ్ పేరుతో కొత్త అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది. దీని ద్వారా అన్ని రకాల ఔషధాలు, ఆరోగ్య సంరక్షణ, ఆయుర్వేద, ఆహార సప్లిమెంట్ ఉత్పత్తులను తయారు చేయడం, రూపొందించడం, ప్రాసెస్ చేయడంతో పాటు అభివృద్ధి, ఎగుమతులు, దిగుమతులు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

స్టాక్స్ విభజనపై పీసీ జ్యువెలర్స్ దృష్టి!

హైదరాబాద్ : ప్రముఖ అభరణాల రిటైల్ చెయిన్ పీసీ జ్యువెలర్స్ స్టాక్స్‌ను విభజించే యోచన చేస్తోందని సమాచారం. సెప్టెంబర్ 30న జరగనున్న కంపెనీ బోర్డు భేటీలో ఈ నిర్ణయం తీసుకోనుందని తెలుస్తోంది. ప్రస్తుతం రూ.10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్లను జారీ చేసింది. పలు బ్యాంక్‌లకు చెల్లించాల్సిన రుణ బకాయిలను ఇటీవల వన్ టైం సెటిల్‌మెంట్ ద్వారా పరిష్కరించుకుంది. కంపెనీ తన వినియోగ దారులు, విత్త సంస్థల నుంచి విశ్వాసాన్ని పొందాలని నిర్దేశించుకున్నట్టు పేర్కొంది.

వ్యవసాయ సలహాల కోసం హెల్ప్‌లైన్

గోద్రేజ్ ఆగ్రోవేట్

న్యూఢిల్లీ : ఆహార, వ్యవసాయ వ్యాపార సంస్థల్లో ఒక్కటైన గోద్రేజ్ ఆగ్రోవెట్ కొత్తగా పంటల రక్షణకు సంబంధించిన సలహాలను అందించనున్నట్టు తెలిపింది. ఇందుకోసం హలో గోద్రేజ్ పేరుతో బహుభాషల్లో నిపుణులతో సూచనలు ఇవ్వనున్నట్టు పేర్కొంది. దేశ వ్యాప్తంగా తెలుగు సహా ఎనిమిది భాషల్లో హెల్ప్‌లైన్ అందుబాటులో ఉంటుందని తెలిపింది.

తమ STORM సీరీస్ యొక్క ప్రత్యేక ఎడిషన్స్ ను విడుదల చేసిన జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా

నవతెలంగాణ-హైదరాబాద్: ఎంజి హెక్టర్ ప్రత్యేకమైన ఎడిషన్ SNOWSTORM విడుదల గురించి జెఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా ఈరోజు ప్రకటించింది. ఇది భారతదేశపు మొదటి ఇంటర్నెట్ ఎస్ యువి మరియు ఆస్టర్ యొక్క 'BLACKSTORM 2024 పరిమితమైన ఎడిషన్' - ఇది తన శ్రేణిలో భారతదేశపు అత్యంత ఆధునికమైన ఎస్ యువి. ద హెక్టర్ SNOWSTORM ఎస్ యువి ఆకర్షణీయమైన, దృఢమైన లక్షణం కలిగిన టెక్-సమృద్ధియైన వాహనం కోరుకునే ఔత్సాహికుల కోసం పరిపూర్ణమైన ఎంపికగా మారింది. ప్రీమియం ఇంటీరియర్స్ తో ఆస్టర్ BLACKSTORM యొక్క బ్లాక్-థీమ్డ్ ఎక్స్ రియర్ బోల్డ్, ఆధునికమైన, స్టైలిష్ ఎస్ యువి కోసం అన్వేషించే కస్టమర్లకు ఆకర్షణీయమైన ఎంపికను అందిస్తోంది. 5.6, మరియు 7-సీటర్ ఆకృతులలో లభించే, ఎంజి హెక్టర్ SNOWSTORM శ్రేణి రూ. 21,52,800/- లక్షలకు (ఎక్స్-షోరూం) ప్రారంభమవుతుంది మరియు ఆస్టర్ BLACKSTORM 2024 పరిమితమైన ఎడిషన్ రూ. 13,44,800/- లక్షలకు (ఎక్స్-షోరూం)లభిస్తోంది.

ఆర్.ఆర్.ఆర్ సెట్‌లో నిజంగానే జూనియర్ ఎన్టీఆర్ అసలైన చిరుతలతో పని చేశారా?

నవతెలంగాణ-హైదరాబాద్: నెట్‌ఫ్లిక్స్ యొక్క ది గ్రేట్ ఇండియన్ కపిల్ షోలో, మేము 'దేవర' యొక్క ముఖ్య తారాగణం - జూనియర్ ఎన్టీఆర్, జాన్వీ కపూర్ మరియు సైఫ్ అలీ ఖాన్ తో కలిసి రాబోతున్నాము. లెజెండరీ మ్యాన్ ఆఫ్ ది మాసెస్, జూనియర్ ఎన్టీఆర్ ఈ బృందం లో ఉండటంతో, మెగాహిట్ ఆర్.ఆర్.ఆర్ లో పనిచేసిన అనుభవంపై ప్రశ్నలు ఎన్నో సహజంగానే తలెత్తుతాయి. సినిమాలో వివిధ రకాల జంతువులతో పాటుగా తన ఉద్విగ్నభరితమైన ప్రవేశ సన్నివేశాన్ని చిత్రీకరించడం ఎలా ఉందని కపిల్ అడిగినప్పుడు, జూనియర్ ఎన్టీఆర్ ఇదే సన్నివేశం గురించి, తన అభిమానులలో వున్న ఈ హాస్యాస్పదమైన సందేహాలను గురించి చెబుతూ ఎంతోమంది ఈ ప్రశ్నను తనను అడిగారన్నారు.

నిజానికి నేను, జంతువులతో పాటు కూర్చుని వున్నానని ? అనుకుంటుంటారు. జనాలు నన్ను అడుగుతుంటారు , మీరు ఎలా కూర్చున్నారని ? అప్పుడు నేను , యార్ , అది అంతా విఎఫ్ఎక్స్ మహిమ అని చెప్పేవాడిని. అయినా సరే , వారనే వాళ్ళు , అది విఎఫ్ఎక్స్ కాదు సర్ , మీరు అక్కడ నిజంగానే కూర్చున్నారు ! అని అంటుండేవారు. వీళ్ళందరికీ నేను ఎక్స్ప్లైన్ చేయాలంటే , మొత్తం ఆర్.ఆర్.ఆర్ టీంను తీసుకువెళ్ళాలి (నవ్వుతూ))

కస్టమర్ మీట్ నిర్వహించిన హెచ్‌ఆర్ఎంఎస్ ప్రదాత గ్రేటిహెచ్‌ఆర్

నవతెలంగాణ-హైదరాబాద్: ఫుల్-స్థాయి హెచ్‌ఆర్ఎంఎస్ ప్లాట్‌ఫారమ్ ప్రదాత అయిన greytHR, హైదరాబాద్‌లో ప్రత్యేకంగా తమ కస్టమర్ మీట్‌ను నిర్వహించింది. greyt2gether పేరిట ఈ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 20వ తేదీన హెూటల్ గ్రీన్‌పార్క్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమం greytHR యొక్క కస్టమర్ అవసరాలు మరియు అంచనాలపై లోతైన అవగాహనను పొందడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం లో 115 కంటే ఎక్కువ మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం కంపెనీ గురించి సమగ్ర అవగాహన కల్పించటంతో పాటుగా దాని కస్టమర్‌లకు బ్రాండ్ greytHR అంటే ఏమిటో ప్రెజెంటేషన్‌తో ప్రారంభించబడింది. జననీ ప్రకాష్, హెడ్ - పీపుల్ కల్చర్, జెన్నియస్, "బిల్డింగ్ టుడే ఫర్ లీడింగ్ టుమారో" అనే అంశంపై కీలకోపన్యాసం చేశారు. greytHR బృందం కొత్త ఫీచర్ విడుదలను ప్రదర్శించింది మరియు ఇవి తమ కస్టమర్‌లకు ఎలా విలువను జోడిస్తాయో చూపారు.

ఆవు దూడను ముద్దాడితే చాలా...


- దేశంలో గోగుండాల దారుణాలపై చర్యలేంటి?
- మూకదాడుల్లో ప్రాణాలు కోల్పోతున్న అమాయకపు ముస్లింలు
- అయినా పట్టని మోడీ సర్కారు, బీజేపీ ప్రభుత్వాలు
- సామాజికవేత్తలు, ప్రజాసంఘ నాయకుల ఆందోళన



న్యూఢిల్లీ : ప్రధాని మోడీ ఇటీవల ఒక ఆవుదూడను ముద్దాడిన వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. ఆ ఆవుదూడకు దీప్‌జ్యోతి అని పేరు పెట్టారు. సోషల్ మీడియా వేదికగా స్వయంగా మోడీ ఈ వీడియోను ప్రజలతో పంచుకున్నారు. బీజేపీ, హిందూత్వ శ్రేణులను ఈ వీడియో విపరీతంగానే ఆకట్టుకున్నది. మరికొందరు ఇది మోడీ పీఆర్ టీం ప్రచార తంతుగా అభివర్ణించారు. హర్యానా, జమ్మూకాశ్మీర్ ఎన్నికల్లో హిందువుల ఓట్లను ప్రసన్నం చేసుకోవటానికే మోడీ ఇలా ఆవుదూడ వీడియోను సామాజిక మాధ్యమాల్లోకి వదిలారని అంటున్నారు. నోరులేని మూగజీవమైన ఆవుదూడపై ప్రేమ చూపిస్తున్న మోడీ.. దేశ ప్రజలందరికీ ప్రధానిగా ఉన్న ఆయన భారత్‌లో గోరక్షణ పేరిట గోగూండాలు ఒక వర్గం వారి మీద జరుపుతున్న దారుణాలు, మూకదాడులపై ఎందుకు స్పందించటం లేదని సామాజికవేత్తలు, ప్రజాసంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం, ఆయా రాష్ట్రాల్లో బీజేపీ సర్కారులు గోగుండాలు, హిందూత్వ సంస్థల నాయకుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తూ దేశంలో హింసాత్మక పరిస్థితులకు దారి తీస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

2014 నుంచి 50 వరకు ఘటనలు

అల్ జజీరా వార్తా కథనం ప్రకారం 2014 మోడీ కేంద్రంలో తొలిసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆవుకు సంబంధించిన విషయంలో ముస్లింలపై దాదాపు 50 వరకు మూకదాడులు జరిగాయి. ఈ ఘటనల్లో పలువురు బాధితులు పేద కుటుంబాలకు చెందినవారు, రోజువారీ కూలీలే కావటం గమనార్హం. ఫలితంగా బాధిత కుటుంబాల భవిష్యత్తు



అంధకారంలో మునిగిపోతున్నది. ఇలా గోగుండాలు జరిపిన ఇలాంటి మూకదాడుల్లో దాదాపు ఏ ఘటనల్లోనూ ఆవు మాంసం లభించిన దాఖలాలు లేకపోవటం గమనించాల్సిన అంశం. కానీ, బీఫ్ తరలింపు అనుమానాల నేపథ్యంలో గోరక్షకులు జరిపే దాడుల్లో ముస్లింలు తీవ్ర గాయాలపాలవుతున్నారు. ఇక యూపీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హర్యానా వంటి రాష్ట్రాల్లోని బీజేపీ ప్రభుత్వాలైతే అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నాయి. బీఫ్‌ను కలిగి ఉన్నారన్న ఆరోపణలపై కొందరి ఇండ్ల మీద బుల్డోజర్‌ను ప్రయోగించిన సందర్భాలూ ఉన్నాయని సామాజికవేత్తలు, ప్రజాసంఘాల నాయకులు గుర్తు చేస్తున్నారు.

దేశంలో ఇంత పెద్ద ఎత్తున గోరక్షకుల దారుణాలు జరుగుతున్నప్పటికీ ప్రధాని స్థాయిలో ఉన్న మోడీ నోరు తెరవకపోవటాన్ని వారు ప్రశ్నిస్తున్నారు. ఆవుదూడను ముద్దాడటం ద్వారా హిందువుల ఓట్లను గంపగుత్తగా పొందొచ్చనుకుంటున్న మోడీ.. ఆ ఆవు పేరుతో దాడులకు గురైన ముస్లింల ఆగ్రహానికి గురవతామనే విషయాన్ని ఎందుకు విస్మరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవల గోగూండాల దాడులు

పశ్చిమ బెంగాల్‌లోని ఫరీదాబాద్‌లో ఆగస్టు నెలలో గోరక్షకులు రెచ్చిపోయారు. ఛర్కీ దాద్రి పట్టణంలో షబీర్ మాలిక్ (26) అనే యువకుడిని బీఫ్ తీసుకున్నాడన్న అనుమానంపై హిందూత్వ శక్తులు కొట్టి చంపాయి. బెంగాల్ వలస కూలీ అయిన షబీర్ మాలిక్ మరణంతో ఆయన భార్య, రెండేండ్ల కుమారుడు ఒంటరివారయ్యారు. ఈనెల 3న 72 ఏండ్ల ముస్లిం వృద్ధుడి పైనా హిందూత్వ కార్యకర్తలు రెచ్చిపోయారు. బీఫ్‌ను తీసుకెళ్తున్నాడని ఆరోపిస్తూ సదరు వృద్ధుడిపై దాడికి దిగారు. అలాగే యూపీలోని అమ్రోహాలో అయితే ఒక స్కూల్ చిన్నారి టిఫిన్ బాక్స్‌లో బిర్యానీ తీసుకొచ్చాడన్న కారణంతో సదరు స్కూల్ ప్రిన్సిపాల్ ఆ చిన్నారిని స్కూల్ నుంచి బహిష్కరించాడు.

మాంసమని తెలిస్తే చాలు.. వారిపై దాడులే

ఇలాంటి ఘటనలను చూస్తే ఒక్క బీఫ్ మాత్రమే కాదు.. మాంసాహారమేదైనా ముస్లింలపై దాడులకు కారణమవుతున్నదని సామాజికవేత్తలు అంటున్నారు. తిండిపేరుతో ఒక వర్గంపై దాడులకు దిగటం, కఠిన చర్యలు తీసుకోవటం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. మందు, మాంసాహారం ప్రత్యేకించి ఒక వర్గం వారు మాత్రమే తీసుకోరనీ, హిందువులు కూడా వీటిని తీసుకునేవారి జాబితాలో ఉన్నారని అంటున్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 (2019-21) ప్రకారం భారత్‌లో మాంసం వినియోగం రోజురోజుకూ పెరిగిపోతున్నది. వారంలో కనీసం ఒక్కరోజైనా తాము చేపలు, చికెన్, ఇతర మాంసాన్ని తీసుకుంటామని 45.1 శాతం మంది మహిళలు, 57 శాతం మంది పురుషులు ఈ సర్వేలో వెల్లడించటం గమనార్హం. సాక్షాత్తూ ప్రభుత్వ సర్వే గణాంకాలే మాంసం వినియోగంపై వాస్తవాలను బయటపెడుతున్నాయనీ, అలాంటపుడు ఆహారం పేరుతో ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులు చేయటం ఎంత వరకు కరెక్ట్ అని వారు ప్రశ్నిస్తున్నారు.

'ప్రభుత్వాలు కఠిన నిబంధనలు తేవాలి'


గోరక్షణ పేరుతో గోగుండాలు, హిందూత్వ కార్యకర్తల చర్యలు పరాకాష్టకు చేరుకున్నాయని కొందరు విశ్లేషకులు చెప్తున్నారు. బీఫ్ తరలిస్తున్నారన్న అనుమానంపై ముస్లిం అనుకొని బ్రాహ్మణుడైన హిందూ వ్యక్తిని చంపిన ఘటనలు కూడా దేశంలో ఉన్నాయని వారు ఉదహరిస్తున్నారు. కాబట్టి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి విషయాల్లో కఠిన నిబంధనలు తీసుకురావాలనీ, ఒక వర్గాన్ని తినే తిండి పేరుతో లక్ష్యంగా చేసుకునే చర్యలను నియంత్రించాలని సామాజికవేత్తలు సూచిస్తున్నారు.



తిరుమల వెళితే

జగన్ డిక్లరేషన్ ఇవ్వాల్సిందే

- విలేకరుల సమావేశంలో చంద్రబాబు



అమరావతి: ప్రతిపక్షనాయకుడు జగన్మోహన్‌రెడ్డి తిరుమల వెళ్లితే దేవాలయ సంప్రదాయం ప్రకారం డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం యంత్రం రాష్ట్ర సచివాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమల అంశంపై జగన్ చేసిన ఆరోపణలను ఖండించారు. గత ఐదేళ్లలో డిక్లరేషన్ ఇవ్వలేదని జగన్ చెప్పడం సంప్రదాయా లను, చట్టాన్ని ఉల్లంఘించడమేనని అన్నారు. దీనికి ఆయన సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని తెలిపారు. అన్యమతస్తులు ఎవ్వరు తిరుమలకు వెళ్లినా డిక్లరేషన్ ఇవ్వడం సాంప్రదాయమని అన్నారు. జగన్‌కు కూడా అదే వర్తిస్తుందని చెప్పారు. 'ముఖ్యమంత్రిగా వెళ్తే ఎవ్వరూ ఏమీ అడగరు. అంతమాత్రాన అంగీకరించినట్లు కాదు. నిబంధనల ను పాటించడం బాధ్యత' అని అన్నారు. తనను తిరుమల వెళ్లనీయకుండా అడ్డుకుంటున్నా రన్న జగన్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ జగన్‌ను తిరుమలకు వెళ్లవద్దని ఎవరూ చెప్పలేదని అన్నారు. ర్యాలీలు, జన సమీకరణలు చేయవద్దని, సాంప్రదాయాలు పాటించాలని మాత్రమే చెప్పామని తెలిపారు. తిరుమలకు వెళ్లవద్దంటూ జగన్‌కు పోలీసులు ఏమైనా నోటీసులు ఇచ్చారా? అని ఆయన ప్రశ్నించారు. ఇస్తే చూపించాలని అన్నారు. డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టం లేకే జగన్ వెళ్లడం లేదన్నారు. గతంలో జమ్మూకాశ్మీర్ సిఎం వచ్చినప్పుడు డిక్లరేషన్ ఇచ్చివ వెళ్లారని పేర్కొన్నారు. 'మనది సెక్యులర్ దేశం. మత సామరస్యాన్ని కాపాడేందుకు కృషి చేయాలిగాని మనో భావాలు దెబ్బతీసేందుకు కాదు.' అని చంద్రబాబు అన్నారు.

మీరు ఎలా చెబుతారు?

'ఎఆర్ డెయిరి ఎనిమిది ట్యాంకర్లు పంపింది. వాటిలో నాలుగింటిని వాడారు. ఎక్కడ వాడారన్నది తరువాత. మిగిలిన నాలుగింటిలో నెయ్యిని టెస్ట్‌కు పంపారు. కల్తీ జరిగినట్లు వచ్చింది. వాటిని వెనక్కి పంపారు. నివేదిక ఇచ్చింది ఎన్‌డిడిబి, మేం కాదు. అంటే అర్థం ఏమిటి? వాడిన నెయ్యిలో కూడా కల్తీ ఉందనే కదా! లేదని మీరు ఎలా చెబుతారు?' అని జగన్‌మోహన్‌రెడ్డి నుద్దేశించి చంద్రబాబు ప్రశ్నించారు. 'ఇట చెప్పలేదు. నివేదికలు లేవు' అంటూ అబద్దాలు చెబుతున్నారని అన్నారు. టెండర్లు పిలవడానికి ఎందుకు కండీషన్లు ఎందుకు మార్చారన్నారు. ట్రేడర్లను మార్చి నాసిరకం నెయ్యి సరఫరా చేశారని అన్నారు. అనుమానం వస్తే టెస్టుకు పంపించొచ్చని కాంట్రాక్టులో ఉందని, దాన్ని ఓవో చేశారని అన్నారు. జగన్ వ్యాఖ్యలు ఎన్‌డిడిబి రిపోర్టునూ తప్పుబట్టే విధంగా ఉందని పేర్కొన్నారు. రిపోర్టును బయటపెట్టకపోతే తాము తప్పుచేసిన వారిగా మిగిలిపోతామని, అందువల్లే బయట పెట్టామని చెప్పారు. ప్రతి ఏడాది ఆగస్టు 15 తరువాత పవిత్రోత్సవాలు చేస్తారని, ఈ ఏడాది శాంతియాగం కూడా చేశారని తెలిపారు.

తిరుపతిలో టెన్షన్... టెన్షన్

- జగన్ పర్యటనను అడ్డుకుంటామన్న బిజెపి, జనసేన
- భారీగా పోలీసుల మోహరింపు
- డిక్లరేషన్ పేరుతో తిరుపతిలో వెలిసిన బోర్డులు
- పర్యటన రద్దుతో ఊపిరిపీల్చుకున్న పోలీసులు

తిరుపతి : తిరుపతిలో శుక్రవారం ఉదయం నుంచి టెన్షన్ వాతావరణం నెలకొంది. ఒకవైపు తిరుమల దర్శనానికి మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్నారని ప్రకటించడం, మరోవైపు ఆయన పర్యటనను అడ్డుకుంటామని ఇది వరకే బిజెపి, జనసేన నాయకులు హెచ్చరించడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు భారీగా తిరుపతికి చేరుకున్నారు. తిరుమలలో 1000, అలిపిరి వద్ద 1500, ఎయిర్‌పోర్టు వద్ద 1500 మంది మోహరించారు. చివరి నిమిషంలో జగన్ పర్యటను రద్దుకావడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. 'శుక్రవారం ఉదయం శ్రీవారి దర్శనానికి వస్తున్నాను.. వైసిపి శ్రేణులు ఎవ్వరూ హడావిడి చేయొద్దు' అని ట్విట్టర్‌లో జగన్‌హన్‌రెడ్డి ట్వీట్ చేయడంతో టిడిపి కూటమి నాయకులు అత్యవసరంగా సమావేశమై శ్రీవారి దర్శనానికి వస్తున్న జగన్‌ను అడ్డుకోరాదని, శ్రీవారి లడ్డూ కల్తీపై శాంతియుతంగా నిరసన తెలుపుతామని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్, జనసేన నగర ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. అన్యమతస్తులు శ్రీవారిని దర్శించుకోవాలంటే దేవాదాయ శాఖ యాక్ట్ 311 ప్రకారం డిక్లరేషన్ ఇవ్వాలని టిటిడి ఇఒ శ్యామలరావు పేరుతో శుక్రవారం బోర్డులు వెలిశాయి. చివరికి జగన్ పర్యటన రద్దు కావడంతో టిటిడి ఈ బోర్డులను తొలగించింది. వైసిపి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, వైసిపి కార్యకర్తలకు పోలీసులు ముందుగానే నోటీసులు పంపారు. జిల్లావ్యాప్తంగా 30 యాక్ట్ అమల్లో ఉందని, వచ్చే నెల 29 వరకూ ఎవరూ ర్యాలీలు, బహిరంగసభలు నిర్వహించరాదని, నలుగురైదుగురి కన్నా గుమిగూడి ఉండరాదని నోటీసులో పేర్కొన్నారు.

ఓ భక్తుడిలా జగన్ వస్తుంటే అడ్డుకుంటున్నారు : కరుణాకర్‌రెడ్డి

శ్రీవారిని దర్శించుకునేందుకు ఓ భక్తుడిగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తుంటే టిడిపి కూటమి నేతలు అడుగడుగునా అడ్డుకుంటున్నారని టిటిడి బోర్డు మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు.

టీటీడీ హైజాక్‌కు కేంద్రం కుట్ర



రాష్ట్ర స్థాయి రైతు సదస్సులో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు, వేదికపై వడ్డే శోభనాద్రీశ్వరరావు తదితరులు

- మత రాజకీయాలను బీజేపీ రెచ్చగొడుతోంది
- సీఎం, డిప్యూటీ సీఎం ప్రజా సమస్యలపై దృష్టిపెట్టాలి : సీపీఐ(ఎం)ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ఏలూరు : తిరుమల తిరుపతి దేవస్థానాన్ని (టిటిడిని) హైజాక్ చేసి తన గుప్పెట్లోకి తెచ్చుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని, దీన్ని అడ్డుకోకపోతే భవిష్యత్తులో శ్రీశైలం, ద్వారకాతిరుమల, విజయవాడ కనకదుర్గ ఆలయాలతోపాటు రాష్ట్రంలోని అన్ని దేవాలయాలనూ తన వశం చేసుకుని పెత్తనం చేస్తుందని ఏపి రైతు సంఘం పూర్వ రాష్ట్ర కార్యదర్శి, సీపీఐ(ఎం)ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సూర్యనారాయణ అధ్యక్షతన ఏలూరు జిల్లా ద్వారకాతిరుమలలో రాష్ట్ర స్థాయి రైతు సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తొలిరోజు వి.శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. టిటిడిలో నెలకొన్న లడ్డూ సమస్య మతం రంగు పులుముకుని ఉన్మాదంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రులు తమ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతుండగా, బిజెపి నాయకులు సిబిఐకి అప్పగించాలంటూ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. రూ.వేల కోట్లు ఆదాయం వచ్చే టిటిడిని లాగేసుకోవాలని చూస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కుంపటి రగిలించి మత రాజకీయాలు చేయాలని బిజెపి చూస్తోందన్నారు. పార్టీల మధ్య గొడవ మత రాజకీయాల కుట్రకు దారి తీస్తోందని, ఇది దేశానికి మంచిది కాదని తెలిపారు. సనాతన ధర్మం గురించి పవన్ కల్యాణ్ ఏ ఉద్దేశంతో చెబుతున్నారో అర్థం కావట్లేదన్నారు. సంప్రదాయాలను అందరూ గౌరవించాలని, అదే క్రమంలో వర్ణాశ్రమం, అంటరానితనం, స్త్రీల పట్ల వివక్ష వంటి వాటిని వ్యతిరేకించాలని పేర్కొన్నారు. అంతేతప్ప, 'మేము శాసిస్తాం. మీరు అమలు చేయండి' అనే రీతిన ఉండకూడదన్నారు. రాష్ట్రంలోని నాయకులు కేంద్రానికి అవకాశం ఇచ్చే విధంగా మాట్లాడవద్దని హితవు పలికారు.

దీన్ని పవన్‌కల్యాణ్, ఆయన అనుచరులు గుర్తించాలని, రాష్ట్రాన్ని యుపిగా మార్చే అవకాశం ఇవ్వకూడదని అన్నారు. రాష్ట్రంలో ప్రజల మధ్య శాంతి, సామరస్యాలు ఉన్నాయని తెలిపారు. వాటిని చెడగొట్టి మతోన్మాద విస్తరణకు అవకాశం ఇవ్వకూడదన్నారు.

రైతు ఆదాయం పెరిగితేనే దేశాభివృద్ధి

మోడీ ప్రభుత్వ విధానాలు రైతులను చిదిమేస్తున్నాయని వి.శ్రీనివాసరావు తెలిపారు. కంగనా రనౌత్ మాటలు బిజెపి నాయకులకు రైతులపైగల ద్వేషానికి నిదర్శనమన్నారు. దేశం అభివృద్ధి చెందుతోందంటూ మోడీ చెబుతున్న మాటలు పచ్చి అబద్ధాలని తెలిపారు. రైతు సంపద ఎక్కడ పెరిగిందని ప్రశ్నించారు. దేశ సంపద కొద్దిమంది చేతుల్లోకి వెళ్తోందన్నారు. గిట్టుబాటు ధర చట్టం చేసి అమలు చేస్తానని చెప్పిన మోడీ... రైతులను మోసం చేశారని వివరించారు. కార్పొరేట్ల కోసం రైతులకు గిట్టుబాటు ధర లేకుండా చేస్తున్నారన్నారు. గిట్టుబాటు ధర చట్టం చేసి దానిని అమలు చేయని వారిపై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.

అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. రైతుల ఆదాయం పెరిగితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. 30 ఏళ్ల క్రితం వ్యవసాయ రంగంలో 62 శాతం మంది ఉండేవారని, ఇప్పుడు అది 50 శాతానికి పడిపోయిందని తెలిపారు. రాష్ట్రంలో ఈ పదేళ్లలో నాలుగున్నర లక్షల ఎకరాల వ్యవసాయ భూమి తగ్గిపోయిందన్నారు. ఇది అభివృద్ధా? వినాశనమా? అని ప్రశ్నించారు. సహకార, పంచాయతీ వ్యవస్థలను కేంద్రం తమ చేతుల్లో పెట్టుకుంటోందని, రైతులు తమ హక్కుల కోసం పోరాడితే కేసులు పెడుతోందని తెలిపారు.

వాచ్‌మెన్లపైకి రోడ్డు రోలర్

- అక్కడికక్కడే ఇద్దరూ మృతి

చిత్తూరు : కడు పేదరికంలో ఉన్న కుటుంబాలకు చెందిన ఇద్దరు యువకులు తమ ఊరికి సమీపంలోని రహదారి నిర్మాణ పని చేస్తున్న కంపెనీలో రాత్రి వాచ్‌మెన్‌గా పనికి చేరారు. పగటిపూట వారిలో ఒకరు వ్యవసాయ పనులు, ఇంకొకరు స్కూటర్ మెకానిక్ పనిచేస్తున్నారు. తమ కుటుంబాలకు ఆసరాగా ఉంటున్నారు. పని ప్రదేశంలో వారిని రోడ్ రోలర్ రూపంలో మృత్యువు కబళించింది. ఇందుకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం తీర్థం గ్రామం వద్ద ఓ కంపెనీ రోడ్డు నిర్మాణ పనులు చేస్తోంది. అదే గ్రామానికి చెందిన అవివాహితులైన అష్రఫ్ (24), సాదిక్ (26) ఆ పనుల వద్ద నెట్ వాచ్‌మెన్లుగా ఏడాదిన్నరగా పనిచేస్తున్నారు. గురువారం రాత్రి ఎప్పటిలానే విధులకు వెళ్లారు. అర్ధరాత్రి రెండు గంటల వరకూ అక్కడి పరికరాలు, యంత్రాలు, పనులకు కాపలా ఉన్నారు. ఆ తర్వాత వారికి రెప్పలు వాలడంతో సమీపంలోని మట్టి దిబ్బ ప్రదేశంలో కునుకుతీశారు. లైట్ వెలుతురులో రోడ్డు పనులు చేస్తున్న రోడ్ రోలర్ అటుగా వచ్చింది. నిద్రిస్తున్న యువకులను గుర్తించని రోలర్ డ్రైవర్ వారిపైకి దూసుకెళ్లాడు. దీంతో, యువకులిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడకు చేరుకొని ఇద్దరి మృతదేహాలను చూసి గుండెలవిసేలా విలపించారు. కుటుంబాలకు చేదోడువాదోడు నిలిస్తూ అందరితో సఖ్యతగా ఉంటున్న యువకుల మృతితో గ్రామం శోకసంద్రమైంది. సంఘటనా స్థలానికి చేరుకున్న సిఐ మురళీమోహన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.





అష్రఫ్ (ఫైల్) సాదిక్